# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక 07, | పేజీలు -12 | బుధవారం - 05 - నవంబర్ - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధుల భేటీ

- ★తెలంగాణలో ఏడబ్ల్యూఎస్ సెంటర్లు, విస్తరణపై చర్చ
- ★పెట్టుబడుల విషయంలో ప్రభుత్వ సహకారం ఉంటుందని హామీ
- ★ముఖ్యమంత్రితో జర్మనీ కాన్సుల్ జనరల్ బృందం భేటీ



హైదరాబాద్: అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధి బృందం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది. తెలంగాణలో ఏడబ్ల్యూఎస్ ఆన్ గోయింగ్ సెంటర్లు, వాటి విస్తరణపై చర్చించింది. ఈ సమావేశానికి ఏడబ్ల్యూఎస్ డేటా సెంటర్ గ్లోబల్ హెడ్, ఇన్‌ఫ్రా పబ్లిక్ పాలసీ డైరెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, పెట్టుబడుల విషయంలో ప్రభుత్వ సహాయ సహకారాలు ఉంటాయని మిగతా.. 2లో

## నేనా...నువ్వా..!

### మారుతున్న రాజకీయ సమీకరణలు

### ఊపందుకున్న ప్రచార పర్వం

కాంగ్రెస్‌కు ప్రతిష్ఠాత్మకం..

వ్యూహాత్మకంగా బీఆర్ఎస్..

పట్టు కోసం కమలదళం




హైదరబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల పోలింగ్ తేదీ సమీపిస్తున్న కొద్దీ రాజకీయ సమీకరణలు మారుతున్నాయి. సర్వేల పేరిట మౌత్ టాక్ ఓటర్లను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ప్రధాన పక్షాలు ప్రత్యర్థుల బలహీనతలను ప్రచారాస్త్రాలుగా చేసుకొని ఓటర్ల ఆలోచన విధానంలో మార్పు తేచ్చేందుకు పాట్లు పడుతున్నాయి. వ్యూహాలు, ప్రతివ్యూహాలతో బలమైన సామాజిక వర్గాలను అనుకూలంగా తమకు మల్చుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయి. ఆయా పక్షాల అగ్రనేతలు ప్రచార రంగంలోకి దిగడంతో మాటలు తూటాలు పేలుతున్నాయి. రోడ్ షోలు, కార్నర్ సభలకు పోటాపోటీగా జనసమీకరణలతో ప్రచార పర్వం ఊపందుకుంది. మరోవైపు క్షేత్ర స్థాయిలో ఓటర్లను గాలం వేసే ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. ప్రధాన పక్షాల బూత్‌ల వారీగా బాధ్యులు ఓటరు స్లిప్‌లు పంపిణీ చేస్తుండగా, మరో పక్షం మాత్రం దూకుడు పెంచి స్లిప్‌తో పాటు కొంత నగదు అడ్వాన్స్‌గా అందిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. మిగతా.. 2లో

## జూబ్లీహిల్స్‌లో బీజేపీకి ఎన్ని ఓట్లు వస్తాయో

### జోస్యం చెప్పిన పొన్నం ప్రభాకర్

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీఆర్ఎస్ కుమ్మక్కయ్యారన్న పొన్నం

బీజేపీని బీఆర్ఎస్–2గా మార్చేశారని తీవ్ర విమర్శలు

జూబ్లీహిల్స్‌లో బీజేపీకి 10 వేల ఓట్లు కూడా రావని సవాల్



హైదరాబాద్: కేంద్ర మంత్రి, బీజేపీ నేత కిషన్ రెడ్డి బీఆర్ఎస్‌తో నేరుగా కుమ్మక్కయ్యారని, బీజేపీ వ్యవస్థను 'బీఆర్ఎస్–2'గా మార్చేసి వారికి హ్యాండోవర్ చేశారని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సంచలన ఆరోపణలు చేశారు. కిషన్ రెడ్డి ప్రచార సరళి "దింపుడు గళ్లం ఆశ"లా ఉందని ఆయన తీవ్రంగా విమర్శించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థికి 10 వేల ఓట్ల కంటే ఎక్కువ రావని తాను సవాల్ విసురుతున్నట్లు పొన్నం స్పష్టం చేశారు. "గత ఎన్నికల్లో మీరు బీఆర్ఎస్ మద్దతు తీసుకున్నారు. ఇప్పుడు దానికి గురుభక్తిగా మిగతా.. 2లో


2లో

## తెలంగాణకు వర్ష సూచన

- బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనాల ప్రభావం
- బుధ, గురువారాల్లోనూ అక్కడక్కడ వర్ష సూచన
- గడిచిన 24 గంటల్లో పలు జిల్లాల్లో నమోదైన వర్షపాతం

## ఏపీ పల్లెల్లో రోడ్ల నిర్మాణానికి కేంద్రం భారీ నిధులు...

- పవన్ కల్యాణ్ కీలక ప్రకటన
- ఆంధ్రప్రదేశ్ గ్రామీణ రహదారులకు కేంద్రం భారీ చేయూత
- ప్రత్యేక సాయం కింద రూ.2000 కోట్లు మంజూరు
- పనుల నాణ్యతపై రాజీపడొద్దని అధికారులకు పవన్ కల్యాణ్ ఆదేశం



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ రహదారుల రూపురేఖలను మార్చే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో అడుగు వేసింది. రాష్ట్రంలోని పల్లెల్లో దెబ్బతిన్న పంచాయతీరాజ్ రోడ్ల పునర్నిర్మాణం కోసం 'స్పెషల్ అసిస్టెన్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్' (సాస్కి) పథకం కింద మిగతా.. 2లో


2లో

## రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ హామీలు అమలు కాలేదు

- కొత్త పార్టీ ప్రకటించబోతున్నారనే ప్రచారంపై కవిత స్పందన
- కొత్త పార్టీ ఏర్పాటు వార్తలను ఖండించిన కవిత
- పత్తి రైతుల కష్టాలపై కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నిర్లక్ష్యంగా ఉన్నాయని విమర్శ

## ఛత్తీస్‌గఢ్‌లో గూడ్స్ రైలును ఢీకొట్టిన ప్యాసింజర్ రైలు... ఆరుగురి మృతి!

ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్‌లో ఘోర రైలు ప్రమాదం


2లో

ఆగి ఉన్న గూడ్స్ రైలును ఢీకొన్న ప్యాసింజర్ రైలు

గూడ్స్ రైలుపైకి ఎక్కిన ప్యాసింజర్ రైలు కోచ్

ఘటనా స్థలంలో కొనసాగుతున్న సహాయక చర్యలు

## బీహార్‌లో నేటితో ముగిసిన తొలి దశ ఎన్నికల ప్రచార పర్వం...

## ఎన్డీఏ ప్రభంజనం ఖాయమంటున్న బీజేపీ

బీహార్ లో నవంబరు 6న తొలి దశ పోలింగ్



2లో

ఎన్డీఏ ప్రభంజనం ఖాయమంటున్న బీజేపీ

బీజేపీ, మిత్ర పక్షాల నేతల్లో ఉత్సాహం

## "అగ్ర కులాల చేతిలో దేశ సైన్యం"..

### రాహుల్ గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు..


2లో

సైన్యం దేశ జనాభాలో 10 శాతం మంది (అగ్రకులాలను సూచిస్తూ) నియంత్రణలో ఉంది

దేశ జనాభాలో 10 శాతం మందికి కార్పొరేట్ రంగాలు, బ్యూరోక్రసీ, న్యాయవ్యవస్థలో అవకాశాలు

## కూటమి ప్రభుత్వంలో రైతుల పరిస్థితి దారుణంగా ఉంది

### మొంథా తుఫాన్ బాధిత రైతులకు జగన్ పరామర్శ..

- కూటమి సర్కార్‌పై సంచలన వ్యాఖ్యలు..
- ఏ పంటకూ గిట్టుబాటుధరలేదు
- కూటమి పాలనలో రైతులకు ఇన్సూరెన్స్ లేదు
- ఇన్‌పుట్ సబ్సిడీ రూపాయి కూడా ఇవ్వలేదు
- ఈ రోజు ప్రతి రైతు వైఎస్సార్‌సీపీ పాలనను గుర్తు చేసుకుంటున్నారు
- మా హయాంలో రైతులకు భరోసా ఉండేది
- జగనన్న ఉన్నాడనే భరోసా ఉండేది

విధ్వంసమే సృష్టించింది.. కృష్ణా జిల్లాలో తుఫాన్ బాధిత రైతులను కలిసిన వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్




అమరావతి: మొంథా తుఫాన్ ఏపీలో

మొంథా తుఫానుతో తీవ్రంగా నష్టపోయిన కృష్ణాజిల్లా రామరాజుపాలెం ప్రాంతంలోని ఆకుమర్రు లాకు వద్ద పంట పొలాలను వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిశీలించారు. వరి పొలాల్లో తుపాను ధాటికి తడిసిపోయిన వరి కంకులను రైతులు ప్రత్యక్షంగా చూపించారు. రైతులు తమ ఆవేదనను జగన్ ముందు వ్యక్తం చేశారు. పంట నష్టం అంచనా వేయలేదని, ఇన్‌పుట్ సబ్సిడీ 18 నెలలుగా రాలేదని వాపోయారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ బాధిత రైతులను ఓదార్చుతూ.. నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని అని హామీ ఇచ్చారు. అనంతరం,వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ.. ఏపీలో రైతు పరిస్థితి దారుణంగా ఉంది. కూటమి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది. మొంథా తుపాను 25జిల్లాల్లో ప్రతీకూల ప్రభావం చూపింది. 15లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. 18 నెలల కూటమి పాలనలో 16 విపత్తులు వచ్చాయి. జగన్.. పంట నష్టంపై ఆరా తీశారు.. ప్రభుత్వం నుంచి ఏ మేరకు సాయం అందిందని అడిగి తెలుసుకున్న ఆయన.. కూటమి సర్కార్‌పై ధ్వజమెత్తారు.. రాష్ట్రంలో రైతు పరిస్థితి తెలుసుకోవాలంటే గ్రౌండ్ లోకి తిరిగి చూస్తే అర్థం అవుతుంది.. ఈ ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా, నిర్దయగా వ్యవహరిస్తుందని ఫైర్ అయ్యారు.. గోదావరి జిల్లాల నుంచి కర్నూల్ వరకు తుఫాను ఎఫెక్ట్ ఉంది.. రాష్ట్ర వ్యాప్తంగా 15 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. గతంలో ఎప్పుడూ ఊహించని విధంగా పంట పొలాలు మొత్తం నేట మునిగాయి.. మిగతా.. 2లో


2లో

## మంత్రి నారా లోకేశ్ 70వ ప్రజాదర్బార్... వెల్లువెత్తిన జనం

- మంగళగిరిలో 70వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించిన మంత్రి లోకేశ్
- టీడీపీ కేంద్ర కార్యాలయానికి భారీగా తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తలు
- ఉదయం 11 గంటల నుంచి నిరంతరాయంగా కొనసాగుతున్న కార్యక్రమం
- ఇప్పటికే సుమారు 2 వేల మంది నుంచి వినతులు స్వీకరించిన లోకేశ్
- సమస్యల పరిష్కారం కోసం అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు
- చివరి వ్యక్తిని కలిసే వరకు ప్రజాదర్బార్ కొనసాగిస్తామని వెల్లడి




# నేనా...నువ్వా..!

మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్‌కు ప్రతిష్టాత్మకం..

అధికార కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను ఇజ్జత్‌గా సవాల్ తీసుకొని వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నా.. మారుతున్న ప్రజానాడిని సీరియస్‌గా తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రత్యర్థుల మౌత్ టాక్ ప్రభావం ఓటర్లపై పడకుండా ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. ఏకంగా సీఎం రేవంత్ రెడ్డి ఉప ఎన్నికను ఆషామాషీగా తీసుకోవద్దని పార్టీ భవిష్యత్ దృష్ట్యా బూత్ స్థాయి మేనేజ్‌మెంట్ పకడ్బందీగా జరిగేలా చర్యలు చేపట్టాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు.

అధికారంలో వచ్చిన తర్వాత రెండో ఉప ఎన్నిక కావడంతో కంటోన్మెంట్ మాదిరిగా జూబ్లీహిల్స్‌లో గెలుపు బావుటా ఎగురవేసి పరువు దక్కించుకునేందుకు ముమ్మరం ప్రయత్నాలు చేస్తోంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జూబ్లీహిల్స్ ఫలితాన్ని రెండేళ్ల పాలనపై ప్రజా తీర్పుగా చూపించే వ్యూహంతో అడుగులు వేస్తోంది. ఏ చిన్న అవకాశాన్ని కూడా వదలకుండా పావులు కదుపుతోంది. నియోజక వర్గంలో గత పదేళ్ల వైఫల్యాలను ఎత్తిచూపుతూ అభివృద్ధి సెంటిమెంట్‌ను ప్రజల్లోకి చొప్పించే ప్రయత్నం చేస్తోంది.

వ్యూహాత్మకంగా బీఆర్ఎస్..

బీఆర్ఎస్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను పార్టీ భవిష్యత్తుతో ముడిపెట్టి చావోరేవోగా పరిగణిస్తోంది. ప్రత్యర్థుల మౌత్ టాక్‌కు అడ్డకట్ట వేసి ఎదురుదాడితో ఓటర్లను ఆకర్షించే విధంగా ప్రయత్నాలు చేస్తోంది. ప్రధానంగా రెండేళ్లలో ఆరు గ్యారంటీల బాకీ కార్డు ప్రయోగిస్తోంది. అధికారం కోల్పోయిన తర్వాత రెండో ఉప ఎన్నిక కావడంతో కంటోన్మెంట్ మాదిరిగా కాకుండా సిట్టింగ్ స్థానం పదిలం చేసుకొని పార్టీ బంగారు భవిష్యత్‌కు సంకేతం ఇవ్వాలని భావిస్తోంది. మూడు పర్యాయాలు ప్రాతినిధ్యం వహించిన సిట్టింగ్ స్థానం కావడంతో సానుభూతితో గట్టి ఓటు బ్యాంక్ పదిలపర్చుకునేందుకు వ్యూహాత్మకంగా పావులుకదుపుతోంది. పార్టీ యంత్రాంగాన్ని మొత్తం రంగంలో దింపి రెండేళ్ల కాంగ్రెస్ వైఫల్యాలను ప్రధాన ప్రచారాస్త్రాలుగా సంధిస్తోంది.

పట్టు కోసం కమలదళం

జూబ్లీహిల్స్‌లో పాగా వేసేందుకు బీజేపీ సర్వశక్తులూ ఒడ్డుతోంది. ప్రధాని మోదీ చరిష్మా, హిందుత్వ ఎజెండా ప్రయోగిస్తూ ఓటర్లను ఆకర్షించే పనిలో పడింది. రాష్ట్రంలో టార్గెట్- 2028గా పావులు కదుపుతున్నా... పత్యర్థులకు దీటుగా ప్రచారంలో మాత్రం వెనుకబడినట్లు తెలుస్తోంది. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తాను ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని అసెంబ్లీ సెగ్మెంట్ కావడంతో ఎన్నికల ప్రచారాన్ని తన భుజస్కంధాలపై వేసుకున్నారు. ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, మజ్లిస్‌తో కాంగ్రెస్ మిలాఖత్‌పై ప్రచారంతో ఓటర్లను ఆకర్షించే పనిలో పడ్డారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధుల భేటీ

మొదటి పేజి తరువాయి

ప్రభుత్వ సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు.

ముఖ్యమంత్రితో జర్మనీ కాన్సుల్ జనరల్ బృందం భేటీ

జర్మనీ కాన్సుల్ జనరల్ మైఖేల్ హాస్పర్ బృందం కూడా ముఖ్యమంత్రితో సమావేశమైంది. హైదరాబాద్‌లో జీసీసీని ప్రారంభిస్తున్నట్లు ముఖ్యమంత్రికి తెలిపింది. డ్యూయిష్ బోర్స్ కంపెనీ విస్తరణలో భాగంగా హైదరాబాద్‌లో జీసీసీని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించింది. దీని ద్వారా రానున్న రెండేళ్లలో సుమారు వెయ్యి మంది ఐటీ నిపుణులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు దొరుకుతాయని వెల్లడించింది. పెట్టుబడులకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. హైదరాబాద్‌ను ఇన్నోవేషన్ హబ్‌గా మార్చడానికి జర్మనీ సహకారం అవసరమని అన్నారు. తెలంగాణ విద్యార్థులకు జర్మన్ భాష బోధించేందుకు ఉపాధ్యాయులను నియమించాలని ముఖ్యమంత్రి కోరారు. పెట్టుబడుల విషయంలో తెలంగాణ, జర్మనీ భాగస్వామ్యం మరింత బలపడాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఐటీ, ఫార్మా, ఆటోమొబైల్స్ రంగాల్లో జర్మనీ కంపెనీలను పెట్టుబడులు పెట్టమని ముఖ్యమంత్రి ఆహ్వానించారు.

## జూబ్లీహిల్స్‌లో బీజేపీకి ఎన్ని ఓట్లు వస్తాయో

మొదటి పేజి తరువాయి

ఈ ఉప ఎన్నికలో బీఆర్ఎస్‌కు లోపాయికారీగా మద్దతు తెలుపుతున్నారని జూబ్లీహిల్స్‌లో బహిరంగంగా చర్చ జరుగుతోంది" అని పొన్నం అన్నారు. కేంద్ర మంత్రిగా, సికింద్రాబాద్ ఎంపీగా పదేళ్లుగా ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్ రెడ్డి, తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్‌కు ఏం చేశారో చెప్పగలరా? అని పొన్నం ప్రభాకర్ సూటిగా ప్రశ్నించారు. "ఇప్పటికైనా కిషన్ రెడ్డి నిజాయతీగా వ్యవహరించాలి. సొంత పార్టీ అభ్యర్థిని మోసం చేయకుండా, బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ చెబుతున్నట్టుగా నిబద్ధతతో పనిచేయాలని డిమాండ్ చేస్తున్నాను" అని పొన్నం ప్రభాకర్ హితవు పలికారు. ఈ ఆరోపణలతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల రాజకీయాలు మరింత వేడెక్కాయి.

## ఏపీ పల్లెల్లో రోడ్ల నిర్మాణానికి కేంద్రం భారీ నిధులు...

మొదటి పేజి తరువాయి

రూ.2,000 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో గ్రామాల్లో రహదారుల వ్యవస్థను మెరుగుపరచనున్నట్లు డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రహదారుల నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పనులు చేపట్టే కాంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ అధికారులు నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా పనిచేయాలని ఆదేశించారు. నిర్మాణ ప్రారంభదశనుంచి పూర్తి అయ్యే వరకు ప్రతి దశలోనూ నాణ్యతను తనిఖీ చేయడం తప్పనిసరి అని తెలిపారు. ప్రమాణాలకు విరుద్ధంగా పనులు చేపట్టినా, ఏవైనా అవకతవకలు జరిగినట్లు తేలినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అలాగే, పుట్టపర్తిలో జరగనున్న శ్రీ సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని అక్కడి పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధికి ప్రత్యేకంగా రూ.35 కోట్లు కేటాయించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ సహకారం, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శకత్వంతో ప్రతి గ్రామానికి పటిష్టమైన, దీర్ఘకాలం మన్నే రహదారులను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## లండన్‌లో చంద్రబాబుతో భారత హైకమిషనర్ భేటీ

అమరావతి: లండన్ పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో యూకేలో భారత హైకమిషనర్ విక్రమ్ దొరైస్వామి సమావేశమయ్యారు. ఈ భేటీలో ఏపీ, యూకేల మధ్య విద్యా సంబంధాలను బలోపేతం చేయడంపై వీరు ప్రధానంగా చర్చించారు. రాష్ట్రంలోని విద్యార్థులకు ప్రపంచస్థాయి అవకాశాలు కల్పించే దిశగా ఈ సమావేశం జరిగినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ఏపీతో యూకేలోని పలు ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థలు కలిసి పనిచేసే విషయంపై ఇరువురు నేతలు చర్చించుకున్నారు. ముఖ్యంగా నాలుగు కీలక అంశాల్లో భాగస్వామ్యం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనపై వీరి మధ్య సంభాషణ జరిగింది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో జాయింట్ వెంచర్ల ఏర్పాటు చేయడం ద్వారా విద్యా రంగంలో కొత్త అవకాశాలను సృష్టించడంపై దృష్టి సారించారు. అలాగే, ఏపీ, యూకే వర్సిటీల మధ్య విద్యార్థుల మార్పిడి (స్టూడెంట్ ఎక్స్ఛేంజ్) కార్యక్రమాలను ప్రోత్సహించడం ద్వారా ఇరు ప్రాంతాల విద్యార్థులు విజ్ఞానాన్ని, సాంస్కృతిక అంశాలను పరస్పరం పంచుకునేలా చూడాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమాల ద్వారా ఏపీ విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్య, పరిశోధన అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. ఈ భేటీ ఏపీ, యూకే మధ్య విద్యా సంబంధాల్లో ఒక కీలక ముందడుగుగా భావిస్తున్నారు.

## కూటమి ప్రభుత్వంలో రైతుల పరిస్థితి దారుణంగా ఉంది

గతంలో ఎప్పుడూ ఊహించని విధంగా పంట పొలాలు మొత్తం నేల మునిగాయి.. తీవ్ర గాలులకు పంటలు దెబ్బతిన్నాయి.. రైతుల ఆరుగాల కష్టం కోల్పోయారు.. పత్తి, మొక్కజొన్న, బత్తాయి పంటలు నాలుగు లక్షల ఎకరాల్లో మునిగాయి.. 18 నెలల చంద్రబాబు ప్రభుత్వంలో 16 సార్లు ప్రకృతి విపత్తులు సంభవించాయి.. 18 నెలలుగా ఒక్క రైతుకైనా ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చారా..? ఇన్సూరెన్స్ డబ్బులు, పెట్టుబడి సాయం అందిందా..? అనినిలదీశారు వైఎస్ జగన్. పూర్తిగా ఈ ప్రభుత్వం రైతుల వెన్ను విరిచిందని విమర్శించారు జగన్.. చివరికి ఉచిత పంటల బీమా కూడా లేకుండా పోయింది.. ఒక్కొక్క రైతు వేల రూపాయల నుంచి లక్షల్లో నష్టపోయారు.. ఎరువులు కూడా బ్లాక్‌లో కొనుక్కోవాల్సి వచ్చింది. ఇంత దారుణ పరిస్థితులు గతంలో ఎప్పుడూ లేవన్నారు.. ఇన్ని కష్టాలతో పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవు.. ప్రతి అడుగులో కూడా రైతు నష్టపోతున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు అండగా నిలబడ్డాం.. ఒక్క రైతు కూడా భయపడలేదు.. అందరికీ భరోసా ఉంది.. ఏ ఉన్నదన్న ధైర్యంతో ఉండేవారు.. డబ్బులు వస్తే తర్వాత సీజన్ పెట్టుబడి పెట్టడానికి డబ్బులు అందేవి.. ఏ రైతు కూడా ఈ ప్రభుత్వంలో సంతోషంగా లేరన్నారు.. ఆర్బీకేల పరిధిలో సచివాలయాలతో అనుసంధానమైన ఈ క్రాప్ బుకింగ్ నమోదయ్యేది.. రైతుకు ఎప్పుడు ఏ పంటకు ఇబ్బంది జరిగినా నష్టపరిహారం అందేది.. ప్రభుత్వం రైతులకోసం ఉంటుంది అనే భరోసా లభించేది.. ఎక్కడ పంట రేట్లు తగ్గినా ప్రభుత్వం స్పందించేది.. మార్క్ ఫెడ్ ద్వారా మార్కెట్ లో కాంపిటీషన్ క్రియేట్ చేసి పంటలకు గిట్టుబాటు ధరలు ఇచ్చే వాళ్లం.. సీఎం యాప్ ద్వారానే గతంలో అన్ని అందుబాటులో ఉండేవి.. 3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేశామని గుర్తుచేశారు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి..

## 70వ ప్రజా దర్బార్... 4 వేల మందిని కలిసిన మంత్రి నారా లోకేశ్

అమరావతి: రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమం 70వ రోజుకు చేరుకుంది. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం మంగళవారం మరోసారి జనసంద్రంగా మారింది. మంత్రిని కలిసి తమ సమస్యలను విన్నవించుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి వేలాదిగా ప్రజలు, కార్యకర్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు తరలివచ్చారు. సుమారు నాలుగు గంటల పాటు సాగిన ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ దాదాపు 4 వేల మందికి పైగా ప్రజలను స్వయంగా కలిసి వారి సమస్యలను ఓపికగా విన్నారు. ప్రతి ఒక్కరినీ పేరుపేరునా ఆప్యాయంగా పలకరిస్తూ వారి నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. సమస్య తీవ్రతను బట్టి అక్కడికక్కడే అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరించే బాధ్యత తమదని, అందరికీ అండగా నిలుస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ప్రజాదర్బార్‌కు వచ్చిన వారిలో అధికశాతం మంది గత వైసీపీ ప్రభుత్వంలో తాము ఎదుర్కొన్న కష్టాలను, అన్యాయాలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

వైసీపీ పాలనలో అన్యాయం జరిగిందంటూ ఫిర్యాదులు

గత ప్రభుత్వంలో తమపై అక్రమ కేసులు బనాయించారని, ఆస్తులు లాక్కున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ నేతల ప్రోద్బలంతో తన భూమిని బలవంతంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని శ్రీకాకుళం జిల్లాకు చెందిన టీడీపీ కార్యకర్త దనపాన హరికృష్ణ మంత్రి లోకేశ్ కు ఫిర్యాదు చేశారు. గుంటూరు జిల్లా కాకుమానుకు చెందిన మెరిగల రవిబాబు, తన వారసత్వ భూమిని వైసీపీ కార్యకర్త కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని, పోలీసులు స్పందించడం లేదని వాపోయారు. టీడీపీ సానుభూతిపరుడిననే కారణంతో అతిథి అధ్యాపకుడి ఉద్యోగం నుంచి తొలగించారని కర్నూలు జిల్లాకు చెందిన ఉలిద్ర రవి మంత్రికి తన గోడును వెళ్లబోసుకున్నారు. ఈ ఫిర్యాదులపై విచారణ జరిపి తగిన న్యాయం చేస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా పలు ఉద్యోగ, కార్మిక సంఘాల ప్రతినిధులు కూడా మంత్రిని కలిసి తమ సమస్యలను విన్నవించారు. వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న హెల్త్ అసిస్టెంట్ (మేల్) పోస్టులను భర్తీ చేయాలని అన్ ఎంప్లాయిస్ పారా మెడికల్ హెల్త్ అసిస్టెంట్ అసోసియేషన్ కోరింది. ఏపీ జెన్ కో, ట్రాన్స్ కో, డిస్కమ్స్‌లో పనిచేస్తున్న 23,500 మంది కాంట్రాక్టు కార్మికుల సేవలను క్రమబద్ధీకరించి, వేతన సవరణ చేయాలని ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

స్థానిక సమస్యలపైనా వెల్లువెత్తిన విజ్ఞప్తులు

నల్లమల అటవీ ప్రాంతంలోని చెంచు గూడెంలలో కొత్త పాఠశాలలు మంజూరు చేయాలని గిరిజన సంఘం ప్రతినిధులు కోరారు. చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని స్థానికులు విన్నవించారు. విజయవాడ గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని గరిమెళ్ల అనిల్ కుమార్ ఫిర్యాదు చేశారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తనకు సీఎం సహాయ నిధి ద్వారా వైద్యసాయం అందించాలని చిత్తూరుకు చెందిన ప్రకాశ్ బాబు కోరారు. వచ్చిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారు.

## జిల్లాల విభజనపై రానున్న క్లారిటీ.. నేడు కేబినెట్ సబ్ కమిటీ భేటీ

అమరావతి: జిల్లాల విభజనపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ నేడు మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం కానుంది. సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. కాగా రేపటి భేటీలో జిల్లాలు, రెవెన్యూ డివిజన్ల విభజనపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. త్వరలోనే సీఎం చంద్రబాబుకు కేబినెట్ సబ్ కమిటీ నివేదిక సమర్పించనుంది. అనంతరం ఈ నెల 10వ తేదీన జరిగే కేబినెట్ సమావేశంలో జిల్లాల విభజనపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వనుంది. ఆంధ్రప్రదేశ్‌లో జిల్లా విభజన ప్రక్రియను గత వైసీపీ ప్రభుత్వం చేపట్టింది. 13 జిల్లాలను 26కి పెంచినప్పటికీ ప్రాంతీయ అసమానతలు, పరిపాలనా సమస్యలు తలెత్తాయి. ప్రజల అభిప్రాయాలను పక్కనపెట్టి, రాజకీయ లాభాల కోసం జరిగిన ఈ మార్పులు రాష్ట్ర అభివృద్ధికి అడ్డంకిగా మారాయని ప్రస్తుత కూటమి ప్రభుత్వం భావిస్తోంది. 2024 ఎన్నికల్లో జిల్లాల పునర్ వ్యవస్థీకరిస్తామని హామీ ఇచ్చింది. భవిష్యత్ లో అసెంబ్లీ నియోజకవర్గాల డీలిమిటేషన్‌ను దృష్టిలో ఉంచుకుని, పోలవరం ముంపు గ్రామాల పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని నిర్ణయించారు.

## చేవెళ్ల బస్సు ప్రమాదం.. సుమోటోగా తీసుకున్న రాష్ట్ర మానవ హక్కుల కమిషన్

రంగారెడ్డి: రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై రాష్ట్ర మానవ హక్కుల సంఘం స్పందించింది. చేవెళ్ల మండలం మీర్జాగూడ గేటు వద్ద కంకర లోడుతో వస్తున్న టిప్పర్... బస్సును ఢీకొనడంతో 19 మంది దుర్మరణం చెందగా, పలువురు గాయపడ్డారు. ఈ ఘటనను సుమోటోగా స్వీకరించిన రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, డిసెంబర్ 15వ తేదీలోపు సమగ్ర నివేదికను అందజేయాలని ఆదేశించింది. ఈ మేరకు రవాణా శాఖ, హోంశాఖ, భూగర్భ గనుల శాఖల ముఖ్య కార్యదర్శులకు నోటీసులు జారీ చేసింది. జాతీయ రహదారుల ప్రాంతీయ అధికారి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఆర్టీసీ ఎండీలను సైతం నివేదిక పంపాలని ఆదేశించింది. ప్రమాద సమయంలో ట్రక్కులోని కంకర బస్సులోని ప్రయాణికులపై పడటంతో ఊపిరాడక వారు మృతి చెందారు.

## లాలూ తాతలు దిగొచ్చినా.. ఆ సొమ్ము దోచుకోలేరు: అమిత్ షా

ఢిల్లీ: బిహార్‌లో జంగిల్‌రాజ్ (ఆటవిక పాలన) తిరిగి రావద్దంటే ఎన్డీఏ కూటమిని గెలిపించాలని కేంద్రమంత్రి అమిత్ షా బిహార్ ఓటర్లను కోరారు. దర్భంగాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అమిత్‌షా మాట్లాడుతూ.. ఇటీవల బిహార్ ప్రభుత్వం మహిళల ఖాతాల్లో జమ చేసిన రూ.10వేలను ఉపసంహరించుకోవాలని ఆర్జేడీ నేతలు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడాన్ని తప్పుబట్టారు. ఆ సొమ్మును ఆర్జేడీ నేతలు దోచుకోవాలని చూస్తున్నారంటూ ధ్వజమెత్తారు. లాలూ తాతలు దిగొచ్చినా.. ఆ సొమ్మును దోచుకోలేరన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మోదీ-నీతీశ్ అభివృద్ధి మోడల్‌కు, ఆర్జేడీ, జంగిల్‌రాజ్‌కు మధ్య పోటీ జరుగుతోందని అమిత్ షా అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం బిహార్‌ను సమగ్ర అభివృద్ధి వైపు నడిపిస్తుందన్నారు. బిహార్‌లో ఎన్డీఏ తిరిగి అధికారంలోకి వస్తే 'మిథిలాంచల్'కు సాగునీరు అందించడానికి, ఆ ప్రాంతంలో వరదలను అరికట్టడానికి, కోషి నది నీటిని ఉపయోగించుకోవడానికి మొత్తం రూ.26,000 కోట్ల బడ్జెట్ కేటాయిస్తామన్నారు.

ఎన్డీఏతోనే బిహార్ అభివృద్ధి.. రాజ్‌నాథ్ సింగ్

ఎన్డీఏ ప్రభుత్వ పాలనలోనే బిహార్ అభివృద్ధి బాటలో నడుస్తుందని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. వైశాలి జిల్లాలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో రాజ్‌నాథ్ మాట్లాడుతూ.. ఆర్జేడీ నేతలు తప్పుడు హామీలతో ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వడానికి కావాల్సిన డబ్బు వారికి ఎక్కడినుంచి వస్తుందని ప్రశ్నించారు. యూపీఏ పాలనలో, కేంద్రం బిహార్‌కు రూ.2 లక్షల కోట్లు మాత్రమే ఇచ్చిందని.. ఎన్డీఏ పాలనలో మోదీ ప్రభుత్వం పదేళ్లలో రూ.15 లక్షల కోట్లు విడుదల చేసిందన్నారు. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేయడం గురించి ఎన్డీఏ మాత్రమే ఆలోచించగలదని ఆర్జేడీ కాదని విమర్శించారు.

## ఖర్గేజీ.. రాహుల్ పెళ్లి ఎప్పుడో చెప్పండి: భాజపా సెటైర్లు

ఢిల్లీ: బిహార్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సమీపిస్తోన్న వేళ రాజకీయ వేడి ముదురుతోంది. ప్రధాన పార్టీల నేతల విమర్శలు, ప్రతి విమర్శలు మరింత పదునెక్కుతున్నాయి. ఇటీవల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ.. 'బేటే కి షాదీ' అంటూ ప్రధాని మోదీపై విమర్శలు చేశారు. దీనిపై కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్ స్పందిస్తూ.. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పెళ్లి ఎప్పుడంటూ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. అసలేం జరిగిందంటే.. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖర్గే సోమవారం రాజా పకర్‌లో మాట్లాడుతూ ప్రధాని మోదీ పై విమర్శలు చేశారు. "పంచాయతీ దగ్గర్నుంచి.. పార్లమెంట్ వరకు ఎన్నిక ఏదైనా ప్రధాని మోదీ బిజీబిజీగా ప్రచారం చేస్తూనే ఉంటారు. ఇప్పుడు బిహార్ లో కూడా కుమారుడి పెళ్లి అన్నట్లుగా తిరుగుతూనే ఉన్నారు. ప్రజలు ఎన్నిసార్లు కేవలం మోదీ ముఖాన్ని చూసి ఓట్లు వేస్తారు" అంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు విమర్శించారు. ఖర్గే వ్యాఖ్యలపై భాజపా నేతలు తీవ్రంగా మండిపడుతున్నారు. మోదీపై అనుచిత విమర్శలు సరికాదంటూ దుయ్యబడుతున్నారు. ఈ క్రమంలోనే కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ దీనిపై ఎక్స్‌లో చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. "ఖర్గేజీ మీ కాంగ్రెస్ యువరాజు (రాహుల్ గాంధీని ఉద్దేశిస్తూ) పెళ్లి ఎప్పుడైనా జరిగితే పిలవండి. దానికి మేం కచ్చితంగా హాజరవుతాం" అంటూ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. బిహార్‌లో నవంబరు 6న తొలిదశ పోలింగ్ జరగనుంది. మొదటివిడతకు మంగళవారం సాయంత్రంతో ఎన్నికల ప్రచారం ముగియనుంది. ఈ క్రమంలోనే నేతల ప్రచార జోరు హోరందుకుంది. ఆర్జేడీ-కాంగ్రెస్ కూటమి మళ్లీ అధికారం చేపడితే బిహార్‌లో మళ్లీ జంగిల్ రాజ్ వస్తుందని ప్రధాని మోదీ సహా ఎన్డీయే నేతలు దుయ్యబడుతున్నారు. ఈ విమర్శలకు కాంగ్రెస్, ఆర్జేడీ నేతలు కూడా ఘాటుగానే బదులిస్తున్నారు. ఎన్డీయే తిరిగి అధికారంలోకి వచ్చినా.. నీతీశ్‌కుమార్‌ను మాత్రం మళ్లీ ముఖ్యమంత్రిని చేయదని ఖర్గే ఆరోపించారు. మోదీని ఎవరైనా ధైర్యంగా ప్రశ్నించడానికి సాహసం చేస్తే వారిపై దేశద్రోహులుగా ముద్ర వేస్తారని మండిపడ్డారు.

## ఆర్జేడీ-కాంగ్రెస్‌లది ప్రమాదకర కుట్ర

కటిహార్: చొరబాటుదారుల్ని ప్రోత్సహించి, సీమాంచల్ ప్రాంతంలో జనాభాపరమైన మార్పుల్ని తీసుకువచ్చేందుకు ఆర్జేడీ-కాంగ్రెస్ ప్రమాదకరమైన కుట్రపన్నుతున్నాయని ప్రధాని మోదీ ఆరోపించారు. బిహార్‌లో ముస్లింల జనాభా ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ఒకటైన కటిహార్‌లో సోమవారం ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. అతివాదులకు విపక్షం లొంగిపోతోందని విమర్శించారు. కటిహార్, అరరియా, పూర్ణియా వంటి జిల్లాల్లో విపక్షం ఎలాంటి కుట్రలు చేస్తోందో ప్రజలు గుర్తించాల్సిన అవసరం ఉందని చెప్పారు. "సీమాంచల్ ప్రాంతమంటే మన సంస్కృతి, నాగరికతలకు కావలి లాంటిది. ఇలాంటిచోట్ల కొన్నేళ్లుగా ఆర్జేడీ, కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నాయి. కేవలం కొన్ని ఓట్ల కోసం.. మీ పిల్లల భవితవ్యాన్ని ప్రమాదంలో పడేస్తున్నాయి. చొరబాటుదారుల్ని తరిమికొట్టాల్సిన అవసరాన్ని ఎన్డీయే చెబుతుంటే విపక్షాలు మాత్రం వారికి వత్తాసు పలుకుతున్నాయి. అతివాదులన్నా, నాటు పిస్తోళ్లన్నా ఆ రెండు పార్టీలకు ఎంతో ప్రేమ" అని మోదీ పేర్కొన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో గూడ్స్ రైలును ఢీకొట్టిన ప్యాసింజర్ రైలు... ఆరుగురి మృతి!

ఛత్తీస్‌గఢ్: ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్ జిల్లాలో నేడు ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. జైరామ్‌నగర్ స్టేషన్ సమీపంలో ఒక ప్యాసింజర్ రైలు, గూడ్స్ రైలును ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో కనీసం ఆరుగురు మరణించినట్లు భావిస్తున్నారు. పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, కోర్బా ప్యాసింజర్ రైలు, ఆగి ఉన్న ఒక గూడ్స్ రైలును వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు ప్యాసింజర్ రైలు మొదటి బోగీ.. గూడ్స్ రైలు పైకి ఎక్కింది. ప్రమాద స్థలం నుంచి వచ్చిన వీడియోలలో ఈ దృశ్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. సమాచారం అందుకున్న రైల్వే అధికారులు, సహాయక బృందాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు ఆరుగురు మరణించినట్లు వార్తలు వస్తున్నాయి. గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. నష్టం అంచనా వేయడంతో పాటు, ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బీహార్‌లో నేటితో ముగిసిన తొలి దశ ఎన్నికల ప్రచార పర్వం... ఎన్డీఏ ప్రభంజనం ఖాయమంటున్న బీజేపీ

బీహార్: బీహార్ అసెంబ్లీ తొలి విడత ఎన్నికల ప్రచార పర్వానికి మంగళవారం సాయంత్రంతో తెరపడింది. తొలి దశ ఎన్నికల పోలింగ్ నవంబరు 6న జరగడనుంది. ఈ దశలో ఎన్డీఏ కూటమికి అనుకూలంగా బలమైన గాలి వీస్తోందని, విజయం తమదేనని బీజేపీ పూర్తి ధీమా వ్యక్తం చేసింది. ఈ ఎన్నికలను ప్రజలు సుపరిపాలన, అరాచక పాలన మధ్య పోరాటంగా చూస్తున్నారని బీజేపీ నేతలు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా బీజేపీ నేత రోహన్ గుప్తా మాట్లాడుతూ.. "బీహార్‌లో పరిస్థితి స్పష్టంగా ఉంది. ఎన్డీఏకు అనుకూలంగా ప్రభంజనం కనిపిస్తోంది. ప్రజలు ఈ ఎన్నికలను 'జంగిల్ రాజ్', అభివృద్ధి మధ్య పోరుగా భావిస్తున్నారు. విజయం కచ్చితంగా అభివృద్ధి, సుపరిపాలనదే. 20 ఏళ్ల సుపరిపాలనను, అంతకుముందున్న 'జంగిల్ రాజ్'ను ప్రజలు చూశారు. ఆ చీకటి రోజులను వారెప్పటికీ మరిచిపోరు. ఎన్డీఏ హయాంలో కొనసాగుతున్న అభివృద్ధిని కొనసాగించాలని వారు కోరుకుంటున్నారు. 'జంగిల్ రాజ్'ను తిరస్కరించి, స్థిరత్వం కోసం ఎన్డీఏకు ఓటు వేస్తారు" అని ఆయన అన్నారు. మరో బీజేపీ నేత షానవాజ్ హుస్సేన్ మాట్లాడుతూ... "మహాగట్‌బంధన్ ప్రచారంలో చాలా వెనుకబడిపోయింది. కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో పోటీ చేయడం లేదు. వారి తీరు చూస్తుంటే ఆర్జేడీకి వ్యతిరేకంగా పనిచేస్తున్నట్లు అనిపిస్తోంది. అందుకే మహాగట్‌బంధన్ ప్రచారం దాదాపు కుప్పకూలింది. మరోవైపు ఎన్డీఏ చాలా శక్తివంతంగా, అద్భుతమైన ప్రచారం నిర్వహించింది," అని తెలిపారు. బీజేపీ అధికార ప్రతినిధి ప్రతుల్ షాడియో మాట్లాడుతూ, "తొలి విడతలో 121 స్థానాలకు ప్రచారం ముగిసింది. సంపూర్ణ మెజారిటీ కోసం నిర్దేశించుకున్న లక్ష్యంలో మేము దాదాపు 70 శాతం చేరుకుంటామనే నమ్మకం ఉంది. ప్రధాని మోదీ, మా జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ర్యాలీలలో ఎన్డీఏ గాలి స్పష్టంగా కనిపించింది. ప్రజలు తేజస్వి యాదవ్‌ను, 'జంగిల్ రాజ్'ను తిరస్కరించడానికి ఉత్సాహంగా ఉన్నారు" అని పేర్కొన్నారు. బీహార్‌లోని 18 జిల్లాల్లోని 121 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మంగళవారం సాయంత్రం 5 గంటలకు ప్రచారం ముగిసింది. ఈ స్థానాలకు నవంబర్ 6న కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య పోలింగ్ జరగనుంది. చివరి రోజున ఎన్డీఏ, మహాగట్‌బంధన్‌తో పాటు ఇతర పార్టీల స్టార్ క్యాంపెయినర్లు, సీనియర్ నేతలు ర్యాలీలు, రోడ్‌షోలతో ఓటర్లను ఆకట్టుకోవడానికి తుది ప్రయత్నాలు చేశారు.

## "అగ్ర కులాల చేతిలో దేశ సైన్యం"..

ఢిల్లీ: బీహార్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అవుతున్నాయి. సైన్యం దేశ జనాభాలో 10 శాతం మంది (అగ్రకులాలను సూచిస్తూ) నియంత్రణలో ఉందని అన్నారు. బీహార్ ఔరంగాబాద్‌లో ప్రచారం చేస్తూ.. దేశ జనాభాలో 10 శాతం మందికి కార్పొరేట్ రంగాలు, బ్యూరోక్రసీ, న్యాయవ్యవస్థలో అవకాశాలు లభిస్తున్నాయి, సైన్యం కూడా వారి నియంత్రణలో ఉంది అని అన్నారు. మిగిలిన 90 శాతం, వెనుకబడిన తరగతులు, దళితులు, షెడ్యూల్డ్ తెగలు, ఇతర మైనారిటీలు ఎక్కడా కనిపించడం లేదని చెప్పారు. మరోసారి, రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యల ద్వారా కుల గణన డిమాండ్‌ను మరోసారి లేవనెత్తారు. భారతదేశంలో వెనకబడి ఉన్న 90 శాతం మందిని గుర్తించి, వారికి హక్కులు, రాజ్యాంగ హామీలను రక్షించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. 90 శాతం మందికి భాగస్వామ్య హక్కులు లేకపోతే, రాజ్యాంగాన్ని రక్షించలేమని అన్నారు. దీనికి ముందు, భారత్ జోడో యాత్రలో అరుణాచల్ ప్రదేశ్‌లో చైనా దళాలు భారత సైనికుల్ని కొడుతున్నాయి అని రాహుల్ గతంలో వ్యాఖ్యానించారు. ఆగస్టులో ఈ వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. డిసెంబర్ 2022లో అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ సెక్టార్‌లో జరిగిన భారత్-చైనా సైనిక ఘర్షణను ప్రస్తావిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 2000 చ.కి.మీ భారత భూభాగాన్ని స్వాధీనం చేసుకున్నాయి అని రాహుల్ ఆరోపించారు. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఏ.జి. మసీహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించింది. "2000 చ.కి.మీ భూమిని చైనా స్వాధీనం చేసుకుందని మీకు ఎలా తెలిసింది.? మీరు నిజమై భారతీయులైతే, ఇలాంటివి చెప్పరు" అని జస్టిస్ దత్తా రాహుల్ గాంధీని తీవ్రంగా మందలించారు.

## మంత్రి నారా లోకేశ్ 70వ ప్రజాదర్బార్... వెల్లువెత్తిన జనం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చేపట్టిన ప్రజాదర్బార్ కార్యక్రమం 70వ రోజుకు చేరుకుంది. నేడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజలు, పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. తమ సమస్యలను నేరుగా మంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు ఉదయం నుంచే పెద్ద ఎత్తున కార్యాలయానికి చేరుకున్నారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ప్రజాదర్బార్ నిరంతరాయంగా కొనసాగుతోంది. మంత్రి లోకేశ్ ప్రతి ఒక్కరి వద్దకు స్వయంగా వెళ్లి వారి సమస్యలను ఓపికగా విన్నారు. దాదాపు మూడు గంటల వ్యవధిలోనే ఆయన సుమారు 2 వేల మందిని కలిసి వారి నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. వినతులు స్వీకరించిన వెంటనే, సంబంధిత సమస్యల పరిష్కారం కోసం మంత్రి లోకేశ్ అక్కడికక్కడే తన సిబ్బందికి, అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. తనను కలిసేందుకు వచ్చిన వారితో ఆయన ఫోటోలు కూడా దిగారు. క్యూలో ఉన్న చివరి వ్యక్తిని కలిసే వరకు ప్రజాదర్బార్ కొనసాగుతుందని మంత్రి కార్యాలయ వర్గాలు స్పష్టం చేశాయి. ప్రజల సమస్యల పరిష్కారానికే తన తొలి ప్రాధాన్యత అని లోకేశ్ తన కార్యాచరణ ద్వారా మరోసారి నిరూపించారు.

## తెలంగాణకు వర్ష సూచన

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వర్ష సూచన అందించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలులు కూడా వీస్తాయని హెచ్చరించింది. వాతావరణ శాఖ వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ తీరానికి ఆనుకొని మధ్య బంగాళాఖాతంలో సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఒక ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీనికి తోడు ఉత్తర తమిళనాడు తీర ప్రాంతంలో 5.8 కిలోమీటర్ల ఎత్తులో మరో ఆవర్తనం ఏర్పడింది. ఈ రెండింటి ప్రభావంతో తెలంగాణలో వాతావరణం మారిందని, వర్షాలకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని అధికారులు వివరించారు. ముఖ్యంగా మంగళవారం రాష్ట్రంలోని నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల సహా పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడవచ్చని తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున, ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. ఇక బుధ, గురువారాల్లో సైతం రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి జల్లుల నుంచి మోస్తరు వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఇదిలా ఉండగా, గడిచిన 24 గంటల్లో జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, మెదక్, వికారాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం, కొత్తగూడెం తదితర జిల్లాల్లో ఇప్పటికే తేలికపాటి వర్షపాతం నమోదైనట్లు టీజీడీపీఎస్ వెల్లడించింది.

## రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ హామీలు అమలు కాలేదు

హైదరాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కొత్త పార్టీ అంశంపై స్పందించారు. మార్చి-ఏప్రిల్‌లో కొత్త పార్టీ పెట్టబోతున్నారనే ప్రచారాన్ని కవిత ఖండించారు. అలాంటిదేమీ లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం తాను చేపట్టిన 'జాగృతి జనం బాట' కార్యక్రమం ఏప్రిల్ 13న ముగుస్తుందని తెలిపారు. ఇది రాజకీయ ఎజెండా కాదని, ప్రజల సమస్యలను తెలుసుకుని సంస్థను బలోపేతం చేయడమే లక్ష్యమని వివరించారు. ఈ నాలుగు నెలల పాటు ప్రజలతోనే ఉంటానని, పాత, కొత్త కార్యకర్తలు తమతో కలిసి పనిచేసేందుకు ముందుకు వస్తున్నారని కవిత పేర్కొన్నారు. అదే సమయంలో, రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రభుత్వానికి పత్తి రైతుల సమస్యల కన్నా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక మీదే ఎక్కువ శ్రద్ధ ఉందని ఆమె ఆరోపించారు. ఆదిలాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆమె, రాష్ట్రంలో ఏ ఒక్క రైతు కూడా సంతోషంగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మొంథా తుపాను కారణంగా పత్తిలో తేమ శాతం పెరిగి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని కవిత తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించడంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఉన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా పత్తిలో తేమ శాతాన్ని 20-25 శాతం వరకు అనుమతించాలని కేంద్ర మంత్రిని కోరనున్నట్లు వెల్లడించారు. "జూబ్లీహిల్స్‌లో రైతులు ఉంటే మా కష్టాలు తీరేవి" అని రైతులు వాపోతున్నారని ఆమె వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వరంగల్‌లో రైతు డిక్లరేషన్ ప్రకటించి మాటలు చెప్పారే తప్ప, ఒక్క హామీని కూడా అమలు చేయలేదని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కూడా ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని కవిత ఆరోపించారు. ఈఎంఐల రూపంలో చెల్లిస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు పట్టించుకోకపోవడంతో పేద విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని అన్నారు. ఈ విషయంలో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు తలపెట్టిన బంద్‌కు తెలంగాణ జాగృతి పూర్తి మద్దతు ఇస్తుందని ఆమె స్పష్టం చేశారు.

# వర్గాలకు అన్ని విషయాలలో రాయితీ కల్పించాలి రెడ్డి సేవా సమితి



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా : అగ్ర కులాలలో పుట్టిన పేద కుటుంబాలకు ప్రభుత్వం కల్పిస్తున్న రిజర్వేషన్లు భాగంగా ఈ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్లు సవరించి అగ్రకులాల పేదలకు న్యాయం చేయాలని రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ దేవసహాయం కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా రెడ్డి సేవా సమితి నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల నియామకంలో టెట్ అర్హత మార్కులు 90 నుంచి 75 కు తగ్గించాలని అలాగే ఈ డబ్ల్యు ఎస్ ద్వారా నియామకం జరిగి మిగిలిపోయిన ఉద్యోగాలను అర్హులైన బ్యాక్లాగ్ పోస్టుల ద్వారా నియమించాలని అన్ని పోస్టులలో వయోపరిమితి సడలించాలని, జాతీయ మరియు రాష్ట్ర స్థాయిలో ఈడబ్ల్యుఎస్ కమిషన్ ఏర్పాటు చేయాలని, రెడ్డి కార్పొరేషన్ కు వెంటనే పాలక మండలి ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని విద్య ఉద్యోగ సంబంధిత పరీక్షలకు రుసుము లేకుండా నిర్వహించాలని పై డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించినట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ రెడ్డి సేవా సమితి బాధ్యులు మరియు కుల పెద్దలు పాల్గొన్నారు

# రాష్ట్ర మంత్రిగా మహమ్మద్ అజారుద్దీన్ మంత్రిగా నియామకం చెల్లదు



హైదరాబాద్ నవంబర్ 4 : (లోకల్ గైడ్ ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర జూబ్లీహిల్స్ ఉపయోగ ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం మహమ్మద్ అజరుద్దీన్ రాజ్యాంగ విరుద్ధంగా విరుద్ధంగా మంత్రిగా చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రీయ లోకల్ తెలంగాణ అధ్యక్షుడు కపిల్వాయి దిలీప్ కుమార్ మంగళవారం నాడు వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రాష్ట్రీయ లోక్ దళ్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ కపిల్ వాయి దిలీప్ కుమార్ నాయకులు ఎంఎస్ బేగ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు బీరప్ప ప్రధాన కార్యదర్శిలు రిషబ్ విశాల్ మల్లేష్ నరసింహారావు సిద్ధం కుమార్ తదితరులు పాల్గొని వినతి పత్రం సమర్పించారు

# మాల మహానాడు చలో ఢిల్లీ కరపత్ర ఆవిష్కరణ

### హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పనికిల శ్రీనివాస్....వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):రాజ్యాంగ హక్కుల సాధన సభ ఆధ్వర్యంలో నవంబర్ 26న చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించే కరపత్రాన్ని హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పనికిల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది అన్నారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ రాజ్యాంగ ఆమోదించిన దినోత్సవం సందర్భంగా నవంబర్ 26న రాజ్యాంగ హక్కుల సాధనకు మాల మహానాడు ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటుకు అంబేద్కర్ పేరు పెట్టాలని,కరెన్సీ నోట్లపైన అంబేద్కర్ బొమ్మ ముద్రించాలని, ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అన్ని రకాల సహకారం అందించాలని, ఎస్సీ రిజర్వేషన్లు 15 నుంచి 20% కు పెంచాలని, ఎస్సీ వర్గీకరణ జీవోను పునర్ సమీక్షించాలని, మొదలైన డిమాండ్లతో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి వెన్న రాజు, హనుమకొండ జిల్లా కార్యదర్శి పడుగుల నరసయ్య, ఉపాధ్యక్షులు మల్లం రాజకుమార్, గొర్రె రమేష్, గరిగే అనిల్, ఉరిసిల్ల ఉదయ్, కూనమల్ల అనిత, సంపత్, రఘు, శ్రీను, నరేష్, శ్రావణ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకై బీసీ సంఘాల వినతి



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హనుమకొండ : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన సమితి ఆధ్వర్యంలో జస్టిస్ ఈశ్వరయ్య గౌడ్, డాక్టర్ విశారదన్ మహరాజ్, రిటైర్డ్ ఐఏఎస్ టి చిరంజీవులు, బాల్రాజ్ గౌడ్ ఆదేశాల మేరకు మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని , జిల్లా కలెక్టర్లకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వడంలో భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ కు విజ్ఞాపన పత్రాన్ని బిసి ఎస్సీ ఎస్టీ జాక్, ఇంటలేక్చువల్ ఫోరం, బిసి జాక్, అన్ని కుల సంఘాల నాయకులతో కలిసి ఇచ్చారు.42 శాతం రిజర్వేషన్ బిల్లుని కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు వారి వారి ఎంపీల తో పార్లమెంటు లో బిల్లును పెట్టే విధంగా పోరాటం చేయాలని,ఈ బిల్లును 9 వ షెడ్యుల్ లో చేర్చి ఈ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని, అన్ని పార్టీలలో ఉన్నటువంటి ఎమ్మెల్యేలు ఎంపీలు వివిధ కార్పొరేషన్ చైర్మన్లు అందరూ కూడా ఒకే తాటిపైకి విచ్చేసి చాలా రోజుల నుండి అణగారిపోతున్న బీసీల భవిష్యత్తు కొరకు, భవిష్యత్తు తరాల పిల్లల కొరకు విద్యా, ఉద్యోగ రంగాలలో, స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షం మీటింగ్ పెట్టి అందరిని ఢిల్లీకి తీసుకువెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని,అదేవిధంగా కేంద్రంలో ఉన్న బిజెపి కూడా వారు కోరుకున్నట్లు దేశంలోని ప్రజలు ఎవరు డిమాండ్ చేయనప్పటికీ అగ్రవర్ణాల కొరకు 10 శాతం రిజర్వేషన్ ఎలా తెచ్చారో అదే విధంగా 42 శాతం బీసీ రిజర్వేషన్ కూడా చట్టం చేసి తొమ్మిదో షెడ్యూల్లో చేర్పించి బీసీలకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా జేఏసీ చైర్మన్ డాక్టర్ చందా మల్లయ్య, బిసి ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్,బిసి జాక్ కన్వీనర్ తిరునహరి శేషు,బిసి ఇంటలెక్చువల్ ఫోరం ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ కే.వీరస్వామి, రిటైర్డ్ ప్రొఫెసర్ సారంగపాణి, భారత మహిళా సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన సదా లక్ష్మీ, ఇంటలెక్చువల్ ఫోరం నుండి దేవిక, తెలంగాణ రాష్ట్ర మేదరి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గైనీ రవీందర్, బిసి, ఎస్సీ, ఎస్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ మేకల సుమన్, కోఆర్డినేటర్ పొదిల సాయిబాబా, రిటైర్డ్ ప్రిన్సిపాల్ బుర్ర దామోదర్ గౌడ్, బిసి, ఎస్సీ, ఎస్టీ జాక్ ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు కోల రమేష్, గూగులోత్ రాజన్న నాయక్, సిపిఐ జిల్లా నాయకులు యేషబోయిన శ్రీనివాస్, ఇంటలెక్చువల్ ఫోరం నాయకులు కళ్యాణ్, జాక్ సభ్యులు నాగరాజు, రత్నాకర్, ఏసోబు,ఎల్లా స్వామి,ప్రవీణ్, జైపాల్, ప్రతాప్, నాగరాజ్, కే విక్రమ్ రాంబాబు తిరుపతి రవి,రాజు పాల్గొన్నారు.

# గీతంలో 'సాధన-2025' పేరిట కళా ప్రదర్శన



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లోని లలిత, ప్రదర్శన కళల విభాగం 'సాధన-2025' పేరిట విద్యార్థుల కళాత్మక ప్రతిభా ప్రదర్శనను మంగళవారం నిర్వహించింది. మైనర్ ప్రోగ్రామ్, ఓపెన్ ఎలక్టివ్ (ఓఈ) కోర్సులను అభ్యసించే విద్యార్థులు ఈ కార్యక్రమంలో కర్ణాటక సంగీతం, భరతనాట్యం, కూచిపూడిలో ఆకర్షణీయ మైన ప్రదర్శనలు ఇచ్చారు. అవి భారతీయ ప్రదర్శన కళల గొప్ప సంప్రదాయాలను ప్రతిబింబించాయి. ఐగిరి నందిని ప్రార్థనతో ప్రారంభ మైన ఈ వేడుకలో మనస్తత్వ శాస్త్రం (సైకాలజీ), బీబీఏ, బీఏ పొలిటికల్ సైన్స్ చదువుతున్న మూడో ఏడాది విద్యార్థులు, ఉమా శ్రీనిధి ముదపాక, ఐశ్వర్య భట్టు, హరిదాసు విజయ జాహ్నవి, గోవిందు లికితలు, పుష్పాంజలి, అలరిపుతో ప్రారంభమై, పూర్తి మార్గం భరతనాట్య ప్రదర్శనతో పాటు థిల్లానాతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. కూచిపూడి విభాగం నటరాజ స్వామికి పూజా నృత్యంతో ప్రారంభమై, తాళం ఆదిలోని రాగమాలికతో ముగిసింది. సాయి రమణి, జ్యోత్స్న, అనన్య, వర్ష, శ్రీవర్షిణి, పద్మిని, లక్ష్మీ ప్రసన్న, ఆస్మిత మాళవిక జోషి, ప్రేణికారెడ్డి, త్విషా నిధిప, శ్రీకానిధి, ప్రవళిక తమ మనోహరమైన నృత్యంతో ప్రేక్షకులను మైమరపించారు. కర్ణాటక సంగీతం విభాగంలో విద్యార్థులు శక్తి సహిత గణపతిం, శ్యామలే మీనాక్షి, పలుకే బంగారమాయెనా, గంధము పూయరుగ వంటి మనోహరమైన స్వరకల్పనలను ఆలపించారు. ఆనంద్, దీపక్, వర్ష, అభ్యుదయ్, నితిన్, జ్యోత్స్న, భార్గవి శ్వేత శ్రీ, విశ్వజనని, భావన, లక్ష్మీగాయత్రి, సాయిలేఖన, సుచి పాండే తమ గాత్ర నైపుణ్యంతో మైమరపించారు. సాధన- 2025లో పాల్గొనడం ఒక స్ఫూర్తిదాయమైన అభ్యాస అనుభవం అని విద్యార్థులు తమ ప్రతిస్పందనలో పేర్కొన్నారు. శారీరక, మానసిక, భావోద్వేగ క్రమశిక్షణ యొక్క శక్తివంతమైన మిశ్రమంగా నృత్యాన్ని వారు అభివర్ణించారు. సహ కళాకారులు అంజు అరవింద్, డాక్టర్ వై.లలిత సింధూరి (నట్టువాంగం), ఆనందు మురళి, మృదుర వళి దర్భ (గాత్రం), మోహావాది వాసు విశ్వనాథ శాస్త్రి (వయోలిన్), చంద్రకాంత్ (మృదంగం) తదితరులు విద్యార్థులకు సహకరించారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ ప్రొఫెసర్ అంజు అరవింద్ కన్వీనర్ గా, డాక్టర్ వై.లలిత సింధూరి సమన్వయకర్తగా, కూచిపూడి అసిస్టెంట్ ప్రొఫెసర్ వైష్ణవి ప్రతివాది కంపేరర్ గా వ్యవహరించారు.'సాధన-2025' వేడుక విద్యార్థులు తమ సృజనాత్మకత, క్రమశిక్షణ, శాస్త్రీయ కళారూపాల పట్ల అంకితభావాన్ని వ్యక్తీకరించడానికి ఒక శక్తివంతమైన వేదికను అందించింది. సంపూర్ణ, సాంస్కృతికంగా సుసంపన్న మైన విద్యను పెంపొందించ డంలో గీతం యొక్క నిబద్ధతను చాటిచెప్పింది.

# మత్స్యకారులకు ఉపాధి కోసం చేప పిల్లల పంపిణీ

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





లక్షెట్టిపేట లోకల్ గైడ్ నవంబర్ 4,:మత్స్యకారుల సంక్షేమంలో భాగంగా వారికి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం గుల్లకోట ప్రాంతంలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు బ్యాక్ వాటర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్, మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025 - 26 సంవత్సరానికి గాను జిల్లాలో 223.93 లక్షల చేప పిల్లలు పెంచేందుకు ప్రతిపాదన సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 380 చెరువులు/రిజర్వాయర్లు ఉన్నాయని, వీటిలో 369 సీజనల్ చెరువులలో 115.65 లక్షల 35-40 మిల్లీమీటర్ల సైజు గల చేప పిల్లలు, 5 పెరినియల్, 6 రిజర్వాయర్లలో 108.28 లక్షల 80- 100 మిల్లీమీటర్ల సైజు గల చేప పిల్లలను వదలడం కొరకు నిర్ణయించడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గంలో 51.58 లక్షల ఉచిత చేప పిల్లలు పంపిణీ చేయడం జరుగుతుందని, 15 నుండి 20 రోజులలో కార్యక్రమాన్ని పూర్తిచేసే విధంగా రూట్ మ్యాప్ తయారుచేసి ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గుల్లకోట ప్రాంతంలో మంగళవారం రోజున 24 లక్షల 42 వేల చేప పిల్లలను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. చేపలపై ఆధారపడిన మత్స్య సొసైటీలు, మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు మొబైల్ చేపల విక్రయ వాహనాలను నడిపించేందుకు ప్రోత్సహించడం జరిగిందని తెలిపారు. ఫిబ్రవరి, మార్చి 2026 నాటికి చేప పిల్లలు వృద్ధి చెందుతాయని, దాదాపు 1 వేయి మంది చేపలు పట్టేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లాలో వినియోగంతో పాటు ఎగుమతి చేసేందుకు సరిపడా చేపల అభివృద్ధి జరుగుతుందని, ప్రణాళిక ప్రకారం సకాలంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం గుల్లకోటలో లక్ష్మీ ప్రసన్న గ్రామ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం వరి ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని తెలిపారు. జిల్లాలో 345 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్న రకం వడ్లకు గత సంవత్సరం మాదిరిగా మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి 20 టార్పాలిన్ కవర్లను అందించడం జరిగిందని, ఎవరైనా రానట్లయితే మార్కెటింగ్ అధికారుల సమన్వయంతో టార్పాలిన్ కవర్లను పొందాలని, అకాల వర్షాల నుండి ధాన్యం తడవకుండా కాపాడాలని తెలిపారు. ఒకవేళ ధాన్యం తడిసినట్లైతే వెంటనే తమకు సమాచారం అందించాలని, డ్రయ్యర్లు, క్లీనర్లు సరిపడా అందుబాటులో ఉన్నాయని, వాటిని వినియోగించి ధాన్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేసేందుకు పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టడం జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ మౌలిక వసతులు కల్పించడంతో పాటు ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, గోనె సంచులు, టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.మంచిర్యాల జిల్లా పౌర సంబంధాల అధికారిచే జారీ చేయడమైనది

# హత్య కేసు విచారణలో నిందితుడిని అదుపులోకి

### -తీసుకున్న..బాలానగర్ పోలీసులు



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసులో పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. క్రైమ్ నెంబర్ 581/2025, సెక్షన్ 103(1) బీఎన్ఎస్ కింద నమోదు చేసిన కేసులో సాంకేతిక ఆధారాలు, సాక్ష్యుల వివరాల ఆధారంగా విచారణ జరిపి నిందితుడు సిద్దాపురం అజయ్ (24), బాలానగర్ లో అదుపులోకి తీసుకున్నారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. 2025 నవంబర్ 3న సాయంత్రం సుమారు 4.30 గంటల సమయంలో బాలానగర్ గూడెం మీట్ ఎక్స్ రోడ్ వద్ద ఫుట్ ఓవర్‌బ్రిడ్జ్ సమీపంలో ఒక వ్యక్తి రక్తపు మడుగులో పడి ఉన్నాడని సమాచారం అందడంతో పోలీసులు అక్కడకు చేరుకుని దర్యాప్తు చేపట్టారు. మృతుడిని మొహమ్మద్ గఫూర్ (39), వృత్తి, చెఫ్, వట్టేపల్లి నివాసిగా గుర్తించారు. సంఘటన జరిగిన రోజు మృతుడు గఫూర్ తన స్నేహితుడితో కలిసి మద్యం సేవించి ఫుట్‌పాత్‌పై కూర్చున్న నిందితుడు అజయ్‌ను పక్కకు కూర్చోమని అడగడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఆ సమయంలో మృతుడు నిందితుడిని తన్నడంతో అజయ్ కోపంతో లేచి ముందుగా దెబ్బ కొట్టి, అనంతరం తన వద్ద ఉన్న పండు కోయే కత్తితో ఛాతీ, మెడ, భుజం భాగాలలో పొడిచి హత్య చేశాడు. అనంతరం నిందితుడు అక్కడి నుండి పారిపోయి కత్తిని దగ్గరలోని పొదలలో పడేశాడు. పోలీసులు స్వాధీనం చేసుకున్న స్టెయిన్‌లెస్ స్టీల్ కత్తి ఈ కేసు విజయవంతంగా చేధించి నందుకు మెడ్చల్ జోన్ డీసీపీ కోటి రెడ్డి, ఏసీపీ పి.నరేష్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ టి.నర్సింహ రాజు, ఎస్ఐ పి.సరితా రెడ్డి ఆధ్వర్యంలో పీసీలు అశోక్, శ్రీశైలమ్, ఇఫ్తేఖర్, ఎలియాస్, మధుసూదన్, జాకీర్, శ్రీనివాస్, నరేష్, హెూంగార్డులు మెరాజ్, రత్నయ్యల కృషిని ఉన్నతాధికారులు అభినందించారు.

# అజారుద్దీన్ తెలంగాణ మంత్రి వర్గంలో మంత్రిగా నియమించడం రాజ్యాంగ




లోకల్ గైడ్,: విరుద్ధమని ఇది భారత ఎన్నికల సంఘం విధానమైన ఫ్రీ అండ్ ఫెయిర్ ఎలక్షన్ స్ఫూర్తి విలువని రాష్ట్రీయ లోక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ కపిల్వాయి దిలీప్ కుమార్ ఆరోపించారు మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో సుమారు 1.2 లక్షల ముస్లిం ఓట్లను ప్రభావితం చేయడానికి ఉద్దేశించిన రాజకీయ చర్య అని ఆయన పేర్కొన్నారు అందువల్ల తెలంగాణ గవర్నర్ ని భారత ఎన్నికల కమిషన్ తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి మంత్రివర్గం లో అజరుద్దీన్ ను నియమించడం నియమించడాన్ని తప్పుపట్టామని ఆయన తెలిపారు ఈనెల 13వ తేదీ నుంచి కరీంనగర్ నుండి నిజాంబాద్ నిర్మల్ మంచిర్యాల జగిత్యాల జిల్లా నుండి సాగుతూ 15న ఆదిలాబాద్ ముగుస్తుందని సామాజిక చైతన్య రథయాత్ర ప్రారంభమై 17 తారీకు ముగుస్తుందని ఆయన తెలిపారు రాష్ట్రీయ లోకల్ జాతీయ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి కే ఇందిర మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గం లో జరిగిన భారీ రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు రాష్ట్రీయ లోకల్ తరపున ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు తెలంగాణలోని అన్ని రహదారులను డబుల్ లైన్ విస్తరించాలని అలాగే రోడ్డుపై నడుస్తున్న వేలాది వాహనాలు తక్షణమే తొలగించాలని తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు ప్రతి కుటుంబానికి 25 లక్షలు ప్రకటించి నష్టపరిహారం ఇవ్వాలని ఆమె కోరారు ఈ సమావేశంలో హైదరాబాద్ అధ్యక్షుడు బేగ్ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు బీరప్ప ప్రధాన కార్యదర్శిలు విశాల్ మల్లేష్ నరసింహ రావు సిద్ధం కుమార్ తదితరులు పాల్గొన్నారు



# తెల్లాపూర్ 7 కోట్ల 20 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### -చేసిన గూడెం మహిపాల్ రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరు నియోజకవర్గం అభివృద్ధి దిశగా మరో ముందడుగు వేస్తూ, తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఘనపూర్, కర్దనూరు, వెలిమల, తెల్లాపూర్ ప్రాంతాలలో సీసీ రోడ్లు, యుజిడీ (అండర్ గ్రౌండ్ డ్రెయినేజ్), ప్రహరీ గోడల నిర్మాణ పనులకు రూ. 7 కోట్ల 20 లక్షల అంచనా వ్యయంతో శంకుస్థాపన కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ..ప్రతి గ్రామం, ప్రతి మున్సిపల్ వార్డులో పునాదులు బలపడేలా సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నా మని తెలిపారు. మౌలిక వసతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే తమ లక్ష్యమని చెప్పారు. తెల్లాపూర్ పరిధిలో రోడ్లు, డ్రెయినేజీ, ప్రహరీ గోడలు వంటి అవసరమైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, సీనియర్ నాయకులు సోమి రెడ్డి, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కాశిరెడ్డి, కుమార్, చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# నవీన్ యాదవ్ గెలుపు కృషి చేయండి నటరాజన్



హైదరాబాద్ నవంబర్ 4: (లోకల్ గైడ్ ప్రతినిధి)మహిళా కాంగ్రెస్ పార్టీ మీటింగ్ మహమూద్ ఫంక్షన్ హాల్ యూసఫ్ గూడ ఏ ఐ సి సి తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌లికాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇంత పెద్ద ఎత్తున సమర్థిస్తున్న మహిళలందరికి చాలా ధన్యవాదాలు.తెలంగాణ లో ఎలాంటి ప్రభుత్వం కావాలో ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించి వారి అభిప్రాయం తెలియజేసారు.జూబ్లీహిల్స్ లో జరిగే ఎన్నికలు ప్రభుత్వాన్ని బోలోపేతం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నడిపిస్తుంది.తెలంగాణ లో అన్యాయం పెంచి పోషించిన పార్టీ ని ప్రజలు ఇప్పటికే బూస్థాపితం చేసారు.మరొక సారి అలాంటి వారి ఆటలు సాగకుండా మరొక సారి జూబ్లీహిల్స్ లో బుద్ధి చెప్పే సమయం వొచ్చింది.కాంగ్రెస్ ప్రభుత్వం కుల మతాలకు అతీతంగా ప్రజా శ్రేయస్సుకొరకు కృషి చేస్తుంది. ఇది జగమెరిగిన సత్యం.బడుగు బలహీన వర్గాలకు కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లోనే న్యాయం లభిస్తుంది.ప్రతీ మనిషి సమాన హక్కులతో జీవించాలని కోరుకునేది కాంగ్రెస్ పార్టీ ఒక్కటే.రాహుల్ గాంధీ బలం గా ఆకాంక్షిస్తారు.ప్రతీ వర్గం తల ఎత్తుకుని సంఘం లో నడవాలని బలమయిన ఐక్యత గల దేశం రూపు దిద్దుకుని ప్రతీ కుటుంబం సంతోషంగా ఉండాలి.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిమా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఏమి చేస్తుందా జగమెరిగిన సత్యం.రేషన్ ద్వారా సన్న బియ్యం ఇస్తుంది.ఇంతకు ముందు ప్రభుత్వాలు ఏవి కూడా తినడానికి పనికి వొచ్చే బియ్యాన్ని ఇవ్వలేదు అని అందరికి తెలుసు.బి ఆర్ ఎస్ ప్రభుత్వం తెలంగాణ వొచ్చాక ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం వొచ్చాకనే మహిళా సాధికారత సంఘలలో ప్రతీ మహిళను భాగస్వామ్యం అయ్యేలా కృషి చేస్తున్నాము.మహిళా సాధికారత కొరకు అనేక విధాలా కృషి చేస్తూ వారు ఆర్థికంగా నిలాదొక్కుకునే విధంగా లోన్స్ జారీ చేస్తున్నాము.గత ప్రభుత్వం అట్టడుగు వర్గాల ప్రజలను, మహిళలను విస్మరిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వొచ్చాక అందరికి రేషన్ కార్డులు మంజూరు చేసారు.జూబ్లీహిల్స్ మహిళలకు అందరికి ఇప్పటికే సంపూర్ణంగా రేషన్ కార్డులు మంజూరు అయ్యాయి.జూబ్లీహిల్స్ లో 11 వ తేదీన జరగబోయే ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి ఓటు వేసి గెలిపించండి.మీకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుంది.సికింద్రాబాద్ కాంగ్రెస్ కంటెస్టెడ్ ఎమ్ ఎల్ ఏ గద్దర్ వెన్నెలపాలకుర్తి ఎమ్ ఎల్ ఏ యాషేశ్విని రెడ్డికాంగ్రెస్ పార్టీ కి ఎందుకు ఓటు వేయాలని అడిగితే వారికి చెప్పండి.నెలకు బీద కుటుంబాలకు భారంగా ఉన్న 200 యూనిట్ ల కరెంటు బిల్లు లు కాంగ్రెస్ పార్టీ మాఫీ చేసింది.ఇప్పుడు ఇచ్చే రేషన్ బియ్యం తినడానికి



యోగ్యత కలిగి ఉన్నాయి అని చెప్పండి.కేవలం అధికారం కొరకు పాకులాడే కొంతమంది మందికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసే మంచి చూసి కడుపు మంటగా ఉంది.మహిళలకు మంచి చేయడం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ముందు ఉంటుంది.అబద్ధాలు, దొంగ మాటలు చెప్పడం లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అందె వేసిన చేయి.జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్ ఎల్ ఏ గా పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ కి ఓటు వేసి గెలిపించండి.నవీన్ యాదవ్ గురించి జూబ్లీహిల్స్ లో ఎవరిని అడిగిన చెబుతారు.స్థానికుడు, ఎప్పుడు అందుబాటులో ఉండి నియోజకవర్గం అభివృద్ధికి పాటు పడే వారు ఉంటే ప్రజలకు మంచి జరుగుతుంది. ఇది ప్రజలు గుర్తించాలి. ఈ కార్యక్రమంలో అంజన్ కుమార్ మాజీ ఎంపీ హనుమంతరావు, పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యేయాషేస్విని రెడ్డి రెడ్డితోపాటు మహిళా కాంగ్రెస్ నేతలు ఎమ్మెల్సీలు చైర్మన్లు కార్పొరేటర్లు పాల్గొన్నారు

# మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించిన -భారాస సీనియర్ నాయకులు..మిద్దెల మల్లారెడ్డి



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుని శేరిలింగంపల్లి భారాస సీనియర్ నాయకులు, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఉపాధ్యక్షులు మిద్దెల మల్లారెడ్డి పరామర్శించారు. కోకాపేట్‌లోని క్రిన్స్ విల్లాలో హరీష్ రావు నివాసంలో కలిసి ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు.ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన హరీష్ రావు తండ్రి తన్నీరు సత్య నారాయణ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సత్యనారాయణ రావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించి, సంతాపం తెలిపారు.

# నవీన్ యాదవ్ ను గెలిపించండి మంత్రి మహమ్మద్ అజరుద్దీన్




హైదరాబాద్ నవంబర్ 4 :(లోకల్ గైడ్ ప్రతినిధి)రోజు జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ హస్తం గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారంలో లితెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు అజారుద్దీన్ (భారత క్రికెట్ మాజీ కెప్టెన్ )తో కలిసి పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ హెచ్ ఎఫ్ నగర్ ఫేస్ 1,ఫేస్ 2లో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ ప్రచారంలో ఇంచార్జి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు,చైరన్లు కార్పొరేటర్లు పాల్గొన్నారు

లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
తెలంగాణ

బుధవారం -05-నవంబర్,- 2025

## మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించిన -భారాస సీనియర్ నాయకులు..మిద్దెల మల్లారెడ్డి



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుని శేరిలింగంపల్లి భారాస సీనియర్ నాయకులు, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఉపాధ్యక్షులు మిద్దెల మల్లారెడ్డి పరామర్శించారు. కోకాపేట్‌లోని క్రిన్స్ విల్లాలో హరీష్ రావు నివాసంలో కలిసి ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన హరీష్ రావు తండ్రి తన్నీరు సత్య నారాయణ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సత్యనారాయణ రావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించి, సంతాపం తెలిపారు.

## నవీన్ యాదవ్ ను గెలిపించండి మంత్రి మహమ్మద్ అజరుద్దీన్





హైదరాబాద్ నవంబర్ 4 :(లోకల్ గైడ్ ప్రతినిధి)ఈరోజు జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ హస్తం గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారంలో లితెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు అజారుద్దీన్ (భారత క్రికెట్ మాజీ కెప్టెన్ )తో కలిసి పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ హెచ్ ఎఫ్ నగర్ ఫేస్ 1,ఫేస్ 2లో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ ప్రచారంలో ఇంచార్జి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు,చైరన్లు కార్పొరేటర్లు పాల్గొన్నారు

## మూసి వేసిన రోడ్డును తెరవాలంటూ గ్రామస్తుల డిమాండ్

-ఆక్రమణలు తొలగించి,

చర్యలు తీసుకోవాలి..గుండె గణేష్ ముదిరాజ్




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): మియాపూర్ ట్రాఫిక్ రద్దీని తగ్గించి అంతర్గత రోడ్లను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో అధికారులు కృషి చేస్తున్న వేళ, ఇప్పటికే ఉన్న రోడ్లను ఆక్రమించి మూసివేస్తే ప్రజల ప్రయాణానికి తీవ్ర అంతరాయం కలుగుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ డివిజన్‌లోని దీప్తిశ్రీ నగర్ నుండి మక్త మహబూబ్‌పేట్ వరకు వేసిన సీసీ రోడ్డును, మక్త ప్రభుత్వ పాఠశాల వద్ద ఓ వ్యక్తి ఆక్రమించి అడ్డుగా రేకులు పెట్టి రోడ్డును మూసివేశాడు. గతంలో కూడా ఇలాంటి ఘటన జరగడంతో గ్రామస్థులు అధికారులకూ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవికుమార్ యాదవ్ కీ ఫిర్యాదు చేయగా, ఆయన ఒత్తిడితో అధికారులు రోడ్డును తిరిగి తెరిచారు. కొద్ది కాలం పాటు వాహనదారులు రాకపోకలు సాగించినా, తాజాగా అదే వ్యక్తి ఈ స్థలం నాది అంటూ మళ్లీ రోడ్డును మూసివేశాడు. దీంతో మక్త గ్రామం, రెడ్డి కాలనీ, బీకే ఎన్ క్లేవ్ ప్రాంతాల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. చందానగర్ లింగంపల్లి వైపు వెళ్లాలంటే మియాపూర్ ద్వారా చుట్టు తిరిగి వెళ్లాల్సి రావడం వల్ల సమయ, ఇంధన నష్టం జరుగుతోందని వారు వాపోయారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ..మూసివేసిన రోడ్డును వెంటనే తెరవాలి, ఆక్రమణలను తొలగించాలి, అధికారులు చర్యలు తీసుకోవాలి అని కోరారు. సదరు వ్యక్తి పక్కకు తప్పుకోకపోతే, జీహెచ్ఎంసీ తో పాటు హైడ్రా అధికారుల దృష్టికి తీసుకెళ్తాం అని హెచ్చరించారు. ప్రజల ప్రయాణానికి అంతరాయం కలిగిస్తున్న ఈ రోడ్డును తక్షణమే తెరవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుండె గణేష్ ముదిరాజ్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్సో కేసులో ఒకరికి 20 సంవత్సరాల కారాగార శిక్ష.




నిర్మల్ : లోకల్ గైడ్ :తొమ్మిదేళ్ల చిన్నారిపై అసభ్యకరంగా ప్రవర్తించి అత్యాచార యత్నంకు పాల్పడిన నిందితుడిని మంగళవారం %-% ఫోక్సో ప్రత్యేక న్యాయస్థానంలో గౌరవ న్యాయమూర్తి శ్రీవాణి 20 సంవత్సరాల కారాగార శిక్ష 5వేల జరిమానా విధించారు. కడెం మండలం చిన్న క్యాంపు కన్నాపూర్ గ్రామానికి చెందిన గట్టు గంగారం అనే వ్యక్తి, 2020 సంవత్సరంలో అదే గ్రామానికి చెందిన 09 ఏళ్ల చిన్నారిపై అసభ్యకరంగా ప్రవర్తించి అత్యాచార యత్నంకు పాల్పడ్డాడు. ఈ ఘోర ఘటనపై కడెం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కేసు విచారణ సందర్భంగా సంబంధిత సాక్ష్యాలు, ఆధారాలను పరిశీలించిన తరువాత, మంగళవారం నిర్మల్ జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు ఫోక్సో ప్రత్యేక న్యాయస్థానంలో గౌరవ న్యాయమూర్తి శ్రీవాణి , నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్ష విధించడంతో పాటు రూ.5,000/- జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్పీ డా: జి.జానకి షర్మిల మాట్లాడుతూసమాజంలో నేరం చేసిన వారు ఎవరూ కూడా శిక్ష నుండి తప్పించుకోలేరని ఎస్పీ తెలిపారు నిర్మల్ పోలీసులు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి ఖచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పోలీసు శాఖ ప్రజల భద్రతకు కట్టుబడి, నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటూ, న్యాయస్థానాల ద్వారా శిక్షలు పడటానికి తగిన సాక్షులను న్యాయస్థానాలలో ప్రవేశపెట్టటానికి నిర్మల్ పోలీసులు కృషి చేస్తున్నారు.. నిందితుడి శిక్ష పడడంలో కృషిచేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. వినోద్ రావు విచారణ అధికారులు ఉపేందర్ రెడ్డి, రాజ్ కుమార్, డ్యూటీ ఆఫీసర్స్ ఎస్ ఐ - డల్లు సింగ్, ప్రభాకర్ హెచ్ సి ని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## షేక్ పేట డివిజన్లో ఇంటింటా ప్రచారం



హైదరాబాద్ నవంబర్ 4 : (లోకల్ గైడ్ ప్రతినిధి)జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేట్ డివిజన్ పరిధిలోని వినాయకనగర్, హరిజన బస్తీ, శివాజీ నగర్, సిద్ధి వినాయకనగర్, బాలాజీ నగర్ ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం మంగళవారం నాడు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ రాజ్యసభ సభ్యుడు వి. హెచ్. హనుమంతరావు , జనగాం మాజీ ఎమ్మెల్యే జనగాం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి , టీపీసీసీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు , తెలంగాణ మత్స్యకార సంఘం చైర్మన్-మెట్టు సాయికుమార్ . జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ , కార్వాన్ నియోజకవర్గ మహిళా ప్రెసిడెంట్ మాధవి .. అలాగే స్థానిక నాయకులు సత్యన్న , లడ్డు , జ్యోతి తదితరులు పాల్గొన్నారు..కాంగ్రెస్ నాయకులు ప్రజలతో నేరుగా మాట్లాడుతూ.. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుతోందని పేర్కొంటూ ప్రతి వ్యక్తికి నెలకు 6 కిలోల సన్న బియ్యం ఉచితంగా మరియు ?500కే ఎల్పీజి సిలిండర్ 200 యూనిట్ల ఉచిత విద్యుత్.. ఫ్రీ బస్సు సౌకర్యం ను అందజేస్తున్నామని అన్నారు..జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధిస్తారని ప్రచారంలో పాల్గొన్న నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు..అలాగే ప్రతి మహిళ ఈ ప్రజాస్వామ్యం మార్పులో భాగస్వామి కావాలి.. జూబ్లీహిల్స్ విజయన్ని మహిళలు ప్రభుత్వంపై ఉంచిన విశ్వాసానికి ప్రతిబింబంగా నిలవాలి అని అన్నారు.

# పంటల నష్టం వివరాలను త్వరగా నమోదు చేయండి

దెబ్బతిన్న రోడ్లకు వెంటనే

మరమ్మతులు చేపట్టాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్): ధర్మసాగర్ మండలం దేవునూరు, ముప్పారం గ్రామాలలో భారీ వర్షాలతో దెబ్బతిన్న పంటలు, రోడ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్,హనుమకొండ జిల్లా లోని భారీ వర్షాలతో దెబ్బతిన్న వరి, పత్తి, మొక్కజొన్న, ఇతర పంటలకు పరిహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించే వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు త్వరగా నమోదు చేసి నివేదికను అందజేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవునూరు, ముప్పారం గ్రామాలలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలు, రోడ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. దెబ్బతిన్న రోడ్లను పరిశీలించి పంచాయతీరాజ్ శాఖ అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. ధర్మసాగర్ దేవునూరు ప్రధాన రహదారితో పాటు అంతర్గత రోడ్లు, వంతెన, వరి పంటలు దెబ్బతినగా కలెక్టర్ నడుచుకుంటూ వెళ్లి అధికారులు, స్థానికులతో కలిసి పరిశీలించారు. రోడ్ల మరమ్మతు పనుల గురించి పంచాయతీరాజ్ శాఖ అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. గ్రామంలో పంట నష్టం, రోడ్ల నష్టం పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ సుమారుగా అర కిలోమీటరు మేర నడుచుకుంటూ వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అదేవిధంగా గ్రామంలో వేసిన వరి, పత్తి, మొక్కజొన్న పంటలకు ఎంత మేరకు నష్టం జరిగిందని వివరాలను వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పలువురు రైతులకు చెందిన పంట పొలాలు నీట మునిగి దెబ్బతిన్న వరి పంటను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించి జరిగిన పంటల నష్టం గురించిన వివరాలను స్థానిక రైతులను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ శాఖ రూపొందించిన యాప్ లో దెబ్బతిన్న పంటల వివరాల నమోదు చేస్తున్న సమాచారాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాలతో దెబ్బతిన్న పంటల వివరాలను సర్వే నంబర్లు, రైతుల వారీగా వివరాలను నమోదు చేయాలన్నారు. వరదలతో పంటలు నష్టపోయిన రైతులకు పరిహారానికి నివేదిక అందించాల్సి ఉండగా వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టం అంచనా వివరాలను త్వరగా అందజేయాలన్నారు. అక్కడినుండి ముప్పారం గ్రామానికి చేరుకొని గ్రామంలో దెబ్బతిన్న పంటలు, రోడ్లను పరిశీలించారు. గ్రామంలో తీవ్రమైన వరద ధాటికి రోడ్లు బాగా దెబ్బతినగా కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో దెబ్బతిన్న పంటల వివరాలను అధికారులు కలెక్టర్ కు వివరించారు. వరదలతో పశు సంపదకు జరిగిన నష్టం గురించిన వివరాలను కలెక్టర్ కు తెలియజేశారు. వరద తాకిడికి సుమారు 450 క్వింటాళ్ల వరి ధాన్యం కొట్టుకుపోయిన వివరాలను తెలియజేశారు. స్థానిక రైతులతో కలెక్టర్ మాట్లాడి వరి, పత్తి, మొక్కజొన్న, ఇతర పంటలకు జరిగిన నష్టం గురించి తెలుసుకున్నారు. స్థానిక చెరువు నుండి వచ్చిన వరద నీటితో దెబ్బతిన్న రోడ్లను, పంట నష్టాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాలతో దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులు వెంటనే ప్రారంభించాలని , అందుకు సంబంధించిన ప్రతిపాదిత అంచనాల నివేదికను అందజేయాలని పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ధర్మసాగర్ రిజర్వాయర్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రిజర్వాయర్ కు ఎంత ఇన్ ఫ్లో వస్తుందని , రిజర్వాయర్ కెపాసిటీ, అవుట్ ఫ్లో గురించి నీటిపారుదల శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గత నెల 29వ తేదీన రిజర్వాయర్ లో ఉన్న నీటి సామర్థ్యం, ఇతర వివరాలను కలెక్టర్ కు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ ఈఈ ఆత్మారామ్, డిఈ శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఈఈ మంగీలాల్, ధర్మసాగర్ తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, ఏవో రాజేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలి - జిల్లా ఉపాధి కల్పన అధికారి ప్రియాంక.



గట్టు, లోకల్ గైడ్ :ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు తాము అనుకున్న రంగాల్లో రాణించేందుకు ఉన్నత లక్ష్యాలతో చదువుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ప్రియాంక పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ ఆదేశాల మేరకు మంగళవారం గట్టు మండలం మాచర్ల, ఇందువాసి గ్రామాల్లోని జడ్పీహెచ్ఎస్ తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు ఆయా పాఠశాలల్లో ప్రత్యేక ప్రేరణాత్మక తరగతుల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు తరగతులకు హాజరై ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని అర్థం చేసుకోవాలన్నారు. ప్రతి పాఠాన్ని కేవలం ఒక సబ్జెక్టుగా చూడకుండా తమ భవిష్యత్తును మార్చే గొప్ప అవకాశంగా భావించాలని సూచించారు. ఉపాధ్యాయులు రేపు చెప్పబోయే పాఠాన్ని ఒకరోజు ముందుగానే విద్యార్థులు ఇంటి వద్ద చదువుకుని వస్తే ఆ పాఠంపై విద్యార్థులకు శ్రద్ధ పెరిగి సులభంగా అర్థమవుతుందన్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను వినకుండా ఇతర విషయాలు ఆలోచిస్తే ఏకాగ్రత కోల్పోవాల్సి వస్తుందన్నారు. క్రమశిక్షణ అలవర్చుకొని, సమయపాలన పాటిస్తూ, ఉపాధ్యాయులు ఇచ్చిన హోంవర్క్ ను ఎప్పటికప్పుడు పూర్తి చేసుకోవాలన్నారు. చదువులో చురుగ్గా రాణించాలంటే శారీరకంగా, మానసికంగా ఉల్లాసంగా ఉండేందుకు వ్యాయామం చేసేందుకు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు కొంత సమయం కేటాయించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## జన సందేశ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కళ్ళ అద్దాల పంపిణీ




మంచాల, ( లోకల్ గైడ్): మంచాల మండలం లోయపల్లిలో మానవ సేవే మాధవ సేవ అనే మహత్తర భావంతో జన సందేశ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కళ్ళ అద్దాల పంపిణీ చేశారు. ఈ ఫౌండేషన్ ద్వారా అనేక మంది కంటి సమస్యలతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థులకు కొత్త వెలుగు ప్రసాదిస్తున్నారు. దూరదృష్టి,సమీపదృష్టి వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారికి నిపుణులైన కంటి వైద్యులు పరీక్షలు నిర్వహించి,తగిన అద్దాలు ఉచితంగా అందజేశారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఫౌండేషన్ చూపిన నిస్వార్థ సేవ సమాజంలో చైతన్యాన్ని తమ వంతు నింపుతోంది. ఈ కార్యక్రమం విద్యార్థులలో ఆరోగ్యమే మహాభాగ్యం అనే స్ఫూర్తిని నింపింది. ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగును ప్రసారించే కళ్ళ సంరక్షణలో జన సందేశ్ ఫౌండేషన్ ఒక మార్గదర్శక సంస్థగా నిలుస్తోంది. ఈ కార్యక్రమంలో జన సందేశ్ ఫౌండేషన్ చైర్మన్ గోగిరెడ్డి లచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి దాన్నే భాషయ్య,డాక్టర్ మధుసూదనా రెడ్డి, బిజెపి ప్రధాన కార్యదర్శి కారింగు రాజు, బీజేవైఎం మాజీ మండల అధ్యక్షులు బండి రాజు,మాజీ వార్డ్ మెంబర్ పోలగోని రామచంద్రయ్య,ఆర్గనైజర్ అశ్వల బాలరాజు,కన్వీనర్ మోర శ్రీశైలం,మాజీ బూత్ అధ్యక్షులు సుంకర మహేష్, భాను, చెరుకు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా జిల్లాలో ఉన్న దేవాలయాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు

జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల,



నిర్మల్ : లోకల్ గైడ్ :జిల్లా వ్యాప్తంగా కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు విచ్చేసే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని, పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తెలిపారు.ప్రధానంగా బాసర సరస్వతి దేవి ఆలయం,తానూర్ లోని విఠలేశ్వర స్వామి ఆలయం,కదిలి పాపహరేశ్వర ఆలయం,నిర్మల్ పట్టణంలోని నాగరేశ్వర స్వామి ఆలయం, దేవర కోట దేవస్థానం, వెంకటాపూర్ లోని మహాదేవ ఆలయం, శివకోటి మందిరాలు వంటి ప్రధాన దేవాలయాలలో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని ఎస్పీ తెలిపారుప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి సందర్భంగా ఈ ఆలయాలకు వెయ్యికి పైగా భక్తులు విచ్చేస్తారని, అందువల్ల పోలీస్ శాఖ ముందస్తు చర్యలు తీసుకొని పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.భక్తుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, పార్కింగ్ సదుపాయాలు, మహిళల భద్రతకు ప్రత్యేక సిబ్బంది, సీసీ కెమెరా పర్యవేక్షణ, పెట్రోలింగ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు

## మూసి వేసిన రోడ్డును తెరవాలి

- ఆక్రమణలు తొలిగించాలి

- అధికారులు పట్టించుకోవాలి - గ్రామస్తులు



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:మియాపూర్ ట్రాఫిక్ రద్దీని తగ్గించి, అంతర్గత రోడ్లను అభివృద్ధి చేస్తున్న అధికారులు ఉన్న రోడ్డును ఆక్రమించి మూసి వేస్తే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కావడం లేదు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గల మియాపూర్ డివిజన్ లోని దీప్తిశ్రీ నగర్ నుండి మక్త మహబూబ్ పేట్ కు వేసిన సీసీ రోడ్డు ను మక్త ప్రభుత్వ పాఠశాల వద్ద ఓ వ్యక్తి అడ్డుకుని రోడ్డును మూసి వేసి అడ్డుగా రేకులు అద్దం పెట్టాడు. గతంలో కూడా ఇలాగే చేస్తే గ్రామస్తులు ఇటు అధికారులకు, అటు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సబ్యులు రవికుమార్ యాదవ్ కు పిర్యాదు చేయగా రవికుమార్ యాదవ్ అధికారులపై ఒత్తిడి తేవడం తో మూసి వేసిన రోడ్డు ను తిరిగి తెరిచారు. కొన్నాళ్ళు వాహన దారులు రాకపోకలు సాగించారు. కానీ అది ఎంతో కాలం లేకుండానే సదరు వ్యక్తి ఈ స్థలం నాది అంటూ మళ్ళీ మూసి వేసి రోడ్డుకు అడ్డంగా రేకులు పాతాడు. దీంతో రాకపోకలు ఆగిపోయాయి. మక్తా గ్రామస్థులు, రెడ్డి కాలని, బీకే ఎన్ క్లేవ్ కాలనీల నుండి చందానగర్, లింగంపల్లి వైపు కు రావాలంటే మియాపూర్ నుండి చుట్టు తిరిగి రావాల్సి ఉందని, దీంతో సమయాభావం ఏర్పడుతుందని వాహన దారులు వాపోతున్నారు. మూసి వేసిన రోడ్డును తెరిచి గ్రామస్తులతో పాటు చుట్టూ పక్కల కాలనీ ప్రజల కష్టాలు తీర్చాలని వారు కోరుతున్నారు. హైడ్రా కు పిర్యాదు చేస్తాం - గ్రామస్తులు ఆక్రమించిన వ్యక్తి పక్కకు తప్పుకోకపోతే తాము జి హెచ్ ఎం సి, అధికారులతో పాటు హైడ్రా అధికారుల దృష్టి కి తీసుకెళ్తామని గ్రామస్తులు హెచ్చరించారు. అడ్డుగా పెట్టిన రేకులను తక్షణమే తొలగించాలని కోరారు.



## ఆర్టీసీ పుణ్యక్షేత్రాల దర్శనం ను సద్వినియోగం చేసుకోవాలి

-ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): తక్కువ ఖర్చుతో యాత్రికులు పుణ్యక్షేత్రాలు దర్శించు కునేందుకు ఆర్టీసీ కల్పించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ డాక్టర్ చిన్న మైల్ అంజిరెడ్డి తెలిపారు. ఇవాళ రామచంద్ర పురంలోని ఆయన స్వగృహంలో ఆర్టీసీ హెచ్ సీయూ డిపో మేనేజర్ శ్రీనాథ్ గౌడ్, ఎండీ ఇసాక్, పఠాన్ చేరు మేనేజర్ ఎండీ అక్బర్ తో పాటు పలువురు ఆర్టీసీ అధికారులు ఎమ్మెల్సీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రయాణికులకు అందించే యాత్రల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ..ప్రైవేట్ వాహనాలతో పోలిస్తే తక్కువ ఛార్జీతో సురక్షితంగా భక్తులు పుణ్యక్షేత్రాలను సందర్శించే లా ఆర్టీసీ చర్యలు తీసు కోవడం పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు. టూర్స్ ప్యాకేజీల మీద పెద్ద ఎత్తున్న ప్రచారం చేయాలన్నారు. ప్రయాణికు ల సౌకర్యార్థం 'పుణ్యక్షేత్రాల దర్శనం' పేరిట ప్యాకేజీని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీ ఎస్ఆర్టీసీ) మొదలు పెట్టిందన్నారు. ప్రైవేట్ బస్సులు, టూర్ ఆపరేటర్లతో పోల్చితే ఆర్టీసీ పుణ్యక్షేత్రాల దర్శనం ప్యాకేజీ ధరలు తక్కువగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కళలు మన వారసత్వ సంపద వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిదీ

సంస్కార భారతి తెలంగాణ

రాష్ట్ర ఉపాధ్యక్షులు ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యులు శ్రీ టీ. వీ. రంగయ్య



( లోకల్ గైడ్ షాద్ నగర్ )రెండు రోజుల పాటు మహబూబ్నగర్ టౌన్ హాల్ లో మిత్ర కళా నాట్య మండలి వారిఆధ్వర్యంలో నాటికలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ,రెండవ రోజు కార్యక్రమాలలో ప్రేక్షకుల్నిమంత్ర ముగ్దుల్ని చేసిన మాకూ స్వాతంత్ర్యం కావాలి షాద్ నగర్. బాలల నాటక సాంప్రదాయ కళలైన సంగీత సాహిత్యం నృత్యం నాటకం మొదలగునవి మన జాతి సంపదని మన ఆస్తులను అంతస్థులను మన పిల్లలకు వారసత్వంగా ఎలా అందిస్తామో అలాగే మన కళలను సాంప్రదాయాలను వారసత్వంగా అందించాలని. సంస్కార భారతి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు సెంట్రల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డ్ సభ్యులు టీ. వీ. రంగయ్య అన్నారు.శ్రీ మిత్ర కళా నాట్యమండలి మహబూబ్ నగర్ వారు మునిసిపల్ టౌన్ హాల్ లో ఈనెల 2,3 వ తేదీ లలో నిర్వహించిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి నాటక, సంగీత నృత్య ఉత్సవాలకు విశిష్ట అతిథిగా పాల్గొని పైవిధంగా సూచించారుఅలాగే సంస్కార. భారతి షాద్ నగర్ చిన్నారులు టీ. వీ. రంగయ్య రచన దర్శకత్వం లో ప్రదర్శించిన మాకూ స్వాతంత్ర్యం కావాలి బాలల నాటిక ప్రేక్షకులను మంత్ర ముగ్దుల్ని. చేసింది చిన్నారులు ప్రతి పాత్రను అద్భుతంగా పోషించి ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్నారు.ఇందులో పి. వర్షిణి, వేదశ్రీ, యస్విత యోషిత సింధు, బిందు వైష్ణవి,కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు చిన్నారులకు అభినందనలలు చెలియజేశారు.చిన్నారులు శివ మాస్టర్ ఆధ్వర్యంలో ప్రదర్శించిన కూచిపూడి జానపద నృత్యాలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో పెద్దలు బాడ్మి శివ కుమార్ తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ చంద్ర మౌళి మాజీ ఎం. ఆర్. ఓ జగపతి రావు మాజీ జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శ్రీ మిత్ర కళా నాట్యమండలి ప్రధాన కార్యదర్శి శ్రీ నారాయణ మాజీ ఎం. పిడి. ఓ. శ్రీ ప్రభాకర్ చారి విశ్రాంత ఫారెస్ట్ ఆఫీసర్ కళాకారులుజిమిగతా పెద్దలు పాల్గొన్నారు

## కొందుర్గు జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో కరాటే శిక్షణ ప్రారంభించిన హెచ్ఎం గోపీనాథ్

కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న

సమగ్ర శిక్ష పీఎంశ్రీ జెండర్ ఏక్విటీ సేఫ్ డిఫెన్సె ప్రోగ్రాము




( లోకల్ గైడ్ షాద్ నగర్ )రంగారెడ్డి జిల్లా కొందుర్గు హై స్కూల్లో బాలికలకు కరాటే శిక్షణ తరగతులను స్కూల్ హెడ్మాస్టర్ గోపీనాథ్ ప్రారంభించారు. అనంతరం స్కూల్ హెడ్మాస్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ.... ఈరోజుల్లో అమ్మాయిలపై జరుగుతున్నటువంటి అగైత్యాలను గుర్తుపెట్టుకుని బాలికలకు మార్షల్ ఆర్ట్స్ లాంటి



యుద్ధ కలలు నేర్పించడం చాలా అవసరము అని అంటూ ఈ యొక్క కరాటే నేర్పడం వలన అమ్మాయిలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తుంది. అలాగే దృఢంగా ఉంటారు చదువుపై చక్కటి శ్రద్ధతో చదువుకుంటారని అలాగే ఆర్ఎస్ కరాటే మాస్టర్ మా అమ్మాయిలకు చక్కగా నేర్పి అన్ని విషయాలలో ముందుకు తీసుకెళ్లాలని హెడ్మాస్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎండి నాజర్ ఆలీ,ఇంచార్జ్ వీరేశం మరియు ఫిజికల్ డైరెక్టర్ బాలాజీ కరాటే మాస్టర్ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

తెలంగాణ వ్యవసాయ

కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్




( లోకల్ గైడ్ షాద్ నగర్ ) గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు షాద్నగర్ డివిజన్ కన్వీనర్ శ్రీను నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గత రెండు రోజుల నుంచి జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర శిక్షణా తరగతులో ఆయన రంగారెడ్డి జిల్లా రిపోర్టును ప్రవేశ పెడుతూ మాట్లాడారు భూమిలేని నిరుపేద వ్యవసాయ కార్మికులకు 12 వేల రూపాయలను పూర్తిస్థాయిలో ఇవ్వాలని మహిళలకు నెలకు 2500 ఇవ్వాలని మరియు వృద్ధాప్య పెన్షన్లు 2000 నుంచి 4000 పెంచాలని గ్రామాలలో ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలం ఇచ్చి ఇంద్రమ్మ ఇల్లు కట్టివాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పై ఐక్య పోరాటాలు నిర్వహించి ప్రజాసమస్యలు పరిష్కరించే విధంగా పోరాడుతామని అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై తమ సంఘంలో నిరంతర పోరాటాలు నిర్వహించాలని రాష్ట్ర కమిటీ తెలిపారు

## పఠాన్ చేరులో పోలీస్ సిబ్బందికి ఘనంగా సన్మానించిన

-బీజేపీ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి చారి




పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పోలీస్ శాఖలో 30 సంవత్సరాలు సేవ పూర్తి చేసుకున్న సందర్భంగా పఠాన్ చేరులో ఘనంగా సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సంగారెడ్డి సిఐ రమేష్, ఆదిలాబాద్ ఏఎస్ఐ భూమన్న, జగిత్యాల రాయికల్ హెడ్ కానిస్టేబుల్ అర్జున్, హైదరాబాద్ ఇంటెలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ గోపాల్, కర్నూల్ ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ బషీర్, వరంగల్ ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, సిద్ధిపేట్ హెడ్ కానిస్టేబుల్ రవి రాజు, నిజామాబాద్ హెడ్ క్వార్టర్స్ హెడ్ కానిస్టేబుల్ యాదగిరి, కామారెడ్డి ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ జీవన్, సంతోష్, ఆంధ్రప్రదేశ్ హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, నిజామాబాద్ ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ దేవదాస్, ధర్మ గౌడ్ డిచ్ పల్లి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ చైర్మన్ కంజర్ల కృష్ణమూర్తి పోలీస్ మిత్రులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ సన్మానం చేశారు. గత మూడు దశాబ్దాలుగా ప్రజాసేవలో విశేష కృషి చేసినందుకు వారికి ప్రశంసలు అందజేశారు. వారు తమ సేవలో మరెన్నో ఉన్నత స్థాయిలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అఫ్జల్, సాయి వెంకట హర్ష, సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

## సోమాజిగూడ డివిజన్ నుండి అధిక మెజారిటీ సాధించడమే లక్ష్యం

**ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**గులాబీమయం కానున్న సోమాజిగూడ డివిజన్**

**నేడే కేటీఆర్ రోడ్ షో మరియు కార్నర్ మీటింగ్**

**ఏర్పాట్లను పర్యవేక్షించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**



( పయనించే సూర్యుడు నవంబర్ 4 షాద్నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ నరేందర్ నాయక్ ) ఈరోజు జూబ్లీహిల్స్ పరిధిలోని సోమాజిగూడ డివిజన్ లోని ఎల్లారెడ్డి గూడలో కేటీఆర్ రోడ్ షో మరియు కార్నర్



మీటింగ్ జరగనున్న సందర్భంగా ఏర్పాట్లను పర్యవేక్షించారు మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గారి గెలుపు కొరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి ర్యాలీని మరియు కార్నర్ మీటింగ్ ను విజయవంతం చేసి సోమాజిగూడ డివిజన్ నుండి అధిక మెజార్టీ సాధిస్తామని దీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మహేష్ యాదవ్,డివిజన్ నాయకులు అప్పు ఖాన్,భూత్ ఇన్చార్జిలు,షాద్ నగర్ బీఆర్ఎస్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి శేఖర్ పంతులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం.




పాలకుర్తి (లోకల్ గైడ్)పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా వచ్చే భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా బందోబస్తు ఏర్పాట్ల గురించి మరియు అఖండ జ్యోతి వెలిగించడం గూర్చి, పాలకుర్తి సీఐ జానకిరామ్ రెడ్డి, సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ను మరియు అఖండ జ్యోతి వెలిగించే ప్రదేశాన్ని సిబ్బందితో కలిసి పరిశీలించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఎస్సై యాకూబ్ హుస్సేన్ లింగారెడ్డి లకు, మరియు కార్తీక పౌర్ణమి సందర్భంగా ఉదయం నుంచి వచ్చే భక్తుల కోసం దర్శనానికి తగిన ఏర్పాట్లు చేయాలని దేవస్థాన సిబ్బందికి సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సోమిరెడ్డి కానిస్టేబుల్ వెంకటరమణ, యాకయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచార కార్యక్రమాలను సమీక్షించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పాలకుర్తి (లోకల్ గైడ్)జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో బోరబండ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాలను సమీక్షి స్తూ, అక్కడి స్థానిక నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి సమన్వయం చేస్తూ, ప్రతి గల్లీ, ప్రతి బూత్ స్థాయిలో పార్టీ బలాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక దిశానిర్దేశం చేస్తున్న పాలకుర్తి శాసనసభ్యురాలు మరియు బోరబండ డివిజన్ ఇంచార్జ్ యశస్విని రెడ్డి చురుకైన పాత్ర పోషిస్తున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకమైనవి. ప్రతి కార్యకర్త ఇళ్లకు వెళ్లి పార్టీ అభ్యర్థి ఆలోచనలు, ప్రభుత్వ పథకాలు, ప్రజల అభివృద్ధికి కాంగ్రెస్ తీసుకుంటున్న సంకల్పం గురించి వివరించాలి అని సూచించారు. పార్టీ పట్ల విశ్వాసం కలిగిన ప్రతి ఒక్కరు ప్రజల్లోకి వెళ్లి, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రజా హిత కార్యక్రమాలు గృహలక్ష్మి, చెరువుల పునరుద్ధరణ, రైతులకు ఉచిత విద్యుత్, వంటి పథకాలను వివరిస్తూ, ప్రజల మద్దతు సంపాదించాలని వారు కోరారు.యశస్విని రెడ్డి స్థానిక మహిళా నాయకులు, యువత మరియు సీనియర్ కార్యకర్తలతో భేటీ అయి, వారితో సవివరంగా చర్చించి, ప్రతి బూత్ స్థాయిలో బృందాలను ఏర్పాటు చేసి సమష్టిగా ప్రచారం నిర్వహించాలనే ప్రణాళికను రూపొందించారు.ఎమ్మెల్యే పర్యటనలో కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా కార్యకర్తలు, యువ కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు.ప్రముఖ ప్రాంతాల్లో ప్రజలతో మాట్లాడుతూ, యశస్విని రెడ్డి ప్రజల సమస్యలను నేరుగా విని, నవీన్ అన్న గెలవగానే వాటిని పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.మొత్తానికి, బోరబండ డివిజన్లో కాంగ్రెస్ ప్రచారం వేగం పెరిగేలా, కార్యకర్తల్లో ఉత్సాహం నింపేలా యశస్విని రెడ్డి పర్యటన కీలకంగా మారింది.

## సోషల్ మాస్టర్ ఐలయ్యకు ఘనంగా వీడ్కోలు

-తొర్రూర్ హైస్కూల్లో ఘనంగా ఉద్యోగ విరమణ సన్మానోత్సవం




-తొర్రూర్ (లోకల్ గైడ్)తొర్రూరు మండలంలోని తొర్రూర్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ సోషల్ బోధిస్తున్న బత్తుల ఐలయ్య ఉద్యోగ విరమణ సన్మానోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం పాఠశాల ఆవరణంలో హెచ్ఎం లక్ష్మీనారాయణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోషల్ మాస్టర్ ఐలయ్య మనెమ్మ దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల హెచ్ఎం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమన్నారు. సోషల్ ఉపాధ్యాయుడు ఐలయ్య తన సర్వీస్ లో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాడని కొనియాడారు. విద్యారంగా అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేవన్నారు. సోషల్ మాస్టర్ ఐలయ్య మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైందని, ఈ వృత్తిలో విద్యార్థులకు సేవలందించి పదవీ విరమణ పొందుతుండటం ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఐలయ్య మనెమ్మ దంపతులను పాఠశాల ఉపాధ్యాయ బృందం, పాఠశాల యాజమాన్య కమిటీ, బంధుమిత్రులు, విద్యార్థులు శాలువాలు, మేమొంటో, పూలదండలతో ఘనంగా సన్మానించారు. నెల్లికుదురు మండలం రామన్నగూడెం గ్రామంలో చేసిన సేవలను గుర్తుపెట్టుకుని పూర్వ విద్యార్థులు గుండా నాగరాజు, సొల్లేటి సంతోష్ రెడ్డి, ఆకుతోట రాజేందర్, ఆకుతోట సంతోష్ ఏసీ ని బహూకరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు, ఆటపాటలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సతీష్ రెడ్డి, వేణు మాధవరెడ్డి, శీను బాబు, రవి, మద్ది లింగమూర్తి, పూర్వ విద్యార్థులు చీకటి వీరన్న గౌడ్, బండి వెంకన్న, గాండ్ల వీరన్న, పెరుమాండ్ల కృష్ణ, గాజుల రవి, పంజాల నరసయ్య, మంజుల, మమత, రజిని, కల్పన, కొమురమ్మ, , ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం కోసం కృషి.

ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్

పాలకుర్తి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గడ్డం రాజమౌళి.



పాలకుర్తి (లోకల్ గైడ్)గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ పాలకుర్తి నియోజకవర్గం ఉపాధ్యక్షులు గడ్డం రాజమౌళి అన్నారు. మంగళవారం విలేకరులతో రాజమౌళి మాట్లాడుతూ గ్రామీణ వైద్యులే పల్లెలకు పట్టుకొమ్మలని గ్రామీణ వైద్యులు లేని గ్రామం ఆరోగ్యంగా ఉన్న దాఖలాలు లేవని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రథమ చికిత్స చేస్తూ ప్రజలను ఆర్థికంగా చితికి పోకుండా కాపాడడంలో గ్రామీణ వైద్యుల సేవ ఎనలేనిదని అలాంటి గ్రామీణ వైద్యుల ను ప్రభుత్వం విస్మరిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ వైద్యులందరికీ ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల గ్రామీణ రైతులందరినీ ఐక్యం చేసి పోరాటాలు నిర్వహించడానికి వెనుకాడబోమని హెచ్చరించారు.

## ఉస్మాన్‌నగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణ పనుల శంకుస్థాపన

-చేసిన పఠాన్‌చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పఠాన్‌చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో రూ. 7.20 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను పఠాన్‌చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఉస్మాన్ నగర్‌లో హనుమాన్ దేవాలయం నుండి కుర్మా అంజయ్య ఇంటి వరకు రోడ్డు పనుల శంకుస్థాపన సందర్భంగా ఆయనకు సంగారెడ్డి జిల్లా డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్‌రావు శాలువాతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అజయ్‌కుమార్ రెడ్డి, డిప్యూటీ డిఈఈ సత్యనారాయణ, ఇంజనీర్ మౌనిక, నాయకులు జి.శ్రీనివాస్, ఉమేష్, రవీందర్ రెడ్డి, ప్రేమకుమార్, రాజు, దేవేందర్, ఇంద్ర రెడ్డి, సాగర్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## 2 లక్షల ఎల్ఓసి అందచేసిన ఉమ్మడి మహబుబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్ )రంగారెడ్డి జిల్లా. జిల్లేడు ,చౌదరిగూడ మండలంలోని లచ్చంపేట్ గ్రామనికి చెందిన బిఆర్ ఎస్ కార్యకర్త భీమయ్య కు 2 లక్షల ఎల్ఓసి అందజేసిన ఉమ్మడి మహబుబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల జడ్పీటీసీ లు రాములు,రామకృష్ణ,మాజి మండల అధ్యక్షుడు నర్సింగ్ రావు ,యుత్ లీడర్ రవిందర్ రెడ్డి ,సర్పంచులు బాబురావు రామ్ చెంద్రయ్య ,తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి ,గుడిశె బలరాజ్ ,జగన్ రెడ్డి,కొత్తపేట యదయ్య,కుమార్ గౌడ్,క్రిష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## వైబ్రెంట్ అకాడమీ ఫెస్ట్ ముఖ్య అతిథిగా డిఐఈఓ ఎ. గోపాల్

వైబ్రెంట్ అకాడమీ డైరెక్టర్ సిహెచ్. రాజేందర్ రెడ్డి.... వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):వైబ్రెంట్ అకాడమీ ఆధ్వర్యంలో కె ఎల్ ఎన్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరము, రెండవ సంవత్సరము విద్యార్థిని విద్యార్థులకు వైబ్రెంజ్ 25 పేరుతో ఫెస్ట్ నిర్వహించారు. ఈ ఫెస్ట్ కు హన్మకొండ జిల్లా మాధ్యమిక



విద్యాధికారి ఎ. గోపాల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ కలిగి ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైబ్రెంట్ అకాడమీ డైరెక్టర్ సిహెచ్. రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ స్థాపించిన రెండు సంవత్సరాలలోనే దాదాపుగా 900 మంది విద్యార్థిని, విద్యార్థులకు కోటా రాజస్థాన్ ఫ్యాకల్టీతో పాటు నాణ్యమైన కోటా స్టడీ మెటీరియల్, ఐఐటి జేఈఈ, నీట్ తదితర పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ఈ సంవత్సరం ఐపిఈ మార్చి 2025లో ఉన్నత మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు మెమొంటోలు అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ శేషు కుమార్ మాట్లాడుతూ సమయపాలన, ప్రణాళిక ప్రకారం చదివితే విద్యార్థులు జనవరిలో జరిగే మెయిన్స్ పరీక్షలు, ఫిబ్రవరిలో జరిగే వార్షిక పరీక్షలలో ఉన్నత శ్రేణి మార్కులు సాధించగలరని సూచించారు. ఈ ఫెస్ట్ లో సిటీ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అమర జ్యోతి, ప్రముఖ కూచిపూడి నృత్య కళాకారిణి హిమాన్సు కాట్రగడ్డ, యోగా మాస్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, ఎగ్జిక్యూటివ్స్ పాల్గొన్నారు. ప్రముఖ జానపద గాయని శిరీష ప్రాచుర్యం పొందిన గీతాలు తన గానంతో విద్యార్థినీ, విద్యార్థులను అలరింప చేశారు

## కల్వకుర్తి పట్టణంలో దొంగల బీభత్సం మూడున్నర తులాల బంగారు అపహరణ



లోకల్ గైడ్ న్యూస్ (కల్వకుర్తి) కల్వకుర్తి పట్టణంలోని లక్ష్మణ్ గౌడ్ అనే వ్యక్తి ఇంట్లో మంగళవారం తెల్లవారుజామున దుండగుడు చోరీకి పాల్పడ్డాడు. వంగూరు మండలం పోల్కంపల్లి కి చెందిన లక్ష్మణ్ గౌడ్, కల్వకుర్తిలో నూతనంగా ఇంటిని కొనుగోలు చేశాడు. సోమవారం గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. రాత్రి బంధువులందరూ కలిసి ఇంట్లో నిద్రిస్తుండగా గుర్తుతెలియని వ్యక్తి కాంపౌండ్ గోడ పైనుండి దూకి లోపలికి వచ్చాడు.మెయిన్ డోర్ పక్కన ఉన్న కిటికీ తెరిచి ఉండడంతో అందులో నుండి చేయి పెట్టి డోర్ గడియ అని తీశాడు. మెయిన్ హాల్లో గృహప్రవేశం సందర్భంగా ఏర్పాటుచేసిన దేవుని బొమ్మల మెడలో ఉన్న బంగారు గొలుసును తీసుకొని బెడ్ రూమ్ లోకి వెళ్లాడు. అక్కడ నిద్రిస్తున్న మహిళ మెడలో ఉన్న మూడున్నర తులాల బంగారు గొలుసును లాక్కొని వెళ్ళాడు. వెంటనే తేరుకుని ఆమె కేకలు వేసినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకొని వివరాలు సేకరించారు. దొంగ కోసం గాలిస్తున్నట్లు సమాచారం.

## అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.ఆంజనేయులు




లోకల్ గైడ్ న్యూస్ (కల్వకుర్తి) ఈ సంవత్సరం వర్షాలు అధికంగా పడటం వల్ల పత్తి పంట కు తీవ్రంగా నష్టం వాటిల్లిందని రైతులు అప్పు చేసి అనేక కష్టనష్టాలకోర్చి పత్తి పంట సాగు చేస్తే పంట చేతికి రాకముందే అధిక వర్షాల వల్ల ఎర్రగుమ్మడి తెగులు పడి జాలువారి ఎకరాలకు ఎకరాలు చేతికి రాకుండా పోయిందని ఎకరాకు12 ,15 క్వింటాళ్లు దిగుబడి రావాల్సిన పత్తి కేవలం రెండు మూడు క్వింటాళ్లు మాత్రమే వచ్చిందని అందుకని ప్రభుత్వం పత్తి రైతులను ఆదుకొని ఎకరాకు 50,000 నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు తెలిపారు.మంగళవారం కల్వకుర్తి ఆర్డిఓ జనార్ధన్ రెడ్డి గారికి సిపిఎం పార్టీ తరఫున రైతులను ఆదుకోవాలని వినతిపత్రం ఇచ్చారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సంవత్సరం అధిక వర్షాలు అదేవిధంగా మెంథ తుఫాను వల్ల వరి పంట కూడా పూర్తిగా కోతలకు వచ్చిన సమయంలో తుఫాన్ రావడం వల్ల అనేక చోట్ల వరదల్లో కొట్టుకుపోయిందని చేను నేలకొరగడం జరిగిందని రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో అగ్రికల్చర్ అధికారులతో సమగ్రంగా సర్వే చేయించి వరి పంట నష్టపోయిన రైతులకు కూడా ఎకరాకు 30,000 చెల్లించే విధంగా చూడాలని తెలిపారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిలుక బాలిరెడ్డి మాట్లాడుతూ పత్తి రైతులకు కంపాస్ కిసాన్ ఆపు ను రద్దుచేసి ఏ షరతులు లేకుండా రైతుల వద్ద సిసిఐ ద్వారా పత్తిని నేరుగా కొనుగోలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఏపీ. మల్లయ్య, పరశురాములు, రైతు సంఘం నాయకుడు కిషోర్, మరియు టీ. చెన్నయ్య ,పర్వతాలు, బీరయ్య,యాదయ్య, పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక స్వాలంబనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

-పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): మియాపూర్ లోఇందిరమ్మ మైనారిటీస్ మహిళా శక్తి పథకం, రేవంతన్న భరోసా కార్యక్రమం కింద 200 మంది మైనారిటీ మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, మంజుల రఘునాథ్ రెడ్డి, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ నవీన్ కుమార్ రెడ్డి లతో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ..మహిళలకు స్వయం ఉపాధి కల్పించి ఆర్థిక స్వాలంబన సాధించడమే ప్రభుత్వ ధ్యేయమని, పేద మహిళల జీవితాలలో వెలుగులు నింపడం సంతోషకరమని తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి మహిళల పక్షపాతి నాయకుడు అని, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలతో మహిళల సంక్షేమానికి అంకితభావంతో పని చేస్తున్నారని అన్నారు.మహిళలు తమ కాళ్లపై నిలబడి కుటుంబ పోషణకు తోడ్పడటానికి ఈ కుట్టు మిషన్లు ఉపయోగ పడతాయని, మహిళలను అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ వెల్ఫేర్ రీజినల్ ఆఫీసర్ కులకర్ణి, ఏజిఎం పాసరి, షాజియా బేగం, నజియా బేగం, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ అభ్యర్ధి నవీన్ యాదవ్ గెలుపుకై ప్రచారం



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఓబిసి స్టేట్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ టీపీసీసీ ఓబీసీ స్టేట్ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్ వెంగళరావు నగర్ డివిజన్ ఇన్చార్జిగా నియమించినందుకు స్టేట్ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్,బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ లకు కృతజ్ఞతలు తెలిపారు.గత నాలుగు రోజుల నుండి జూబ్లీహిల్స్ లో మంత్రి కొండ సురేఖ,పలువురు బీసీ సంఘాల నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతు కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకు విస్తృత ప్రచారం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాలను వివరిస్తు భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి అంశాలపై ప్రజలకు వివరించారు.

# బెల్లంపల్లి ఆర్ టి సి బస్టాండ్ లో సౌకర్యాలు కల్పించాలి...

బస్ డిపో ఏర్పాటు చేయాలి...




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో కొత్త బస్టాండ్ నుండి కాంటా చౌరస్తా వరకు రోడ్డు వెడల్పు చేస్తున్న సందర్భంగా బస్సులను కొత్త బస్టాండ్ లోనే నిలిపివేస్తుండడంతో బస్టాండ్ కు వచ్చే ప్రజలు,నీటి సౌకర్యం లేక,బాత్రూంలు అపరిశుభ్రంగా ఉంటున్నాయిని ఎంసిపిఐ యు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ లుఅన్నారు.కొత్త బస్టాండ్ లో సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తు మంగళవారం కొత్త బస్టాండ్ ముందు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు బెల్లంపల్లిలో బస్ డిపో ఏర్పాటు చేసే విధంగా స్థానిక పాలకులు అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బస్టాండ్ ఏరియాలో చుట్టు ప్రక్కల పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగాయని,అదేవిధంగా బస్టాండ్ ఆవరణలో కరెంటు లేక వీధిలైట్లు వెలగక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని,అదేవిధంగా బస్టాండ్ లోపలకి ఉన్నందున పోలీసుల ఆధ్వర్యంలో రాత్రిపూట నిత్యం పెట్రోలింగ్ చేయాలని కోరారు.అధికారులు కొత్త బస్టాండ్ లో నెలకొన్న సమస్యలు తీర్చని యెడల ఆసిఫాబాద్ డిపో మేనేజర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి అరెపల్లి రమేష్,పోలోజు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి పట్టణంలో దొంగల బీభత్సం మూడున్నర తులాల బంగారు అపహరణ



లోకల్ గైడ్ న్యూస్ (కల్వకుర్తి) కల్వకుర్తి పట్టణంలోని లక్ష్మణ్ గౌడ్ అనే వ్యక్తి ఇంట్లో మంగళవారం తెల్లవారుజామున దుండగుడు చోరీకి పాల్పడ్డాడు. వంగూరు మండలం పోల్కంపల్లి కి చెందిన లక్ష్మణ్ గౌడ్, కల్వకుర్తిలో నూతనంగా ఇంటిని కొనుగోలు చేశారు. సోమవారం గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. రాత్రి బంధువులందరూ కలిసి ఇంట్లో నిద్రిస్తుండగా గుర్తుతెలియని వ్యక్తి కాంపౌండ్ గోడ పైనుండి దూకి లోపలికి వచ్చాడు.మెయిన్ డోర్ పక్కన ఉన్న కిటికీ తెరిచి ఉండడంతో అందులో నుండి చేయి పెట్టి డోర్ గడియ తీశాడు. మెయిన్ హాల్లో గృహప్రవేశం సందర్భంగా ఏర్పాటుచేసిన దేవుని బొమ్మల మెడలో ఉన్న బంగారు గొలుసును తీసుకొని బెడ్ రూమ్ లోకి వెళ్లాడు. అక్కడ నిద్రిస్తున్న మహిళ మెడలో ఉన్న మూడున్నర తులాల బంగారు గొలుసును లాక్కొని వెళ్ళాడు. వెంటనే తేరుకుని అతని కేకలు వేసినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకొని వివరాలు సేకరించారు. దొంగ కోసం గాలిస్తున్నట్లు సమాచారం.

## అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.అంజనేయులు



లోకల్ గైడ్ న్యూస్ (కల్వకుర్తి) ఈ సంవత్సరం వర్షాలు అధికంగా పడటం వల్ల పత్తి పంట కు తీవ్రంగా నష్టం వాటిల్లిందని రైతులు అప్పు చేసి అనేక కష్టనష్టాలకోర్చి పత్తి పంట సాగు చేస్తే పంట చేతికి రాకముందే అధిక వర్షాల వల్ల ఎర్రగుమ్మడి తెగులు పడి జాలువారి ఎకరాలకు ఎకరాలు చేతికి రాకుండా పోయిందని ఎకరాకు12 ,15 క్వింటాళ్లు దిగుబడి రావాల్సిన పత్తి కేవలం రెండు మూడు క్వింటాళ్లు మాత్రమే వచ్చిందని అందుకని ప్రభుత్వం పత్తి రైతులను ఆదుకొని ఎకరాకు 50,000 నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. అంజనేయులు తెలిపారు.మంగళవారం కల్వకుర్తి ఆర్డీఓ జనార్దన్ రెడ్డి గారికి సిపిఎం పార్టీ తరఫున రైతులను ఆదుకోవాలని వినతిపత్రం ఇచ్చారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సంవత్సరం అధిక వర్షాలు అదేవిధంగా మొంథ తుఫాను వల్ల వరి పంట కూడా పూర్తిగా కోతకు వచ్చిన సమయంలో తుఫాన్ రావడం వల్ల అనేక చోట్ల వరదల్లో కొట్టుకుపోయిందని చేను నేలకొరగడం జరిగిందని రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో అగ్రికల్చర్ అధికారులతో సమగ్రంగా సర్వే చేయించి వరి పంట నష్టపోయిన రైతులకు కూడా ఎకరాకు 30,000 చెల్లించే విధంగా చూడాలని తెలిపారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిలక బాలిరెడ్డి మాట్లాడుతూ పత్తి రైతులకు కపాస్ కిసాన్ ఆప్ ను రద్దుచేసి ఏ షరతులు లేకుండా రైతుల వద్ద నుండి సిసిఐ ద్వారా పత్తిని నేరుగా కొనుగోలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఏపీ. మల్లయ్య, పరశురాములు, రైతు సంఘం నాయకులు కిషోర్, మరియు టీ. చెన్నయ్య ,పర్వతాలు, వీరయ్య,యాదయ్య, పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక స్వాలంబనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

-పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): మియాపూర్ లోఇందిరమ్మ మైనారిటీస్ మహిళా శక్తి పథకం, రేవంతన్న భరోసా కార్యక్రమం కింద 200 మంది మైనారిటీ మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, మంజుల రఘునాథ్ రెడ్డి, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ నవీన్ కుమార్ రెడ్డి లతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ...మహిళలకు స్వయం ఉపాధి కల్పించి ఆర్థిక స్వాలంబన సాధించడమే ప్రభుత్వ ధ్యేయమని, పేద మహిళల జీవితాల్లో వెలుగులు నింపడం సంతోషకరమని తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి మహిళల పక్షపాతి నాయకుడు అని, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలతో మహిళల సంక్షేమానికి అంకితభావంతో పని చేస్తున్నారని అన్నారు.మహిళలు తమ కాళ్లపై నిలబడి కుటుంబ పోషణకు తోడ్పడటానికి ఈ కుట్టు మిషన్లు ఉపయోగ పడతాయని, మహిళలను అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ వెల్ఫేర్ రీజనల్ ఆఫీసర్ కులకర్ణి, ఏజీఎం పాసరి, షాజియా బేగం, నజియా బేగం, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుకై ప్రచారం



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఓబిసి స్టేట్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ టీపీసీసీ ఓబీసీ స్టేట్ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్ వెంగళరావు నగర్ డివిజన్ ఇన్చార్జిగా నియమించినందుకు స్టేట్ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్,బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ లకు కృతజ్ఞతలు తెలిపారు.గత నాలుగు రోజుల నుండి జూబ్లీహిల్స్ లో మంత్రి కొండ సురేఖ,పలువురు బీసీ సంఘాల నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతు కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకు విస్తృత ప్రచారం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాలను వివరిస్తు భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి అంశాలపై ప్రజలకు వివరించారు.


# బెల్లంపల్లి ఆర్ టి సి బస్టాండ్ లో సౌకర్యాలు కల్పించాలి...

బస్ డిపో ఏర్పాటు చేయాలి...






మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో కొత్త బస్టాండ్ నుండి కాంటా చౌరస్తా వరకు రోడ్డు వెడల్పు చేస్తున్న సందర్భంగా బస్సులను కొత్త బస్టాండ్ లోనే నిలిపివేస్తుండడంతో బస్టాండ్ కు వచ్చే ప్రజలు,నీటి సౌకర్యం లేక,బాత్రూంలు అపరిశుభ్రంగా ఉంటున్నాయిని ఎంసిపిఐ యు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ లుఅన్నారు.కొత్త బస్టాండ్ లో సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తు మంగళవారం కొత్త బస్టాండ్ ముందు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు బెల్లంపల్లిలో బస్ డిపో ఏర్పాటు చేసే విధంగా స్థానిక పాలకులు అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బస్టాండ్ ఏరియాలో చుట్టు ప్రక్కల పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగాయని,అదేవిధంగా బస్టాండ్ ఆవరణలో కరెంటు లేక వీధిలైట్లు వెలగక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని,అదేవిధంగా బస్టాండ్ లోపలకి ఉన్నందున పోలీసుల ఆధ్వర్యంలో రాత్రిపూట నిత్యం పెట్రోలింగ్ చేయాలని కోరారు.అధికారులు కొత్త బస్టాండ్ లో నెలకొన్న సమస్యలు తీర్చని యెడల ఆసిఫాబాద్ డిపో మేనేజర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి అరెపల్లి రమేష్,పోలోజు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


# ఆర్టీసీ బస్సు ప్రమాదంలో కోల్పోయిన కుటుంబానికి చెక్ అందజేత

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్, జిల్లా లోకల్ గైడ్ : చేవెళ్ల మీర్జాగూడ బస్సు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వికారాబాద్ జిల్లా మున్సిపల్ పరిధిలో ఉన్న దన్నారం తాండ శ్రీ రామ్ నగర్ కాలనీకి చెందిన తారాబాయ్ ఇంటిని మంగళవారము తెలంగాణా రాష్ట్ర శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ , జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ లతో కలిసి సందర్శించారు.తారాబాయికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున ప్రకటించిన ఏడు లక్షల రూపాయల నష్టపరిహారంతో పాటుగా తన స్వంతంగా లక్ష రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ. నిన్నటి బస్సు ప్రమాదం దురదృష్టకరం, చనిపోయిన మనిషిని తీసుకురాలేం, ఆపదలో ఉన్న ఆ కుటుంబానికి అండగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం 7 లక్షల రూపాయల నష్టపరిహారం ప్రకటించింది. ఆ మొత్తానికి సంబంధించిన చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. అదేవిధంగా నా వంతు సహాయంగా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించానన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుదీర్ ,ఆర్ డి ఓ వాసు చంద్ర ,తహసిల్దార్ లక్ష్మీనారాయణ మరియు ఇతర అధికారులు ప్రజా ప్రతినిధులు ఉన్నారు

## బెల్లంపల్లి 85,65,డీప్ లలో పెరిగిన భూకబ్జాలు ప్రభుత్వ భూములను అక్రమిస్తున్న భూ కబ్జాదారులు...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని 85,65 డీప్ లలో ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ భూకబ్జా దారులు కబ్జాలకు పాల్పడుతున్నారని టిడిపి పట్టణ అధ్యక్షులు టి మణి రాం సింగ్,ఇప్ప రాష్ట్ర నాయకులు చాంద్ పాషా,సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు అంబాల మహెందర్ లు ఆరోపించారు.మంగళవారం బెల్లంపల్లి లో వారు మాట్లాడుతు చిన్న చిన్న రూములు కట్టి మరి మున్సిపల్ కార్యాలయం నుండి ఇంటి నంబర్లు తెచ్చి కబ్జాదారులు ప్రభుత్వ భూములు అమ్ముకుంటున్నారని ఆరోపించారు.ఇలాంటి సంఘటనలు బెల్లంపల్లిలో కోకొల్లలుగా కొనసాగుతున్నాయని, అయినప్పటికీ నామమాత్రంగా సింగరేణి ఎస్ అండ్ పిసి అరకోరగా కట్టిన వాటిని తొలగించినట్లు నటిస్తున్నారే తప్ప నివారించడానికి వారు తీసుకునే చర్యలు శూన్యం అని,భూకబ్ద చేసిన వారిపై చట్టరీత్యా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని,దీంతో భూ కబ్జాలు మూడు పూలు ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నాయని,పరోక్షంగా సింగరేణి ఎస్ పిసి,రెవెన్యూ సంబంధిత పలుకుబడి ఉన్న రాజకీయ నాయకులు కుమ్మక్కై కబ్జాల పర్వం నడిపిస్తున్నారని ఆరోపణలు వ్యక్తం చేశారు.అద్దే ఒక పేదవాడు మామూలు ఇల్లు కట్టుకుంటే ఆగమేఘాల మీద ఎస్ అండ్ పిసి వచ్చి తొలగిస్తు తమ ఇష్టానుసారంగా



వ్యవహరిస్తున్నారని,మొన్న 85 డీప్,నిన్న 65డీప్ లలో ఇలాంటి సంఘటనలు కొనసాగుతున్నాయని తెలిపారు.65 డీప్ లో గత కాంగ్రెస్ సహాయంలో సుమారు 50కి పైగా ఇందిరమ్మ గృహాలు నిర్మించారని,చివరి బిల్లులు రాక ఆ ఇందిరమ్మ గృహాలలో ఉండేందుకు అనుమతి ఇవ్వనందున ఇప్పటివరకు 50ఇందిరమ్మ గృహాలు అలాగే ఉండిపోయాయని అన్నారు.వీటిపై కొంతమంది భూ కబ్జాదారుల కన్ను పడి ఏకంగా హద్దులు నిర్మించుకొని పోల్స్ వేసారని,ఇలాంటి ప్రభుత్వ భూమి అక్రమునకు గురి అయితే పట్టించుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారని,ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి - కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



రాజేంద్ర నగర్, (లోకల్ గైడ్ ): అభివృద్ధి పనుల్లో నాన్యత ప్రమాణాలు పాటించాలని మైలార్దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం పద్మశాలి పురం లో నిర్మించే సిసి రోడ్డును స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని పద్మశాలిపురంలో అభివృద్ధి పనులలో భాగంగా నూతనంగా నిర్మించిన సీ సీ రోడ్డు పనులను రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి గారు జిహెచ్ఎంసి అధికారులు, బస్తీ వాసులతో కలిసి పనులను పరిశీలంచారు. అదే విధంగా పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ చేయాలన్నారు. నాణ్యత లోపాలు లేకుండా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట రోడ్డు పొడిగించి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ నరసింహమూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్ రెడ్డి ఎల్వీ రెడ్డి రాజ్ కుమార్ రామకృష్ణ రామకృష్ణ పాండురంగారెడ్డి భూపతిరెడ్డి మల్లికార్జున్ బబ్లు మధుసూదన్ రెడ్డి శంకర్ రెడ్డి రమేష్ రెడ్డి అభి శివ చారి బస్తీ వాసులు పాల్గొన్నారు.

# 2పడకల ఇండ్లకు మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలి.




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన 2పడక గదుల ఇండ్ల కొరకు అర్హులైన లబ్ధిదారులు స్థానిక మీ సేవాలో దరఖాస్తు చేసుకోవాలని బెల్లంపల్లి తాహసిల్దార్ ఎల్ కృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అర్హత కలిగి ఉండి దారిద్ర రేఖకు దిగువన ఉన్న కుటుంబాలు ఆసక్తి గలవారు ఈనెల 6నుండి16వరకు మీసేవ కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని బెల్లంపల్లి తహసిల్దార్ కోరారు.2పడక గదుల ఇండ్ల కొరకు మీసేవ ఆన్ లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోని ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం ద్వారా లబ్ది పొందాలని కోరారు.దరఖాస్తుదారులు ఆధార్ కార్డు,రేషన్ కార్డు,కుల ధృవీకరణ పత్రం,ఆదాయ ధృవీకరణ పత్రం,మొబైల్ నెంబరు ఇతర ఆధారాలతో పాటు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## పత్తి మొక్కజొన్న కాటన్ మార్కెట్ యాడ్ ప్రారంభోత్సవం

**– రైతులకు ఇబ్బంది కలగకుండా తేమశాతం వంటి కారణలతో కొనుగోలు చేయకుండా ఇబ్బందులు పెట్టవద్దు– సీసీఐ మద్దతు ధర క్వింటాలకు 8100 నుండి 7785 విక్రయించడానికి నిర్ణయం తీసుకున్నాం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**



లోకల్ గైడ్, తెలంగాణ జిల్లా ప్రతినిధి :- పత్తి విక్రయించడానికి వచ్చే రైతులను మిల్లుల యాజమాన్యం, సీసీఐ అధికారులు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయొద్దని, అకాల వర్షం కారణంగా, ప్రస్తుత తేమ 8శాతం నుండి 14 శాతం వరకు ఉండే విధంగా సి సి ఐ వారు వెసులుబాటు కల్పించాలని తెలంగాణా రాష్ట్ర శాసన సభా పతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మంగళవారము అయ్యప్ప కాటన్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రం మరియు మార్కెట్ యార్డు లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రములను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని...నాణ్యత పేరిట



తిరస్కరించకుండా కొనుగోలు చేయాలని ఆదేశించారు. పత్తి రైతులకు ఇబ్బంది కలగొద్దు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు కలగకుండా, తేమ శాతం వంటి కారణాలతో వారి పత్తిని కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురి కాకుండా తగువిధంగా చర్యలు తీసుకోవాలని జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాన్ని, మార్కెటింగ్, వ్యవసాయ శాఖ, సిసిఐ అధికారులకు తెలిపారు. 2025-26 సంవత్సరానికి పత్తి కనీస మద్దతు ధర రూ.8,110/- గా నిర్ణయాంచడము జరిగినదని,జిల్లా వ్యాప్తముగా మొత్తం 2,46,131 ఎకరాలలో పత్తి సాగు చేయడము జరిగిందని, సుమారు 2,46,725 మెట్రిక్ టన్నుల పత్తి దిగుబడి అంచనా వేయడము జరిగిందన్నారు. జిల్లావ్యాప్తంగా 50 వేల మంది రైతులు పత్తి ని సాగు చేస్తున్నారని, వికారాబాద్ జిల్లా లో మొత్తం (14) పత్తి మిల్లుల ద్వారా మొత్తం (14) సి సి ఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడము జరుగుతుందన్నారు. తేమ శాతము 8% నుండి 12% గా ఉంటే మద్దతు ధర రూ.8,110/- నుండి 7,785/- వరకు లభించును.కేంద్రప్రభుత్వము స్లాట్ బుకింగ్ విదానము (కాపాస్ కిసాన్ అప్) ద్వారా పత్తి కొనుగోలు చేయుటకు నిర్ణయించడము జరిగినది. దీని ప్రకారము రాష్ట్ర ప్రభుత్వము, అన్ని జిల్లాల యందు రైతులకు అవగాహన కొరకై ఎ ఇ ఓ లు మరియువ్యవసాయ అధికారుల ద్వారా అవగాహన సదస్సులు నిర్వహించాలని, అన్ని గ్రామాల యందు కరపత్రాల ద్వారా మరియు మీడియా ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ స్లాట్ బుకింగ్ విదానములో ప్రస్తుతము ఎకరాకు 11 క్వింటాల్ల పత్తి ని విక్రయించే వెసులుబాటు ఉండేది. కానీ కేంద్రప్రభుత్వము తేది. 06.11.2025 నుండి ఎకరాకు 7 క్వింటాల్ల పత్తి ని మాత్రమే విక్రయించడానికి నిర్ణయము తీసుకున్నదని తెలిపారు. ప్రస్తుతము ఇప్పటివరకు 566 రైతుల నుండి 1055.88 %మీం% పత్తిని కొనుగోలు చేయడము జరిగినదని తెలిపారు.అనంతరము క్యాంపు కార్యాలయంలో వికారాబాద్ జిల్లా మున్సిపల్ పరిదిలో 34 వార్డులకు సంబంధించి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సి ఎం రిలీఫ్ ఫండ్ కు సంబంధించి చెక్కుల పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగా నాయక్, ఆర్ డి ఓ వాసు చంద్ర,మార్కెటింగ్ అధికారి సారంగపాణి,వ్యవసాయ అధికారి రాజారత్నం, తహసిల్దారు లక్ష్మి నారాయణ, డి సి సి బి డైరెక్టర్ కిషన్ నాయక్,మిల్లు యజమాని వెంకటేశ్వర్ రెడ్డి,ప్రజా ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

## యువత శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్




తొర్రూరు(లోకల్ గైడ్)యువత శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ తెలిపారు.తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని చెర్లపాలెం గ్రామంలో ఏడు రోజుల ప్రత్యేక శిబిరం ప్రారంభమైంది. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రారంభ సమావేశం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి. రాములు అధ్యక్షతన నిర్వహించారు.కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ వాల్యా నాయక్, సుజాత లతో కలిసి జిల్లా ఎన్ఎస్ఎస్ కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ మాట్లాడారు.యువత శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని, నేటి యువతే దేశ భవిష్యత్తు అన్నారు. శాస్త్రీయ ఆలోచనతో ముందుకు సాగితేనే దేశ సమగ్రాభివృద్ధి సాధ్యమని తెలిపారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు పరిశోధనాత్మక దృష్టిని పెంపొందించుకోవాలని కోరారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ద్వారా నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. విద్యతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొనాలని కోరారు.ప్రిన్సిపాల్ బి. రాములు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలతోనే పరిపూర్ణ పౌరులుగా మారతారని తెలిపారు.యువత సమాజానికి మార్గదర్శకులు కావాలని,శాస్త్రీయ దృక్పథం ఉన్నప్పుడే వారు సమాజంలో సానుకూల మార్పులు తీసుకురాగలరని తెలిపారు. ప్రతి ఎన్ఎస్ఎస్ వలంటీర్ ఒక మార్పుకు దారి చూపే దీపం కావాలని అన్నారు.ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు,సామాజిక చైతన్యం, శాస్త్రీయ దృక్పథం అలవడుతాయన్నారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ జి. మోహన్ రెడ్డి, పాఠశాల హెచ్ఎం జి.తనూజ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మంజుల, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శాంతి కుమార్, ఉపాధ్యాయులు యాకూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ గెలుపు కై వైరా కాంగ్రెస్ కార్యకర్తలు భాగస్వామ్యం కావాలి



జూలూరుపాడు : లోకల్ గైడ్ : నంబర్ 5 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కొరకు వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ సోమవారం రాత్రి బయలుదేరి మంగళవారం ఉదయం కు హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో గల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుకై ప్రచార కార్యక్రమంలో పాల్గొని, తమ వంతు కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రచారం చేశారు. ప్రచారం చేస్తున్న నాయకులు ఏది నవీన్ యాదవ్ గెలుపు కాదు కాంగ్రెస్ పార్టీ గెలుపుగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ భావించి అందరూ కష్టపడి నవీన్ యాదవ్ ను గెలిపించే ఉద్దేశం కొరకై హైదరాబాద్ వచ్చి ప్రచారం చేస్తున్నట్లు వారు అన్నారు. నాయకులు దొండపాటి శ్రీనివాసరావు,లచ్చు నాయక్ , ఓబిసి జూలూరుపాడు మండల అధ్యక్షుడు ఆర్కే నాయుడు, రాంబాబ నాయక్ కిషన్ నాయక్, తదితరులు మధురా నగర్ కాలనీలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ నీ అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం చేశారు.

## సలాం జనగాం

## పుస్తకావిష్కరణకు ముఖ్య అతిధిగా కలక్టర్ కు ఆహ్వానం



జనగామ టౌన్ ( లోకల్ గైడ్ ):- జనగామలో ఈనెల 8న జరిగే సలాం జనగాం పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కలెక్టర్ పాల్గొంటున్నారు.ఈ మేరకు ఆహ్వాన పత్రాన్ని పుస్తక రచయిత సాంబరాజు యాదగిరి, కవులు జి.కృష్ణ, నక్క సురేష్ కలిసి మంగళవారం కలక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కు కార్యాలయంలో అందజేశారు. జనగామ జిల్లాలో చారిత్రకమైన సంఘటనలు, సర్వాయి పాపన్న, దొడ్డి కోంరయ్య, వీరనారి అయిలమ్మ, పాలకుర్తి సోమన్న, సహజ కవి పోతన లాంటి ఎన్నో విషయాలు, వెయ్యేండ్ల చరిత్రను గ్రంథస్తం చేసిన రచయిత సాంబరాజు యాదగిరిని అభినందించారు. శనివారం జరిగే పుస్తకావిష్కరణకు ప్రజలంతా హాజరు కావాలని సాంబరాజు కోరారు.

లోకల్ గైడ్ తెలంగాణ

బుధవారం -05- నవంబర్,- 2025

# అమ్మాయిలకు 18 సంవత్సరాలు నిండకుండా పెళ్లి చేయడం నేరం

బాల్య వివాహాలు చేస్తే

కఠిన చర్యలు తప్పవు: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి ప్రతినిధి నవంబర్ 4 తెలంగాణ లోకల్ గ్రేడ్:బాల్యవివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం అమ్మాయిలకు 18 సంవత్సరాలు నిండకుండా పెళ్లి చేయడం నేరమని, వాటిని నివారించే బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కొత్తకోట మండల పరిధిలోని పాలెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్యవివాహాలను నిర్మూలించడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. బాల్యవివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం అమ్మాయిలకు 18 సంవత్సరాలు నిండకుండా పెళ్లి చేయడం నేరమని చెప్పారు. బాల్య వివాహాల చట్టం ప్రకారం బాల్యవివాహాలను చేస్తే తల్లిదండ్రుల పైనే కాకుండా వివాహానికి హాజరైన వారు, ప్రోత్సహించిన వారు కూడా శిక్షార్హులని తెలియజేశారు. బాల్యవివాహాలకు సంబంధించిన సమాచారం తెలిసి అధికారులకు తెలియజేయకపోవడం కూడా తప్పేనని అన్నారు. గ్రామస్థాయిలో బాల్యవివాహాలను కట్టడి చేయడంలో ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్ల పాత్ర కీలకమని కలెక్టర్ తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు, గాని చిన్నారుల పైన వేధింపులు గాని సమాచారం తెలిస్తే 1098 టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేసి సమాచారం తెలియజేయాలని సూచించారు. పాలెం గ్రామంలో గత రెండేళ్లుగా ఒక్క బాల్యవివాహం కేసు కూడా నమోదు కాలేదని ఇది అభినందనీయమని కలెక్టర్ తెలిపారు. బాల్య వివాహాలను ప్రోత్సహించిన వారిలో ఉద్యోగులు ఉంటే వారి ఉద్యోగాలను కోల్పోవడం జరుగుతుందని చెప్పారు. అమ్మాయిలను బాగా చదువుకోనిస్తే జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. పాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని గత సంవత్సరం జిల్లాలోని అత్యుత్తమ మార్కులు కనబరిచిందని అలాంటి అమ్మాయిలను ప్రోత్సహిస్తే పదిమందికి ఆదర్శంగా నిలుస్తారని చెప్పారు. అలాకాకుండా బాల్యవివాహాలు చేస్తే జీవితంలో ఎత్తుకు ఎదగలేరని, అంతేకాకుండా ఆరోగ్య సమస్యలు కూడా వస్తాయని కలెక్టర్ తెలిపారుసమావేశంలో డిపిఓ తరుణ్ చక్రవర్తి, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, డిసిపిఓ రాంబాబు, కొత్తకోట తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో వినీత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్పీ పార్టీ జనగామ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా: కాసోజు బ్రహ్మాచార



జనగామ టౌన్ ( లోకల్ గైడ్ ):-పాలకుర్తి: తెలంగాణ రాజ్యాధికార పార్టీ సోషల్ మీడియా జనగామ జిల్లా కన్వీనర్ నాకు కాసోజు బ్రహ్మాచారి%రి% గా బాధ్యతలు అప్పగించిన టి ఆర్ పి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్నగారికి పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ వల్లబోయిన అశోక్ ముదిరాజ్, జిల్లా అధ్యక్షురాలు చేరుకూరి మౌనిక యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఊదరి సతీష్, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ ఆకుల మనోజ్ , నార్త్ సోషల్ మీడియా కన్వీనర్ ఆవుల శ్రీనివాస్ గౌడ్, సౌత్ సోషల్ మీడియా కన్వీనర్ మార్త శ్రీనివాస్ ల కు మరియు పార్టీ కార్యవర్గ సభ్యులకు నా హృదయ పూర్వక ధన్యవాదాలు...నాకు అప్పగించిన ఈ బాధ్యత పట్ల పూర్తి నిబద్ధతతో నిజాయితీగా పని చేస్తానని,నా తోటి సోషల్ మీడియా మిత్రులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ పార్టీని,పార్టీ భావజాలాన్ని సోషల్ మీడియా వేదికగా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను.అని అన్నారు

## ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసి కారులో తీసుకెళ్లి శ్రీశైలం ప్రాజెక్ట్‌లో శవాన్ని పడేసి ఘోర నాటకం ఎస్పీ రావుల గిరిధర్,ఐపీఎస్

72 గంటల్లోనే కేసు ఛేదించిన వనపర్తి సిఐ కృషి బృందం

వనపర్తి సిఐ దర్యాప్తుతో వెలుగులోకి వచ్చిన సంచలన హత్య కేసు



అనపర్తి జిల్లా తెలంగాణ లోకల్ గ్రేడ్ నవంబర్ 04... వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్వనపర్తి పట్టణ పోలీస్టేషన్ పరిధిలో పానుగల్ రోడ్డు గణేష్ నగర్ కు చెందిన నాగమణి ప్రియుడు శ్రీకాంత్ లను భయంకరమైన హత్య కేసులో నిందితులుగా గుర్తించారు. ప్రియునితో కలిసి ఆమె భర్తను అక్టోబర్ 25వ తేదీన రాత్రి సమయంలో మద్యంతో మత్తెక్కించి, కూలర్ తాడు సహాయంతో కురుమూర్తిని గొంతు బిగించి హత్య చేసి సెల్ఫ్ డ్రైవింగ్ కారును అద్దెకు తీసుకుని శ్రీశైలం ప్రాజెక్టు సమీపంలో శవాన్ని పడేసి, అనుమానం రాకుండా వనపర్తి పట్టణ పోలీస్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. కానీ పోలీసుల క్షుణ్ణ దర్యాప్తు, టెక్నికల్ సాక్ష్యాలు, సీసీటీవీ ఆధారాలతో నిందితులు దొరికిపోయారు.నేరం ఎంత చాకచక్యంగా చేసినా నిజం బయటపడుతుందనే విషయం ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలి. నిందితుల వివరాలు1- కేకుల నాగమణి %ూ%2- నందిమల్ల శ్రీకాంత్ నందిమల్ల గడ్డ, మెట్టుపల్లి వనపర్తి.ఈ కేసును చేదించడంలో కీలకపాత్ర పోషించిన వనపర్తి సీఐ, కృష్ణయ్య, వనపర్తి పట్టణ ఎస్సైలు, హరిప్రసాద్, శశిధర్, చిన్నంబావి ఎస్సై, జగన్, ఎస్పీకార్యాలయం ఎస్సై, రాము, మరియు పోలీసు కానిస్టేబుళ్లు, నవీన్ గౌడ్, అభిషేక్ లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి నగదు రివార్డులు అందజేశారు.ఈ సమావేశంలో వనపర్తి డిసిఆర్బి డీఎస్పీ ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, వనపర్తి సిఐ కృష్ణయ్య, వనపర్తి పట్టణ ఎస్సైలు, హరిప్రసాద్, శశిధర్, ఎస్పీ కార్యాలయం ఎస్సై, రాము, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే మేఘారెడ్డి చొరవతో పాలిటెక్నిక్ వసతి గృహ నిర్మాణాలకు రూ13.15 కోట్లు మంజూరు



వనపర్తి తెలంగాణ లోకల్ గ్రేడ్ నవంబర్ 04.......: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.విద్యాపత్తిగా పేరెన్నిక గన్న వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల కు సంబంధించి బాలుర, బాలికల వసతి గృహాల నిర్మాణాలకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సర్కార్ . రూ 13.15 కోట్లు మంజూరు చేసినట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి%న%1 మేఘారెడ్డి తెలిపారు. 169 జారీ.తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన రేవంత్ సర్కార్ ఇప్పటికే విద్యార్థులకు కాస్మెటిక్స్ చార్జీలు పెంచి ఇవ్వడంతో పాటు, ప్రతి విద్యాలయానికి కావలసిన అన్ని రకాల సదుపాయాలను అందిస్తూ వస్తుంది.ఈ క్రమంలో వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల వెనక భాగంలో గల వసతి గృహానికి సంబంధించి బాలుర బాలికల నూతన వసతి గృహాల నిర్మాణాలకు నేడు నిధులు మంజూరు చేసిందన్నారు.ఈ నిధుల మంజూరు కి సహకరించిన ఇంచార్జ్ మంత్రి దామోదర్ రాజనర్సింహ కి, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు కి, వాకిటి శ్రీహరి కి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి కి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆదేశానుసారం పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి.



జడ్చర్ల నవంబర్ 4 లోకల్ గైడ్.జడ్చర్ల మండల పరిధిలోని గొల్ల పల్లి గ్రామ పంచాయతీ లో. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆదేశానుసారం మంగళవారం రోజు గొల్ల పల్లి దగ్గర పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాజేందర్ గౌడ్.అధికారులు సెక్రటరీ ఆశ్వక్ అహమ్మద్.వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఖాజా అలిమొద్దీన్.సత్యం.రాజు నాయక్.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిత్యానంద.అశోక్ యాదవ్.బుర్ల వెంకటయ్య.నరసింహులు యాదవ్. మరియు రవి తది తరులు పాల్గొని సి సి ఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

## అభివృద్ధి యే ధ్యేయంగా అభిమన్యు రెడ్డి. సొంత ఖర్చులతో ఐమాక్స్ ఫోకష్ లైట్స్.



జడ్చర్ల నవంబర్ 4 లోకల్ గైడ్.:జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో నర్సంపల్లి తండాలో. తుల్జా భవాని పండుగ వేడుకలో భాగంగా ఐమాక్స్ ఫోకస్ లైట్స్. తన సొంత ఖర్చులతో అందించిన బి ఆర్ ఎస్ పార్టీ యువనేత చించోడు అభిమన్యు రెడ్డి. గతంలో ఆంజనేయ స్వామి దేవాలయం. రెండు ఐమాక్స్ లైట్లు. తక్షణమే అదనంగా ఇంకో ఐమాక్స్ లైట్లు అందించడం జరిగింది. గ్రామంలో తన సొంత ఖర్చులతో ఐమాక్స్ లైట్లను అందించినందుకు గాను గ్రామస్తులు మరియు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అభిమన్యు రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు

## మైనార్టీ నేతలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా యూసఫ్ గూడా డివిజన్ లో మైనార్టీ నేతలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, తో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు.

## పదవీ విరమణ



శంషాబాద్ , నవంబర్ 4బీ( లోకల్ గైడ్): శంషాబాద్ మండలం నర్కుడ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల హెడ్ మాస్టర్ రాంరెడ్డి పదవీ విరమణ చేసిన సందర్భంగా మంగళవారం నర్కుడలోని మహాలక్ష్మి గార్డెన్స్లో ఘనంగా సన్మాన సభ జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు ఎమ్మెల్యే శ్రీ ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాంరెడ్డి గారు విద్యారంగానికి చేసిన సేవలను, ఆయన నిబద్ధతను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఈ సందర్భంగా కొనియాడారు.విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శనం చేసే గురువుల పాత్ర అత్యంత కీలకమని, సమాజంలో వారికి ప్రత్యేక గౌరవం ఉంటుందని ఆయన ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా రాంరెడ్డి ని శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. రాంరెడ్డి సుదీర్ఘ, ఆరోగ్యకరమైన పదవీ విరమణ జీవితం గడపాలని ప్రకాష్ గౌడ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోచారంలో పిడుగు పడి రైతు, ఎద్దు మృతి





హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హనుమకొండ జిల్లాపరకాల మండలం పోచారం గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షంతో పాటు పిడుగు పడడంతో పోచారం గ్రామానికి చెందిన కోస మహిపాల్ రెడ్డి (49) అనే రైతుతో పాటు ఎద్దు మృతి చెందిన ఘటన చోటు చేసుకున్నది.మహిపాల్ రెడ్డి తన వ్యవసాయ భూమిలో పనులు చేస్తుండగా ఒక్కసారిగా భారీ వర్షంతో పాటు పిడుగు పడటంతో ఒక ఎద్దుతో పాటు రైతు మృతి చెందడం జరిగింది.దీంతో పోచారం గ్రామంలో తీవ్ర విషాదం చోటుకుంది. రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు

## ఇంటర్ బోర్డు ఆదేశాలను పాటించాలి. జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్... వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ బోర్డు ఆదేశాలను తప్పక పాటించాలని జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ అన్నారు. మంగళవారం వరంగల్ జిల్లాలోని పర్వతగిరి మాడల్ జూ. కళాశాల, నెక్కొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలను సందర్శించారు. ఆయా కళాశాలల్లో తనిఖీ నిర్వహించి అడ్మీషన్ల ప్రక్రియ, తరగతుల నిర్వహణ, ఆన్ జాబ్ ట్రైనింగ్ , భౌతిక వసతులు, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు, అంతర్గత పరీక్షలు తదితర అంశాలను పరిశీలించారు. ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు అడ్మీషన్లకు టీ.సీ తప్పనిసరని, నియమ నిబంధనలు పాటించని కళాశాలలపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రథమ సం.లో అడ్మీషన్ పొందిన వారికి ఇంగ్లీష్ ప్రాక్టికల్ అభ్యసన తరగతులు నిర్వహించాలని సూచించారు. కళాశాలల్లో రోజువారీ హాజరు, అంతర్గత పరీక్షలు, ప్రమాణాల పెంపు తదితర అంశాలపై చర్చించారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి, మానసిక వికాసానికి కృషి చేయాలని అన్నారు. డీఐఈఓ పర్యటనలో కార్యాలయ సిబ్బంది శేఖర్, కొలంబో తదితరులు పాల్గొన్నారు.

# పంటలు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు సర్వేను త్వరగా పూర్తి చేయాలి

**వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను త్వరితగతిన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలి**

**ఇండ్లు దెబ్బతిన్న బాధిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి ధర్మసాగర్,వేలేరు మండలాల్లో భారీ వర్షాలతో కలిగిన పంటలు, రోడ్ల నష్టంపై వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశం**

హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హనుమకొండ: పంటలు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు చేపట్టిన సర్వేను త్వరగా పూర్తిచేయాలని స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి ధర్మసాగర్ వేలేరు మండలాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో కలిగిన పంటలు, రోడ్లు, నష్టం పై వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో ధర్మసాగర్, వేలేరు మండలాల్లో భారీ వర్షాలతో వివిధ పంటలు, పశు సంపద , రోడ్లు, కల్వర్టులు దెబ్బతిన్న వివరాలను, ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న తాత్కాలిక పునరుద్ధరణ చర్యలు, పంట నష్ట వివరాల నమోదు, తదితర వివరాలను సంబంధిత శాఖల అధికారులు ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. ఈ సమావేశంలో స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ భారీ వర్షాలతో నీటి సామర్థ్యం ఎక్కువగా ఉన్నందున ధర్మసాగర్ రిజర్వయర్ గేట్స్ ఎత్తాలన్నారు. భారీ వర్షాలు రెండు రోజులపాటు ఉన్నందున సాగునీటిపారుదల శాఖ అధికారులు అప్రమత్తంగా ఉంటూ తగిన చర్యలు చేపట్టాలన్నారు. క్లౌడ్ బరస్ట్ వరంగల్ లోనే చూపిస్తున్నందున రిజర్వాయర్ గేట్స్ నుండి నీటి విడుదల చేయాలన్నారు. పంటల నష్టం వివరాలను రైతులకు ఇబ్బందులు కలగకుండా నమోదు చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. భారీ వర్షాలతో పంటలు నష్టపోయిన రైతుల పరిస్థితి అధ్వానంగా మారిపోయిందని, నిబంధనల పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకుండా లిబరల్ గా పంట నష్ట వివరాలు నమోదు చేయాలి. పలు గ్రామాలలో రైతులు ఆరబోసిన ధాన్యము కొట్టుకుపోయిందని, అలాగే తడిసిన ధాన్యము ని



బాయిల్డ్ మిల్లులకు తరలించాలన్నారు. వర్షాలు ఉన్నందున వెంటనే కొనుగోలు చేయాలని డీఆర్డీవో మేన శ్రీను ను ఆదేశించారు. పశు సంపద నష్టపోయిన వారిని వెంటనే ఆదుకునేందుకు ప్రతిపాదనలు అందజేయాలన్నారు. రెండు మండలాల్లో ఇండ్లు కోల్పోయిన బాధితులకు అర్హతల మేరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని, వెంటనే ప్రతిపాదనలు అందించాలని అధికారులకు సూచించారు. పంట నష్టం సర్వే మూడు రోజుల్లో పూర్తి చేయాలిధాన్యం కొట్టుకుపోయిన రైతులకు పంట నష్టం కింద పరిహారం అందించేందుకు వారి వివరాలను నమోదు చేయాలన్నారు. నష్టపోయిన రైతులను ఆదుకునేవిధంగా వ్యవసాయ అధికారులు సర్వే చేయాలన్నారు. ధర్మసాగర్, వేలేరు మండలాల్లో దెబ్బతిన్న రోడ్లను వెంటనే తాత్కాలిక పునరుద్ధరణ చర్యలలో భాగంగా మరమ్మతులు చెప్పటాలన్నారు. రోడ్ల పై ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. ఉనికిచర్ల నుండి రాపాకపల్లి వరకూ రోడ్డు బాగా లేదని దాన్ని బాగు చేయాలన్నారు. ప్రతిసారి సమస్య ఎదురవుతున్న పరిస్థితుల కారణంగా దేవునూరు లో లెవెల్ కాజ్ ను హై లెవెల్ కాజ్ గా చేస్తే ఇబ్బందులు తప్పుతాయని అన్నారు. వాగు కు హద్దులు నిర్ణయించాలన్నారు. దెబ్బతిన్న రోడ్లను బుధవారం నుండి ప్రారంభించి వారం రోజుల్లో తాత్కాలిక పునరుద్ధరణ పనులను పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వేలేరు -కొత్తకొండ ల ఉన్న రోడ్డు స్ట్రెంతేనింగ్ చేయడం తో పాటు కల్వర్టు నిర్మాణానికి ప్రతిపాదనాలు సిద్ధం చేయాలని పీఆర్ అధికారులకు సూచించారు. వేలేరు పాఠశాల సమీపంలో ఉన్న డ్రైనేజీ సమస్య ను పరిష్కరించాలన్నారు. అధికారులు మరింత బాధ్యతగా ప్రజలకు సేవలు అందించాలన్నారు. పేద ప్రజల పట్ల బాధ్యత గా పనిచేసే అధికారులు అంటే తనకు ఎంతో ఇష్టం అన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పంటలు, రోడ్లు, పశు సంపద నష్టం పై సంబంధిత శాఖల అధికారులు అంచనాలను త్వరగా అందజేయాలన్నారు. పాక్షికంగా, పూర్తిగా ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కు ప్రతిపాదనలు అధికారులు అందజేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్డిఓ మేన శ్రీను, పంచాయతీరాజ్ ఈఈ ఆత్మారాం, ఇరిగేషన్ ఈఈ మంగీలాల్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, ధర్మ సాగర్, వేలేరు తహసీల్దార్లు సదానందం, కోమి, ఎంపీడీవోలు అనిల్ కుమార్, లక్ష్మీ ప్రసన్న, పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి, సాగునీటిపారుదల, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన వారికి కూటమి ప్రభుత్వం చేయూతనందిస్తుందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు.



ఏలూరు జిల్లా, ఏలూరు, ఏలూరు, తుఫాను ప్రభావంతో నష్టపోయిన వారికి కూటమి ప్రభుత్వం చేయూతనందిస్తోందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. పునరావాస కేంద్రాల్లో ఉన్నవారితో పాటు భారీ వర్షాలు కారణంగా పని దినాలు నష్టపోయిన పేదలకు కూడా సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఏలూరు మినీ బైపాస్ రోడ్ లో గుడారాలు వేసుకుని బొమ్మలు తయారు చేసుకుంటూ జీవిస్తున్న పేదలు ఇటీవల భారీ వర్షాలకు ఉపాధి కోల్పోయారు. పనులు లేక నానా అవస్థలు పడుతున్నారు. విషయం తెలుసుకున్న ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పెద్ద మనసుతో స్పందించారు. ఇప్పటికే వారికి నిత్యవసర సరుకులు అందించగా మంగళవారం ఒక్కొక్క కుటుంబానికి మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ పేదలు ఎవరు ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం అవసరమైన ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించిందన్నారు. దీనిలో భాగంగానే పని దినాలు కోల్పోయిన బొమ్మల తయారీ కార్మికులకు ఆర్థిక సహాయాన్ని అందించినట్లు తెలిపారు. పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గాయత్రి, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏఎంసీ చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి, ఏలూరు నగర టిడిపి అధ్యక్షులు చోడే వెంకటరత్నం, క్లస్టర్ ఇంచార్జ్ ఆర్ఎన్ఆర్ నాగేశ్వరరావు, డివిజన్ కార్పొరేటర్ గూడూరి దుర్గాప్రసాద్, డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కప్పా ఉమామహేశ్వరరావు డివిజన్ నాయకులు ఆకుల ప్రసాద్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ జన్మదిన వేడుకలు



ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఏలూరు పోలవరం నూజివీడు సబ్ డివిజన్లకు చెందిన పోలీసు అధికారులు సిబ్బంది జిల్లా ఎస్పీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఏలూరు పోలవరం నూజివీడు సబ్ డివిజన్లకు చెందిన పోలీసు అధికారులు సిబ్బంది జిల్లా ఎస్పీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఆయనతో కేక్ కట్ చేయించారు.ఏలూరు డీఎస్పీ శ్రావణకుమార్, నూజివీడు డీఎస్పీ ప్రసాద్రావు, పోలవరం డీఎస్పీ వెంకటేశ్వరరావు, సిఐలు సుబ్బారావు అశోక్ కుమార్ ,కోటేశ్వరరావు, సత్యనారాయణ, మల్లేశ్వరరావు ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## నారా లోకేష్ పర్యటన ఏర్పాట్లు పరిశీలించి పలు సూచనలు చేసిన ఎమ్మెల్యే అమిలినేని, ఎంపీ బీకే



గోవిందు నవంబర్ 4:ఈ నెల 08న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భక్త కనకదాసు జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరవుతున్న ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పర్యటన ఏర్పాట్లను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, హిందూపురం ఎంపీ బీకే పార్థసారధి, స్థానిక టీడీపీ సీనియర్ నాయకులు, కురుబ సంఘం నాయకులతో కలసి పరిశీలించారు..నారా లోకేష్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ రవితేజతో కలసి సభా స్థలం ఏర్పాటు, విగ్రహావిష్కరణ దగ్గర ఎలాంటి ఏర్పాట్లు చేయాలి, జయంతి వేడుకలకు వచ్చే కురుబలు, టీడీపీ నాయకులు, కూటమి నాయకులు, ప్రజల కోసం చేసే ఏర్పాట్లు, వాహనాల డైవర్షన్, ఎక్కడి నుండి ర్యాలీగా వస్తారు, కార్యకర్తలతో నిర్వహించే సమావేశం గురించి చర్చించారు.. లోకేష్ ప్రోగ్రామ్ లి ఎక్కడా కూడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తామన్నారు.

## పచ్చని చెట్ల పంచాయితీ లో నికి , పడగ విప్పిన మైనింగ్ మాఫియా!



సిహెచ్ రమేష్ యాదవ్)ఓజిలి మండలం సగుటూరు పంచాయతీ పరిధిలో గల వీర్లగుణపాడు గ్రామానికి చెందిన సర్వే సంఖ్య 31,32, 33, 34,35, 36,భూములను యదెచ్చగ కొందరు నాయకుల అండదండలతో ఇస్టా రాజ్యంగా వాడుకుంటూ పచ్చని చెట్లను నరుక్కుంటూ పోతున్నారు. అడిగిన వారిని ఈ సర్వే నెంబర్ గల భూములన్నీ మావే అడగటానికి మీరు ఎవరు అని బెదిరిస్తున్నారు. పెధపరియ గ్రామ సమీపం లో గల ఒక కంపెనీ నుంచి ఇనుప ఖనిజం ను టిప్పర్ లతో సర్వే నెంబర్32, 33,34,35 ,36 లోనికి తరలించి ఇక్కడ రీసైక్లింగ్ చేసి శుద్ధి చేసిన తరువాత చెన్నైకి తరలించి కోట్లు గడిస్తున్నారు.ఐనా టిప్పర్ల రవాణా వల్ల రోడ్లు ధ్వంసమౌతున్నాయి , పసిపిల్లలు కు ఇబ్బంది, కొంధరి జీవనదారమైన గొర్రెలు,మేకలు చనిపోతున్నా , గ్రామం అంతా కలిసి నోటిసులు ఇచ్చిన స్పందన లేదంటే దీని వెనుక ఎంతటి అధికారులు ,నాయకులు ఉన్నారో అర్థమౌతుంది. అసలు ఈ సర్వే భూములు అన్నీ కూడా వీర్లగుణపాడు గ్రామానికీ సంబందించినవి. విచిత్రం ఏమిటీ అంటే ఈ సర్వే నంబర్ భూమి ఈ గ్రామస్థులకే తెలియదు. కొంధరు స్వార్ధపరుల స్వార్థం వల్ల గ్రామానికే ముప్పు వాటిల్లుతుంది ,గ్రామ భూములు మాయమవుతున్నాయి. అసలు వీరికి ఎవరు అనుమతులు ఇచ్చారు అడవి ఆదికారులా, లేక, మండల అదికరులా లేక అదికారంలో ఉన్న నాయకులా అనేది తెలియాల్సి ఉంది .ఇప్పటికైనా అధికారులు స్పందించి పర్యవరణానికి ముప్పు తలపెట్టకుండా ఉండాలని,మరియు వీర్లగునపాడు గ్రామానికి చెందిన భూమిని పశుగ్రాసం కోసం ఉంచాలనీ, అరిమనిపాడు గ్రామస్తులకు టిప్పర్ల దుమ్ము నుండీ రక్షణ కల్పించాలి అని కోరుతున్నారు.



## కంబదూరు మండలం లోని తిమ్మాపురం రెవెన్యూ గ్రామంలో




ప్రతినిధి బి గోవిందు నవంబర్ 4:కళ్యాణదుర్గం నియోజకవర్గం కంబదూరు మండలం ఓబగానిపల్లి గ్రామంలోని 215-6 సర్వే నంబర్ లో గల 3 ఫేస్ విద్యుత్ స్థంభం కూలడానికి అతి దగ్గరలో ఉంది. ఈ విద్యుత్ స్థంభం ఎప్పుడు కూలుతుందో ఏమో కానీ, ప్రమాదవశాత్తు కూలితే పెద్ద ప్రమాదం వాటిల్లే అవకాశాలు మెండుగా ఉన్నాయి.ఎందుకంటే ఆ 3 ఫేస్ కింద 24 గంటలు విద్యుత్ ను సరఫరా చేసే లైన్ ను తీసుకెళ్లారు.కావున సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు తీసుకుని వాలిన విద్యుత్ స్తంభాలను సరి చేయాలి .అలాగే ఆ విద్యుత్ వైర్లకు 3 అడుగులు ఎత్తు పెంచి ,ఆ తీగలకు తగలకుండా తగు చర్యలు తీసుకోవాలని అటు వైపు ఉన్న రైతులు సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అందుకు సంబంధిత అధికారులే బాధ్యులుగా వ్యవహరించాల్సి ఉంటుందని ఆ పొలం నకు చెందిన రైతులు అంటున్నారు.

## పదవోన్నత పై వెళ్తున్న మహబూబ్ బాషాకు ఘన సన్మానం..





తుగ్గలి మండల పరిషత్ కార్యాలయంలో ఏవోగా విధులు నిర్వహిస్తున్న మహబూబ్ భాషాకు కోసిగి మండలం ఎంపీడీవోగా పదోన్నతి జిల్లా ఉన్నతాధికారులు కల్పించారు దీంతో మంగళవారం ఎంపీడీవో ఆఫీస్ లో మహబూబ్ బాషా కు ఎంపీడీవో విశ్వమోహన్ ఆధ్వర్యంలో మండల పరిషత లో పంచాయతీ కార్యదర్శులు, ఘనంగా సన్మానించారు. ఏవోగా మండలంలో విధులు నిర్వహించి అందరి మన్ననలు పొందారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి శ్రీహరి, ఏపీఓ హేమ్ సుందర్, రాంబ్రహ్మం, పంచాయతీ కార్యదర్శులు, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కె.ఈ శ్యామ్ కుమార్..



)పత్తికొండ నియోజకవర్గంలోని పత్తికొండ, మద్దికేర, తుగ్గలి, క్రిష్ణగిరి, వెల్దుర్తి మండలాలకు చెందిన పలువురికి ఎమ్మెల్యే కే.ఈ. శ్యామ్ కుమార్ మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. పత్తికొండలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 38 మంది లబ్ధిదారులకు 29 లక్షల 30 వేల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. చెక్కులు అందుకున్న వారు ఎమ్మెల్యే కే.ఈ.శ్యామ్ కుమార్ , ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్యాం కుమార్ మాట్లాడుతూ పేదవాళ్ల అనారోగ్యానికి గురైతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా నిలుస్తున్నారన్నారు. ఆరోగ్యశ్రీ వర్తించని వారికి కూడా సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందిస్తున్నారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుగ్గలి నాగేంద్ర,మండల నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మాక్ అసెంబ్లీ కార్యక్రమానికి గురుకుల విద్యార్థిని ఎంపిక, విద్యార్థిని సన్మానించిన.

పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాం కుమార్..




పత్తికొండమాక్ అసెంబ్లీ కార్యక్రమానికి పత్తికొండ నియోజకవర్గం వెల్దుర్తి గురుకుల పాఠశాల విద్యార్థిని గాయత్రి ఎంపిక కావడం పట్ల పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థిని గాయత్రి కి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యార్థిని సన్మానించిన ఎమ్మెల్యే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన చట్టసభలు ఎలా నడుస్తాయో భావి తరాలకు తెలియాలంటే మాక్ అసెంబ్లీలు వంటివి అవసరం అన్నారు. సభా పద్ధతులు ఎలా నడుస్తాయో ప్రత్యక్షంగా చూపిస్తూ, చిన్నప్పటినుంచే ప్రజాస్వామ్య విలువలను విద్యార్థులకు నేర్పించాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. మారుతున్న కాలానికి టెక్నాలజీ కి అనుకూలంగా విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దే మహెూత్తర బాధ్యత ఉపాధ్యాయులదేనని. రాష్ట్ర భవిష్యత్తు, దేశ భవిష్యత్తు విద్యార్థులపైనే ఆధారపడి ఉంటుందన్నారు. నేటి విద్యార్థులే రేపటి డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లు, రాజకీయ నాయకులు, గొప్ప గొప్ప బిజినెస్ మ్యాన్స్ గా రూపుదిద్దుకుంటారన్నారు.మాక్ అసెంబ్లీ లాంటి కార్యక్రమం విద్యార్థులను రేపటి నాయకులుగా తీర్చిదిద్దడానికి సహాయపడతాయి. ఈరోజు విద్యార్థులే రేపటి తరానికి రాజకీయ నేతలుగా మారతారు. మాక్ అసెంబ్లీ సమావేశాలు ఎలా జరుగుతాయి. ప్రజల సమస్యలపై ఎలాంటి చర్చ జరుగుతుంది. దేశ ప్రజలకు అవసరమైన సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలతోపాటు చట్టాలు రూపకల్పన లాంటి పలు విషయాలపై విద్యార్థులకు అవగాహన కలిగిస్తాయి. ఇక్కడ ఉన్న విద్యార్థుల్లో రేపటి రోజున గొప్ప గొప్ప నాయకులుగా తయారవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీ ప్రసూన, డాక్టర్ ఆర్ అరుణ, స్వర్ణ కుమారి, ఉపాధ్యాయులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పౌరసమాచార అధికారిపై చర్యలు తీసుకోండి: చందు.



తప్పుడు సమాచారం ఇస్తూ, ధరఖాస్తుదారున్ని మోసం చేశారని, నాయుడుపేటకు చెందిన ఎస్ కె చందు చిట్టమూరు మండల రెవెన్యూ కార్యాలయమునకు సంబంధించిన పౌర సమాచార అధికారిపై చిట్టమూరు మండల తాసిల్దార్ కి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. నిర్ణీత గడువులో సమాచారం ఇవ్వకపోగా, పౌరసమాచార అధికారి స్వయంగా ధరఖాస్తుదారు అయిన ఎస్ కె చందుకి ఫోన్ చేసి మీరు కోరిన సమాచారం రెండువందల పేజీలకు పైగా ఉందని, కార్యాలయానికి వచ్చి తీసుకోమని చెప్పడంతో, 30 రోజులు పూర్తి అయినది కనుక తాను కోరిన సమాచారాన్ని ఉచితంగా ఇవ్వాలని, పైగా రిజిస్టర్ పోస్ట్ చేయమని ధరఖాస్తుదారుడు పౌర సమాచార అధికారిని కోరినట్లు తెలిసింది. కానీ పౌర సమాచార అధికారి కేవలం 12 పేజీలు మాత్రమే పోస్టు ద్వారా ధరఖాస్తుదారునికి పంపించినదానిపై ఎస్ కె చందు మండిపడ్డారు. ప్రభుత్వ అధికారిగా ఉండి, సక్రమమైన మార్గములో చట్టాన్ని అమలు చేయాల్సింది పోయి, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడడమే కాక, ధరఖాస్తుదారున్ని మోసం చేయడంపై చిట్టమూరు మండలం రెవిన్యూ అధికారికి ఎస్ కె చందు దీనిపై ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు. సమాచార హక్కు చట్టం మరియు మానవ హక్కుల సంఘాలలో పనిచేస్తున్న తనకే ఇలా చేయడం పట్ల ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని ఎస్ కె చందు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

## కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించిన డి.ఈ.ఓ



గోవిందు నవంబర్ 4:అనంతపురం జిల్లా విద్యా శాఖాధికారి ప్రసాద్ బాబు కళ్యాణదుర్గంలోని కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పదవ తరగతి విద్యార్థుల తో సమావేశమై పరీక్షలకు సన్నద్ధత పై ముఖ్య సూచనలు చేశారు. విలువలతో కూడిన విద్యను అభ్యసించి సమాజానికి పాటుపడాలని తెలిపారు. వినయంతో కూడిన విద్య మన భవిష్యత్తు ను తీర్చిదిద్దుతుంది అని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు గంధం శ్రీనివాసులు కి ప్రశంస.పాఠశాల నిర్వహణ ,క్రమశిక్షణ గొప్పగా ఉంది అని, గత పదవ తరగతి ఉత్తీర్ణత,అత్యధిక అడ్మిషన్ లు పట్ల సంతృప్తిని వ్యక్తపరుస్తూ ప్రధానోపాధ్యాయులు గంధం శ్రీనివాసులు ని డి.ఈ.ఓ ప్రసాద్ బాబు ప్రశంసించారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఏ.ఏం.ఓ మంజునాథ్, ఏ.ఎస్.ఓ శ్రీనివాసులు పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు త్రివిక్రమ్ రావు ,గోవింద్ రాజులు ,చిత్తయ్య ,ఎస్వీఆర్ ప్రసాద్ ,రాఘవేంద్ర ,సత్య ప్రసాద్ ,కిషోర్,వడ్లమూడి శీన తదితరులు పాల్గొన్నారు

## దోచుకోవడం-దాచుకోవడం: ఎస్ఆర్వో రేణిగుంట.




రేణిగుంట్,:నియమ నిబంధనలు నీళ్లలోకి, చట్టం గాల్లోకి అన్నట్లుగా ఉంది తిరుపతి జిల్లా రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అధికారుల పనితీరు. ప్రజల అవసరాలనే అవకాశంగా తీసుకుని, రిజిస్ట్రేషన్ ల పేరుతో దొరికినంత వరకు దోచేసి, జరభద్రంగా దాచేసుకుంటున్నారని స్థానికంగా పెద్ద ఎత్తున చర్చ నడుస్తుంది. రిజిస్ట్రేషన్ల కొరకు రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళుతున్న ప్రజలను దారి మళ్లించి, డాక్యుమెంట్ రైటర్లు అని చెప్పుకోబడుతున్న కొందరి మధ్యవర్తుల దగ్గరికి పంపించి, తద్వారా తెలివిగా భారీ మొత్తంలో ప్రజల దగ్గర నుండి వసూలు చేస్తున్నారని భాధితులే చెప్తున్నారు. రెవెన్యూ అధికారుల అనుమతులు తీసుకోవాల్సిన సందర్భాలలో కూడా మేమున్నాం చేసేస్తాం, మాకు ఇవ్వాల్సింది, జరగాల్సింది చూస్తే చాలు అన్నట్లుగా వ్యవహరిస్తున్న రేణిగుంట సబ్ రిజిస్టర్ కార్యాలయ సిబ్బంది అక్రమ సంపార్జన మూడు పువ్వులు ఆరు కాయలుగా వెలిగిపోతుంది. కళ్ళు పనిచేయని సి సి కెమెరాల పర్యవేక్షణలో సబ్ రిజిస్టర్ కార్యాలయం అధికారులకు రోజు రుచికరమైన భోజనం, నోరూరించే నోట్లకట్టలుతో సాఫీగా జరిగిపోతుంది కార్యాలయానికి వచ్చినవారే చెప్తుండటం గమనార్హం.

## ఈనెల 8వ తేదీన కళ్యాణదుర్గంలో శ్రీ భక్త కనసదాస జయంతోత్సవాలు

: కార్యక్రమంలో పాల్గొననున్న

రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్..



ప్రతినిధి బి గోవిందు నవంబర్ 4:ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, హిందూపురం ఎంపీ పార్థసారథి, జిల్లా ఎస్పీ పి.జగదీష్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, తదితరులు.అనంతపురం, నవంబర్ 04 ఈనెల 8వ తేదీన కళ్యాణదుర్గంలో శ్రీ భక్త కనసదాస 538వ జయంతోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుండగా, ఇందుకు సంబంధించి మంగళవారం కళ్యాణదుర్గం పట్టణంలోని కంబదూరు బైపాస్ రోడ్డు వద్ద ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, హిందూపురం ఎంపీ పార్థసారథి, జిల్లా ఎస్పీ పి.జగదీష్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, తదితరులు పరిశీలించారు.శ్రీ భక్త కనసదాస జయంతోత్సవాల కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్, తదితరులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం పట్టణంలోని కంబదూరు బైపాస్ రోడ్డు వద్ద శ్రీ భక్త కనసదాస 9 అడుగుల కాంస్య విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరణ చేయనున్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, ఎంపీలు, ఎమ్మెల్యే, ఎస్పీ, తదితరులు పరిశీలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ శ్రీ భక్త కనసదాస జయంతోత్సవాల కార్యక్రమం నిర్వహణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు సజావుగా చేపట్టాలన్నారు. లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు. 30 నుంచి 40 వేల మంది పాల్గొనేలా సభా ప్రాంగణం ఏర్పాటు, పార్కింగ్ ప్రాంతం గుర్తించడం, సభలోకి ప్రజల ఎంట్రీ, ఎగ్జిట్ జాగ్రత్తగా చేపట్టడం లాంటి అన్ని ఏర్పాట్లు స్పష్టంగా చూసుకోవాలన్నారు. డయాస్ మీద మినిట్ టు మినిట్ తయారు చేయాలని బిసి సంక్షేమ శాఖ డిడిని ఆదేశించారు. సర్వేయర్ తో అవసరమైన ప్రాంతాల గుర్తింపు చేపట్టాలన్నారు. ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, పార్థసారథి మాట్లాడుతూ అవసరమైన చోట బ్యారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ కంబదూరు సర్కిల్ లో స్థలాభావం ఇబ్బంది లేదని, అవసరమైతే మరింత పెంచుకోవచ్చున్నారు. కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించేందుకు అన్ని విధాలా సహకారం అందిస్తామన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సభ స్థలి వద్ద లోపల, బయట బ్యారికేడింగ్ చేయడం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ డిడి ఖుష్బూ కొఠారి, ఆర్డీఓ వసంతబాబు, డిఎస్పీ రవిబాబు, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్, తహసీల్దార్ భాస్కర్, ఆయా శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## కొత్త బోరు ఏర్పాటు చేయండి సారూ...



నెలబల్లి గ్రామ పంచాయితీ అధికారుల నిర్లక్ష్యానికి ఇదొక నిదర్శనం. ఎంతోకాలంగా తుప్పు పట్టిన నీటి బోరును ప్రజలు వాడుతున్నప్పటికీ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని గ్రామస్తులు తెలుపుతున్నారు. బోరు ఉపయోగించే సమయంలో ఎప్పుడు విరిగి పైన పడుతుందోననే భయం వెంటాడుతూనే ఉందని, వీలైంత త్వరగా కొత్త బోరును ఏర్పాటు చేయాలని దొరవారిసత్రం మండల పరిషత్ అభివృద్ధి అధికారులను నెలబల్లి గ్రామస్తులు కోరుతున్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చెకుముకి సైన్స్ సంబరాలు




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖ సహకారంతో జన విజ్ఞాన వేదిక (జెవివి) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చెకుముకి సైన్స్ సంబరాలు జరుగుతున్నాయి. దాంట్లో భాగంగా అరకు లోయ మండల కేంద్రంలోని మండల స్థాయి పోటీలు మంగళవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా చెకుముకి టాలెంట్ టెస్టులు నిర్వహించారు.ఈ పోటీలలో వివిధ పాఠశాలల విద్యార్థులు 36 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సైన్స్ ఎగ్జామ్స్ ప్రతిభను కనబరిచారు.పోటీల్లో ప్రతిభలో కనబరిచిన విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి భారతి రత్నం,ప్రధానోపాధ్యాయులు టి మోహన్ రావు చేతుల మీదుగా సర్టిఫికెట్లు,బహుమతులు ప్రదానం చేయబడ్డాయి.విద్యార్థులు తమ శాస్త్రీయ అవగాహన, ఆవిష్కరణా ప్రతిభ, మరియు సృజనాత్మక ఆలోచనను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారి భారతి రత్నం,ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం టీ మోహన్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు విద్యార్థులకు శాస్త్రవిజ్ఞానం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.పనికిరాని సోషల్ మీడియా వేదికలపై సమయాన్ని వృథా చేయకుండా, స్కూల్ స్థాయి నుండే విలువైన సమయాన్ని మీ విద్యాభ్యాసానికి వినియోగించుకుంటు భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు.మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు త్వరలో జరిగే జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు పోటీలలో పాల్గొని,రాష్ట్ర స్థాయికి అర్హత సాధిస్తారని తెలిపారు.ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జిల్లా సహాయ కార్యదర్శి డా సుబన్ బోద్నాయక్ మాట్లాడుతూ చెకుముకి సైన్స్ సంబరాలు విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, ప్రశ్నించే ధోరణి, పరిశోధనా మనోభావాన్ని పెంపొందించడానికి రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ప్రజా విజ్ఞాన యజ్ఞం అన్నారు.జిల్లా ఉపాధ్యక్షులు,డిగ్రీ కాలేజ్ లెక్చరర్ కె బాలరాజు మాట్లాడుతూ,ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ, గిరిజన విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, సైన్స్ వైపు కొత్త మార్గాలను చూపిస్తాయన్నారు.కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు మహేష్,విద్యార్థులు,జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు ఎస్ నాగభూషణం, పి రత్నా కుమార్,వివిధ పాఠశాలల నుంచి సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
తెలంగాణ
www.localguidenews.com

బుధవారం -05- నవంబర్-2025

## చిత్తూరు కోర్టుకు కుప్పం టీడీపీ నేతలు



కుప్పం,/ కుప్పం నియోజకవర్గానికి చెందిన టీడీపీ ముఖ్య నేతలు మంగళవారం జిల్లా కోర్టులో హాజరయ్యారు. ప్రతిపక్ష నేత హోదాలో నారా చంద్రబాబు నాయుడు రామకుప్పం మండలంలోని కొల్లుపల్లి గ్రామంలో పర్యటించినప్పుడు చోటు చేసుకున్న ఘటనల నేపథ్యంలో వారిపై పలు కేసులు నమోదయ్యాయి. ఈ కేసులకు సంబంధించి మంగళవారం టీడీపీ నేతలు జిల్లా కోర్టులో హాజరైన వారిలో గౌనివారి శ్రీనివాస్, రాజు కుమార్, శాంతరాం, సత్యేంద్ర శేఖర్, జకీర్, మంజునాథ్, అప్పు ముకేష్, మునెప్ప, లోకేష్, చెక్కు నాతం మని, ఎల్లప్ప తదితరులు హాజరయ్యారు.

## గూడూరు లో యూరియా కొరతలేదు :అగ్రి ఏడి గోపీ నాయక్



పత్రికా ప్రకటన

ఈరోజు అనగా 04 /11 /2025 తేదిన ఆంధ్రజ్యోతి గూడూరు ఎడిషన్ పేపర్ నందు గూడూరు వ్యవసాయ కార్యాలయం వద్ద కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన చేసినట్లుగా ప్రకటన వచ్చినది. కానీ గూడూరు వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో యూరియా పొందేందుకు గుర్తింపు కార్డులు 80% శాతం రైతులకు ఇవ్వడం జరిగినది. మిగతా 20% శాతం కార్డులు కూడా రెండు మూడు రోజుల్లో అందరూ రైతులకు ఇవ్వడం జరుగుతుంది. గూడూరు వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో నారుమడులు ఈనెల 15 తర్వాత పోస్తారు. గూడూరు వ్యవసాయ డివిజన్లో ప్రస్తుతం 250 మెట్రిక్ టన్నులు యూరియా ప్రైవేట్ మరియు PACs మరియు RSK's లో నిలువ ఉంది. ఈ రబీ సీజన్ కు నర్సరీ నుండి తగినంత యూరియా అందుబాటులో ఉంచడం జరుగుతుంది. కావున రైతులు యూరియా కోసం ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదు.

వ్యవసాయ సంచాలకులు(రెగ్యులర్)
సహాయ వ్యవసాయ సంచాలకులు (R)
గూడూరు, తిరుపతి జిల్లా.

గూడూం తిరుపతి జి ల్లా, గూడూరు లో యూరియా కొరతలేదని, పంటలకు కావాల్సినంత యూరియాఅందు బాటులో ఉందని గూడూరు వ్యవసాయ సహాయ సంచా. లకులు గోపి నాయక్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశా రు. గోపి నాయక్ మాట్లాడు తూ, ఈ రోజు అనగా 04 వ తేది ఆంధ్రజ్యోతి



గూడూరు ఎడిషన్ నందు, గూడూరు వ్యవసాయ కార్యాలయం నందు యూరియా కొరత ఉన్నట్లు, రైతు కూలీ సం. ఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టినట్లుగా పేపర్ ప్రకట. న వచ్చింది. కానీ గూడూరు వ్యవసాయ సబ్ డివిజన్ ప రిధిలో యూరియా పొందేం దుకు గుర్తింపు కార్డులు 80% రైతులకు ఇవ్వడం జరిగింది. మిగతా 20% రైతులకి కూడా మరో రెండు మూడు రోజుల్లో యూరియా కార్డులను ఇవ్వ డం జరుగుతుంది.యూరియా బ్లాక్ మార్కెట్లోకి వెళ్లకుండా రై తులందరికీ యూరియా కార్డు లను అందజేయాలని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రిఅచ్చం నాయుడు ఆదేశించారన్నారు. ప్రస్తుతం గూడూరువ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో నారుమ డులు ఈ నెల 15 తర్వాత పో స్తారు. మన గూడూరు వ్యవ సాయ సబ్ డివిజన్లో 250మెట్రి క్ టన్నుల యూరియా ప్రైవేట్, వ్యవసాయ సహకార పరపతి సంఘం, రైతు భరోసా కేంద్రాల లో నిలువ ఉంది. ఈ రబీ సీజ న్ కు నర్సరీ నుండి తగినంత యూరియా అందుబాటులో ఉంచడం జరుగుతుంది. ప్రతి ఒక్క రైతుకు యూరియా అం దజేయాలన్నదే కూటమి ప్రభు త్వ దేయమని వ్యవసాయ స హాయ సంచాలకులు తెలియ జేశారు.కావున రైతులు యూ రియా కోసం ఎలాంటి ఆందోళ న చెందనవసరం లేదని గూ డూరు వ్యవసాయ సహాయ సంచాలకులు గోపి నాయక్ ప త్రికా ప్రకటన ద్వారా తెలియజే శారు.

## రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ వారి చే కీళ్లవాతంతో బాధపడుతున్న వ్యక్తికి వైద్య సదుపాయం




):తిరుపతి జి ల్లా రాజనేని రామానాయుడు ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా 04వ తేది న గూడూరు పట్టణానికి చెందిన వెందోటి దిలీప్ అనే వ్యక్తి కీళ్ళ వాతం తో బాధప డుతుండడంతో రాజనేని రా మానాయుడు చారిటబుల్ ట్రస్ట్ కి 2017 లో దిలీప్ సమ స్య సాక్షి పేపర్ లో వచ్చిన క. థనం ద్వారా తెలుసుకొని వై ద్యం చేయించటం జరిగింది, నడవలేక వీల్ చైర్ లో ఉన్న దిలీప్ లేచి తన పని తానుచే సుకుంటూ, చదువుకుంటన్నా డు, అప్పటి నుంచి ప్రతి ఆరు నెలలకు ఒక్కసారి హైదరాబా ద్ అపోలో హాస్పిటల్ కి వచ్చి చెక్ చేయించు కోవాలి, మన ట్రస్ట్ ద్వారానే 2017 నుంచి వై ద్యఖర్చులకు ఆర్థిక సహాయం చేస్తున్నాము, ఈరోజు కూడా హైదరాబాద్ అపోలో హాస్పిట ల్ లో వైద్యం చేయించి, ఆరు నెలలకు సరిపడా మందులు ఇవ్వటం జరిగిందని ట్రస్టు వ్య వస్థాపక అధినేత రాజనేని శ్రీని వాసులు నాయుడు తెలియజే శారు.

## టెట్ పరీక్ష పై ఉపాధ్యాయులు ఆందోళన చెందకండి.



నార్పల: నోబుల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. రవి ఆధ్వర్యంలో నార్పల మండలంలో మంగళవారం ఉపాధ్యాయులు నుంచి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టెట్ పరీక్ష పై ఆందోళన చెందనవసరం లేదని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలపై నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ప్రభుత్వంతో చర్చించి సమస్యలు పరిష్కారానికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు యమ్. సురేంద్రబాబు, ఆర్.రమేష్ నాయుడు,సి. ఓబిలేసు మరియు ఎస్. యమ్. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులు జాబితాను రైతు సేవా కేంద్రంలో ప్రదర్శన..

**గూటాల, కొత్త పట్టిసీమ గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం ..**

**పోలవరం మండలంలో 1670 ఎకరాలు నష్టపోయిన పంటను గుర్తించాం..**

**మండల వ్యవసాయ అధికారి కే రాంబాబు..**



పోలవరం, ⁻)తుఫాన్ ప్రభావంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పోలవరం మండలంలో నష్టపోయిన పంట పొలాలకు సంబంధించి రైతులు యొక్క జాబితాను మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో సామాజిక తనిఖీ నిమిత్తం రైతులతో గ్రామసభ ఏర్పాటు చేసి పేర్లు చదివి సంబంధిత జాబితాను ప్రదర్శించడం జరిగిందని పోలవరం మండల వ్యవసాయ అధికారి కే రాంబాబు. మంగళవారం రబీ సేజనకు సంబంధించి గూటాల , కొత్త పట్టిసీమ గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించి పడిపోయిన వరి పంటలను నిలబెట్టి కట్టుకోవడం, తెగుళ్ళ వ్యాప్తి చెందకుండా ఫంగిసిడ్స్ పిచికారి చేయటం, రబీ సేజనకు సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాలపై , మద్దతు ధర తదితర విషయాలపై అవగాహన కల్పించడం జరిగిందని ఎం ఏ ఓ తెలిపారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కే రాంబాబు మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన పంట పొలాలను ప్రభుత్వం ఆదేశాలతో గ్రామస్థాయి కమిటీ క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎన్యుమరేషన్ చేయించడం జరిగిందన్నారు.33 శాతం కంటే ఎక్కువ నష్టపోయిన పంట పొలాలను మాత్రమే పరిగణలోకి తీసుకుని జాబితాను తయారు చేసి రైతు సేవా కేంద్రాల వద్ద ప్రదర్శించడం జరిగిందన్నారు. మండలంలో తొమ్మిది గ్రామాల్లో నష్టపోయిన పంటలను గుర్తించడం జరిగిందని వరి, మినుము, పత్తి పంటలను 1431 మంది రైతులకు గాను 1670 ఎకరాలు ఎన్నుమరేషన్ చేయడం జరిగిందని వరి 743 మంది రైతులకు గాను 602 ఎకరాలు, 688 మంది రైతులకు గాను 1042 ఎకరాలు మినుములు,14 మంది రైతులకు గాను 25 ఎకరాలు పత్తి రైతులను లెక్కించడం జరిగిందన్నారు. రైతు సేవ కేంద్రాలలో ప్రదర్శించిన జాబితాను రైతులు పరిశీలించి అనర్హుల జాబితాను గుర్తించిన అర్హులైన రైతులు పేర్లు జాబితాలో లేకపోయినా నవంబర్ 5వ తేదీ సాయంత్రం లోపు సంబంధిత రైతు సేవా కేంద్రం సిబ్బందికి సమాచారం తెలియజేసినచో ఆయా రైతులకు సంబంధించి నష్టపోయిన పంట పొలాలను పరిశీలించి అర్హులు అయితే జాబితాలో పేరు నమోదు చేయడం జరుగుతుందని ఈ విషయాన్ని మండలంలోని రైతులందరూ గమనించి సహకరించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి కోరారుఈ కార్యక్రమంలో జనసేన మండల కన్వీనర్ గునపర్తి చిన్ని, కొత్త పట్టిసీమ సొసైటీ అధ్యక్షులు పూడి వెంకట్రావు, గుటాల పంచాయతీ ప్రెసిడెంట్, రైతులు, రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## గుడిపల్లి రేస్కో కార్యాలయం సందర్శించిన తులసినాథ్



కుప్పం నియోజకవర్గం గుడిపల్లి మండలంలోని రేస్కో కార్యాలయాన్ని మంగళవారం నాడు కుప్పం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ తులసి నాథ్ సందర్శించారు ఈ క్రమంలో ఆయన రెస్కో డైరెక్టర్ హోదాలో కార్యాలయంలోని వివిధ రికార్డులను పరిశీలించి సూచనలు సలహాలు అందించారు. అదేవిధంగా రెస్కో కార్యాలయానికి... కార్యాలయం చూపు బోర్డు లేదని కావున వెంటనే ఏర్పాటు చేయాలని ఏఈని ఆదేశించారు. ఈ క్రమంలో రైతుల సాధక బాధలు విచారించి తెలుసుకున్నారు.

## ద్రావిడ వర్శిటీలో ఈ నెల 7న జాబ్ మేళా




క్): 1యం 1బి, గ్రీన్ స్కిల్ అకాడమీ వారి ఆధ్వర్యంలో మొట్టమొదటిసారి ప్రతిష్టాత్మకంగా ద్రావిడ విశ్వవిద్యాలయం నందు నవంబర్ 7 తారీకున మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నారు. ముందుగా 5, 6 తారీకున ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకొని 7 తారీకున ఇంటర్వ్యూకి హాజరుకావాలని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎం. దొరస్వామి, రిజిస్ట్రార్ ఆచార్య వి. కిరణ్ కుమార్ తెలియజేశారు. కావున ఈ అవకాశాన్ని కుప్పంలోని విద్యార్థినీ విద్యార్థులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ముచ్చిక తేజనాద్ దొర పుట్టినరోజు సందర్భంగా సంవత్సరం పాటు అంగన్వాడి లలో చిక్కిలు పంపిణీ..

పోలవరం ఆప్తమిత్ర స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్

ముచ్చిక రంజిత్ కుమార్ దొర..



⁻)పోలవరం ఆప్తమిత్ర స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ముచ్చిక రంజిత్ కుమార్ దొర కుమారుడుముచ్చిక తేజనాద్ దొర పుట్టినరోజు సందర్భంగాపోలవరం మండలం చేగొండపల్లి, సింగన్నపల్లి, మామిడి గొంది గ్రామాలలో గల అంగన్వాడి కేంద్రాలలో విద్యార్థులకు వేరుశనగ చిక్కిలను పంపిణీ చేశారు. అదేవిధంగా ఒక సంవత్సరం పాటు ప్రతిరోజు చేగొండపల్లి, సింగన్నపల్లి, మామిడి గొంది గ్రామాలలో గల అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు చిక్కిలు ఇవ్వనున్నట్లు ఆప్తమిత్ర స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ముచ్చిక రంజిత్ కుమార్ దొర తెలిపారు. గతంలో కూడా ఈ అంగన్వాడి కేంద్రాలలో పిల్లలతో పాటు బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు ఒక సంవత్సరం చిక్కీలు ఇవ్వడం జరిగిందనిఅయితే ప్రస్తుతం ప్రభుత్వం బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తుందనిఅందుచేత అంగన్వాడి పిల్లలకు మాత్రమే ఈ సంవత్సరం అందిస్తున్నట్లు తెలిపారు. ఉన్నంతలో ఎదుటి వారికి సహాయం చేయడంలోఆనందం ఆత్మసంతృప్తి ఉంటాయని అందుచేత సంవత్సరం పాటు తమకు తోచిన విధంగా విద్యార్థులకు చిక్కిలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి టీచర్లు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే పాశిం ఆదేశాలతో మెంతో తుఫాన్ బాధితులు "గిరిజనులు" 17 కుటుంబాల కు నగదు పంపిణీ



:తిరుపతి జి ల్లా గూడూరు రూరల్ పరిధిలో ని దివి పాలెం సచివాలయం 1 సంబందించి చవటపాలెం గిరి జనులకు "యానాదులకు" 17 కుటుంబాల వారికి మెంతో తు ఫాన్ కారణంగా మూడు రోజు లు కురిసిన భారీ వర్షాలకు చె రువు కలుజులు, వాగులు పొం గి గిరిజన కాలనీ మీద ప్రవహిం చడం వలన గిరిజనుల ఇళ్లలో కి నీరు చేరడం తో రెండు ,మూ డు రోజులు గిరిజనులు ఇబ్బం దులు పడినారు వారికి ఎన్డీఏ ప్రభుత్వం, గూడూరు శాసన స భ్యులు డాక్టర్ పాశం సునీల్ కు మార్ ఆదేశాల మేరకు గూడూ రు మండల తాసిల్దార్ సూచన ల మేరకు తుఫానుకు ఇబ్బం దులు పడిన 17 కుటుంబాల వారికి జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రా సిటీ మానిటరింగ్ సభ్యులు ఏసు పాకు పెంచలయ్య, దివి పాలెం పంచాయితీ టిడిపి పా ర్టీ అధ్యక్షులు, గూడూరు డివి జన్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ స భ్యులు రావూరు సురేంద్ర, రెవె న్యూసిబ్బంది ,సచివాలయ సి బ్బంది అందరూ కలిసి బాధిత కుటుంబాలకు నగదు పంపిణీ చేయడం జరిగింది. రెండు రో జుల క్రితం ఈ17 కుటుంబాల వారికి బియ్యం ఎర్రగడ్డలు, ప ప్పులు అన్నీ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాసరి చంద్రశేఖర్, పాల్గొనడం జరిగింది.

## నేడు కళ్యాణదుర్గం నియోజకవర్గం బాలవెంకటాపురం గ్రామంలో జి.నిజంవాలి అధ్యక్షతన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం..



గోవిందు నవంబర్ 4:మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు.మాజీ ఎంపీ పీఏసీ సభ్యులు కళ్యాణదుర్గం సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య ఆదేశాల మేరకు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమంలో భాగంగా కళ్యాణదుర్గం నియోజకవర్గం బాలవెంకటాపురం గ్రామంలో నిజంవాలి అధ్యక్షతన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇమంవలి,జి.సర్దార్, జి ఖలీల్ కె నూర్ మహమ్మద్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు

## జె.వి.ఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్ కు శుభాకాంక్షలు ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్



:సత్తుపల్లి పట్టణం సింగరేణి జె.వి.ఆర్ ఓసి ప్రాంగణంలో జె.వి.ఆర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్ అడిషనల్ జనరల్ మేనేజర్ గా ప్రమోషన్ పొందిన సందర్భంగా ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ పాల్గొని అడిషనల్ జనరల్ మేనేజర్ ప్రహ్లాద్ ను అభినందిస్తూ పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. సింగరేణి సంస్థ ప్రగతికి వెన్నెముకగా నిలిచే కార్మిక వర్గానికి మెరుగైన ప్రయోజనాలు కల్పిస్తూ నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాల సాధనలో స్ఫూర్తి దాయకమైన విజయాలతో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించారని సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతికుమార్ అభినందిస్తూ సింగరేణిలోనే అత్యధికంగా జే.వి.ఆర్ ఓసి నుండి సుమారు 15 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధనకు అధికారులు , ఉద్యోగుల సమన్వయంతో జే.వి.ఆర్ ఓసి వార్షిక లక్ష్యం ఉత్పత్తి సాధనకు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. అదేవిధంగా సత్తుపల్లి సింగరేణి ప్రభావిత ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి పై అధికారులతో సంప్రదించి ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్ , బాలాజీ ఫిట్ సెక్రటరీ కిష్టారం ఓసి , నాగేశ్వరరావు ఫిట్ సెక్రటరీ జే.వి.ఆర్ సి.హెచ్.పి , జే.వి.ఆర్ ఓసి మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ ఖాజా మొయినుద్దీన్ , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ , రఘువీర్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేందర్రావు , నాయకులు సందీప్ , రషీద్ , రఫీ , మురళి , శివ , మొయినుద్దీన్ , రాంసింగ్ , ఇక్బాల్ , శ్రీకాంత్ , మంగీలాల్ , సాదిక్ , షట్రకు బాబు , రాంబాబు , రవి శంకర్ , గోపి , దాసరి శ్రీనివాస్ , బాలకృష్ణ , చెరుకు రాజు , మోసిన్ ఇతర ముఖ్య నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ గెలుపుకై కాంగ్రెస్ నాయకులజోరుగా ఇంటింటి ప్రచారం..

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ గెలుపు కోసం మంగళవారం టిపిసిసి అధ్యక్షులు





ఆదేశాల మేరకు టిపిసిసి రాష్ట్ర ఓబిసి ఉపాధ్యక్షులు రాజమూ రి శ్రీనివాసులు సోమాజిగూడ ఏరియాలో కాంగ్రెస్ నాయకులు కలిసి ప్రచారం చేశారు. ఈ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి ప్రజలు గెలిపించాలని వారు కోరారు. జోరుగా ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకుడు అమృతం, పులి శ్రీనివాస్, మెరుగు శ్రీనివాస్, వెంకటరమణ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకై ఎమ్మెల్యే జోరుగా ప్రచారం..



దేవరకద్ర జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ గెలుపు కోస మై స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, మంగళవారం ఎర్రగడ్డ డివిజన్ లోని గడప గడపకు తిరుగుతూ జోరుగా ప్రచారం చేశారు. అభివృద్ధి జరగాలంటే చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఆ ఏరియాలో ఎమ్మెల్యే వినూత్నంగా ప్రచారం చేసి ఓటర్లను ఆకర్షించారు.ఎమ్మెల్యే వెంటా మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభానికి సిద్ధంగా ఉన్న కోర్టు భవనం..



దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో కోర్టు భవనం ప్రారంభానికి సిద్ధంగా ఉన్నది. కోర్టు భవనము అన్ని హంగులతో ముస్తాబైనది. త్వరలోనే కోర్టు భవనము ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని నాయకులు తెలిపారు. దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రానికి కోర్టు భవనం రావడం ఎంతో శుభ



సూచకమని దానితోపాటు సబ్ రిజిస్టర్ కార్యాలయం, ఎక్సైజ్ కార్యాలయం, పోలీస్ సర్కిల్ కార్యాలయము, వస్తే ఇంకా బాగుంటుందని నాయకులు ప్రజలు అంటున్నారు.ఈ మూడు కొత్త కార్యాలయాలు కూడా వచ్చేందుకు స్థానిక ఎమ్మెల్యే ఎంతో కృషి చేయడం జరుగుతుందని నాయకులు తెలిపారు.

## బీజాపూర్ జాతీయ రహదారి పనులు వెంటనే ప్రారంభించి, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

చనిపోయిన మృతుల కుటుంబాలకు

25 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కాడిగళ్ల భాస్కర్




చేవెళ్ల నియోజకవర్గం )చేవెళ్ల : మంగళవారం రోజు సిపిఎం, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అప్ప జంక్షన్ నుండి మన్నెగూడ వరకు వెంటనే రోడ్డుపనులు ప్రారంభించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్ మాట్లాడుతూ నిన్న జరిగిన ప్రమాదం అందరి హృదయాలను కలచివేస్తోందని అన్నారు. బీజాపూర్ జాతీయ రహదారి పై పడిన గుంతలను వెంటనే పూడ్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్జిటిలో స్టే తొలగిపోయిందని ప్రకటించిందని, వెంటనే రోడ్డు పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు అనాథలు అయ్యారని ఆ పిల్లల సంరక్షణ పూర్తి బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని అన్నారు. పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రులకు కడుపుకోత మిగిలిందని అన్నారు. మృతి చెందిన కుటుంబాలకు 25 లక్షల ఎక్స్రేషన్ చెల్లించాలని గాయపడిన వారికి పది లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు స్పందించి అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ వరకు నాలుగు లైన్ల రోడ్డు వెంటనే పూర్తి అయ్యేలా కృషి చేయాలని అన్నారు. లేని పక్షంలో ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీశ్, సిపిఎం పార్టీ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్, అధ్యక్షుడు శ్రీనివాస్ సిఐటియు ట్రాన్స్పోర్ట్ యూనియన్ అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి నవాజ్, కోశాధికారి శ్రీశైలం, ఉపాధ్యక్షులు వెంకట్రాములు, మహేందర్, ఊరెళ్ళ రాజు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్ తెలంగాణ

బుధవారం -05- నవంబర్-2025

## : గడ్డి మందు తాగి హాస్టల్ విద్యార్థుల ఆత్మహత్యాయత్నం.. కారణం ఇదే!



కరీంనగర్ జిల్లా, ):జమ్మికుంట పట్టణంలో చోటుచేసుకున్న విషాద ఘటన స్థానికంగా కలకలం రేపింది. ప్రైవేట్ స్కూల్‌కు చెందిన ఇద్దరు హాస్టల్ విద్యార్థులు ు రామ్ చరణ్, చరణ్ ు గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు.వివరాల్లోకి వెళ్తే, హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్న ఈ ఇద్దరు విద్యార్థులు సోమవారం బయటకు వెళ్లి ధూమపానం చేసినట్లు ఉపాధ్యాయులకు సమాచారం అందింది. దీనిపై



ఉపాధ్యాయులు వారిని మందలించి, తల్లిదండ్రులను పిలిపించాలని ఆదేశించినట్లు తెలుస్తోంది.ఈ విషయాన్ని భయపడి, రాత్రి సుమారు 12 గంటల సమయంలో ఇద్దరూ గడ్డి మందు తాగి ప్రాణాలు తీసుకునే ప్రయత్నం చేశారు. పరిస్థితిని గమనించిన యాజమాన్యం వెంటనే స్పందించి, వారిని జమ్మికుంట సంజీవని హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందజేస్తోంది.ఈ ఘటనపై విద్యార్థి సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. "యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే ఈ ఘటన జరిగింది" అంటూ ఆందోళన వ్యక్తం చేస్తూ, పాఠశాల ముందు ధర్నా చేపట్టాయి.

## కార్తిక రెండవ వారం సందర్భంగా గౌరీ పరమేశ్వరునికి ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు



చిన్నంబావి కార్తిక మాసం రెండవ వారం సందర్భంగా శ్రీ శ్రీ రామాలయం టెంపుల్ ఆలయంలో ఉసిరి చెట్టు కింద వనభోజనం రథం పెద్ద మారూర్ గ్రామ ప్రజల సహకారంతో వనభోజనం కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది వివిధ దాతల సహకారంతో దేవాలయ సంఘం ఆధ్వర్యంలో భక్తులుచే ఘనంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహి చారు ఉదయం నుండి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించ ుకున్నారు ఆలయ అర్చకులు ప్రసాద్ శర్మ స్వామివారికి మారేడు దళాలతో అభిషేకం అర్చన ప్రత్యేక పూజలు చేశారు అలాగే ఉసిరి చెట్టు కింద వనభోజనాలు కార్తిక



సోమవారం సందర్భంగా మారేడు దళలతో పూజించడం శివునికి అత్యున్నత ప్రీతి కరమని భావించి భక్తులు ఆరాధనతో పాల్గొన్నారు ఆలయం ప్రాణంగం "హర హర మహాదేవ" వినాదాలతో మార్మోగింది మహిళలు దీపాలు వెలిగించి పత్రాలు నిర్వర్తించారు ఈ కార్యక్రమంలో దేవలయ కమిటీ సభ్యులు బి రమణయ్య, శివ రెడ్డి, వెంకటేశ్వర్ రావు, బి శ్రీనివాసులు, లొంక సత్యమ్మ, టి బాలస్వామి జగ్గారి భగవంతు రెడ్డి జనార్దన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నరేందర్ గౌడ్ కోంటి శివ వడ్ల బిచ్చన్న చట్టమోని ఆంజనేయులు శివ స్వామి జెడ్ బాల్ రెడ్డి శివ స్వామి అయ్యప్ప స్వాములు లక్ష్మి పల్లి గ్రామ స్వాములు ఎద్దుల మహేశ్వర్ రెడ్డి భాస్కర్ సురేష్ బి సురేష్ చరణ్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు

## మాగంటి సునీత గోపీనాథ్ గెలుపుకై మాజీ ఎమ్మెల్యే ఆల ప్రచారం..

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో బి ఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగంటి సునీత గోపీనాథ్ గెలుపుకై





ఆమెకు మద్దతుగా స్థానిక మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మంగళవారం షేక్ పేట్ డివిజన్లో జోరుగా ఇంటింటి ప్రచారం చేశారు. ఈ డివిజన్లో నివాసం ఉంటున్న నియోజకవర్గ బంజారా సోదరులతో ఆలమాట్లాడి కారు గుర్తుకు ఓటు వేసి మాగంటి సునీత గోపీనాథ్ ను గెలిపించాలని ఆయన కోరారు. అలాగే రహమత్ నగర్ డివిజన్ పరిధిలో ప్రచారంలో పాల్గొని అక్కడ బూత్ ఇన్చార్జ్‌తో సమావేశం నిర్వహించి మాగంటి సునీత గోపీనాథను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

## పోలీసుల పని తీరు మారేనా....? -జిల్లాలో పెరుగుతున్న వరుస దొంగతనాలు.

-దొంగలను పట్టుకున్నది లేదు రికవరీ చేసింది లేదు.-పోలీస్ వ్యవస్థపై సన్నగిల్లుతున్న నమ్మకం.

-బెజ్జూర్ నగల షాపు దొంగ దొరికేనా..?-బెజ్జూర్ మండల కేంద్రంలో రెండు సంవత్సరాలు ముగియకముందే ఐదు దొంగతనాలు.-దొంగతనం జరిగినప్పుడల్లా జాగిలాలని తెచ్చి, ఊరేగింపుడే తప్ప, దొంగలను పట్టుకోవడం లేదు.

-ఆ దొంగతనాలు చేస్తున్న వ్యక్తులు, పోలీసుల కనుసన్నల్లో ఉన్నారని, బెజ్జూరు మండలంలోని ప్రజల్లో గుసగుసలు.



బెజ్జూర్ మండల కేంద్రంలో దొంగతనాలు జరిగిన షాపులు.

బెజ్జూర్: / జాయింట్ ఆదిలాబాద్ రిపోర్టర్ రమేష్ కొట్రంగి.:కొమురంభీం (అసిఫాబాద్) జిల్లా మారుమూల మండల ప్రాంతమైన బెజ్జూరు మండలంలో దొంగతనాలు చాలా పెట్రేగిపోతున్నాయి. కొముంరభీం (ఆసిఫాబాద్) జిల్లాలో రోజురోజుకు దొంగతనాలు పెరిగి పోతుండడంతో, ప్రజల్లో ఒకింత భయాందోళన నెలకొందని అక్కడి ప్రజలు వాపోతున్నారు. అట్టి దొంగతనాలను పోలీసు శాఖ అరికట్టడంలో వైఫల్యం చెందారని ఆరోపణలు ఉన్నాయి. దీంతో ప్రజల్లో ఉన్న వ్యవస్థపై నమ్మకం లేకుండా పోతుందని, పక్షంలో ఎక్కడో ఒకచోట వరుస దొంగతనాలు నిత్య కృత్యంగా మారిన అయినప్పటికీ దొంగలను పట్టుకోవడంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, జిల్లా ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి విశాలపై చిన్న చిన్న దొంగతనాలపై, ఆరా తీయగా, చిన్న చిన్న దొంగతనాల వ్యక్తులు దొరుకుతూనే ఉన్నారు కానీ, ఈ రెండు సంవత్సరాలలో బెజ్జూరు మండల కేంద్రంలో ముఖ్యంగా ప్రధాన దుకాణాలలో మరియు మినీ ఎటిఎం సెంటర్లలో, నగల షాపులలో ఫర్టిలైజర్ షాప్ లలో చాలా దొంగతనాలు జరిగాయి. ఇట్టి విషయాలపై సంబంధిత బెజ్జూరు మండలం పోలీస్ అధికారులకు ఆ యొక్క బాధితులు ఫిర్యాదు చేయడంతో, ఆ ఫిర్యాదులను స్వీకరిస్తున్నారే తప్ప, చిన్నచిన్న దొంగతనాలు జరుపుతున్న వ్యక్తులను కూడా పట్టు కోలేకపోతున్నారు. వాటికి అనుగుణంగా సిసి పుట్టేజులు ఉన్నాగాని, పోలీస్ అధికారులు ఆ దొంగలను పట్టుకోలేకపోతున్నారు. ఇట్టి విషయంపై తక్షణమే బెజ్జూర్ మండల పోలీస్ సిబ్బంది మరియు పోలీస్ అధికారులు మరియు కొమరం జిల్లా పోలీసులు డిపార్ట్మెంట్ తక్షణమే స్పందించి, ఇలాంటి దొంగలను పట్టుకోవాలని బెజ్జూరు మండల ప్రజలు వాపోతున్నారు. రేపటి రోజు మామా దుకాణాలలో కూడా దొంగతనాలు అయితే వాటిని కూడా వదిలేస్తారా...? అని ప్రశ్నిస్తున్నారు.. ముఖ్య మైన విషయం ప్రజల్లో పోలీసులపై చాలా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పోలీస్ అధికారుల కనుసైగల్లోనే ఆ దొంగలు పనిచేస్తున్నారని, అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇన్ని దొంగతనాలు జరిగిన పోలీసులు ఒక్క దొంగనైనా ఎందుకు పట్టుకోవడం లేదు అంటూ ప్రజల్లో గుసగుసలు వినబడుతున్నాయి. గతంలో జరిగిన దీక్షిత ఫర్టిలైజర్ గానీ, గణేష్ షాపు గాని, పక్కనే ఉన్న మిని ఎటిఎం సెంటర్ గాని, మరియు తాజాగా జరిగిన ఏలేశ్వరం జువెలరీ దుకాణంలో గాని, ఇన్ని దొంగతనాలు జరిగిన ఏ ఒక్క దొంగతనంపై కూడా ఏ ఒక్క పోలీసు అధికారి కూడా దొంగని పట్టుకోలేక పోయారు. కాబట్టి మండల ప్రజలు పోలీసులపై చాల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు



సోఫోటాఫ్ లకు ఫోటోలకు పోజులిస్తున్న పోలీసులు.



## చేవెళ్ల మిర్జాగూడ బస్సు ప్రమాద ఘటన అత్యంత విషాదకరం

-ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 15 మందిని పరామర్శ

-మరణించిన కుంటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి

పాలకుల నిర్లక్ష్యమే ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థుల్ని, పేద ప్రజల్ని బలి చేసింది

వరుస ప్రమాదాలు జరుగుతున్న పాలకులకు కనబడడం లేదా...?

బస్సు ప్రమాద ఘటనలో 19 మందికి పైగా మరణించడం చూస్తుంటే హృదయం చలిస్తుంది

మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి

-ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ



చేవెళ్ల నియోజకవర్గం చేవెళ్ల మిర్జాగూడ బస్సు ప్రమాద ఘటన అత్యంత విషాదకరమైందని, రోడ్డు విస్తరణ పనులపై పాలకుల నిర్లక్ష్యమే ప్రజల ప్రాణాలను బలి తీసుకుందని, బస్సు ప్రమాదంలో 19 మందికి మరణించడం చాలామంది గాయాలపాలవ్వడం చూస్తుంటే హృదయం చలించిపోతుందని, మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని క్షతగాత్రులైన ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ డిమాండ్ చేశారు. చేవెళ్ల ప్రభుత్వం ఆసుపత్రి, పట్నం మహేందర్ రెడ్డి మెడికల్ కాలేజీ లో చికిత్స పొందుతున్న వారిని పరమర్శించారు. డాక్టర్ లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. చేవెళ్ల బస్సు ప్రమాద ఘటనకు సంబంధించి ఎమ్మార్పీఎస్ పరంగా దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, ఇదివరకు ప్రమాదాలు జరుగుతున్న, ప్రజల ప్రాణాలు పోతున్న పాలకుల పట్టింపులేని ధోరణి, తీవ్రమైన నిర్లక్ష్యమే ఈ ప్రమాదానికి కారణమని మరలా ప్రమాదాలు జరగకుండా ఇప్పటికైనా ఆ రోడ్డు విస్తరణ పనులను తక్షణమే పూర్తిచేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ సంతాప ప్రకటన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో నిండు భవిష్యత్తు ఉన్న విద్యార్థులు, తమ కుటుంబ పోషణ కోసం శ్రమించే పేద వర్గాల ప్రజలు టిప్పర్ బస్సు ప్రమాదంలో మరణించడం బాధాకరమని అన్నారు. ఈ మరణాలకు పాలకులే బాధ్యత వహించాలని చనిపోయిన కుటుంబాల ఆత్మఘోషను చూసైనా కళ్ళు తెరవాలని మండిపడ్డారు. ఇదివరకే ఒక ప్రమాదంలో పదిమందికి పైగా ప్రాణాలు కోల్పోయారని నేడు మరల 19 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోవడమే కాకుండా చాలామంది తీవ్రమైన గాయాల పాలయ్యారని, ఇలా ఇంకా ఎంతమంది చనిపోవాలి ? అయినా ప్రభుత్వం స్పందించదా..? అని ప్రశ్నించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, మరణించిన కుటుంబాలకు ఎక్స్గ్రేషియా ప్రకటించి అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నామని, ఎంతో నిండు భవిష్యత్తుతున్న బిడ్డలతో పాటు ప్రజలు చనిపోవడం దురదృష్టకరమని భావిస్తూ భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా పాలకుల నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా ప్రజల కోసం ఎమ్మార్పీఎస్ ఆందోళన కొనసాగిస్తుందని, రోడ్డు విస్తరణ పనులతో పాటు బాధిత కుటుంబాలను ఆదుకునే అంతవరకు వారి పక్షాన పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు లింగం సాయి మాదిగ, మహేశ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ స్థంబాన్ని ఢీకొట్టి షాపులోకి దూసుకెళ్లిన కారు త్రుటిలో తప్పిన ప్రమాదం!



కరీంనగర్ జిల్లా, శంకరపట్నం ప్రధాన రహదారిపై సోమవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కరీంనగర్ హుజురాబాద్ వైపు వేగంగా వెళ్తున్న టీఎస్ 13 ఎఫ్‌బి 2503 నంబర్ కారు, డ్రైవర్ నిద్రమత్తు కారణంగా అదుపుతప్పి బీభత్సం సృష్టించింది.అదుపు తప్పిన కారు ముందుగా కేశవపట్నం కరెంట్ స్థంబాన్ని ఢీకొట్టడంతో స్తంభం విరిగిపోయింది. ఆ తర్వాత ఎదురుగా ఉన్న కిరాణా షాపు ముందు పార్క్ చేసిన టీఎస్ 02 ఎఫ్‌ఇ 4648 నంబర్ బైక్‌ను, రెండో అంతస్తుకు వెళ్లే ఇనుప మెట్లను ఢీకొట్టింది. అదే వేగంతో షాపు వైపు దూసుకెళ్లిన కారు, అక్కడ జిలేబీలు తయారు చేస్తూ ఉన్న రాజస్థాన్‌కు చెందిన చిరు వ్యాపారి షాపు వద్ద ఆగింది.ఢీ కొట్టిన ప్రభావంతో కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. అర్ధరాత్రి సమయంలో ప్రమాదం చోటుచేసుకోవడంతో పెద్ద ప్రాణనష్టం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.

## నేడే కార్తిక పౌర్ణమి.... భక్తులతో కిటకిటలాడుతున్న శివాలయాలు...



:తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం కార్తీక మాసం కొనసాగుతుంది. దీంతో ఈ మాసంలో ప్రతి రోజు అధిక సంఖ్యలో భక్తులు వేముల వాడ, కాళేశ్వరం, ధర్మపురి,వంటి దేవాలయాలకు భక్తులు తరలివెళ్తారు. ఇక, శివాలయాల్లో అయితే దీపాల కాంతులతో,శివనామస్మరణతో మార్మోగుతున్నాయి. మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో లక్ష్మీదేవిని పూజిస్తున్నారు. సహజంగా ప్రతి శుక్రవారం లక్ష్మీదేవిని అర్చిస్తారు. కానీ కార్తీక మాసంలో ప్రతి రోజు లక్ష్మీదేవిని ఆరాధిస్తుంటారు. ఈ తరుణంలో మహిళలందరూ ఎదురు చూస్తున్న కార్తీక పౌర్ణమి ఈ ఏడాది నవంబర్ 05వ తేదీన వచ్చింది. అంటే నేడు కార్తీక పౌర్ణమి.ఈ రోజు చాలా విశిష్టమైన రోజు కాబట్టి కొన్ని ఆచారాలు పాటించాలని పండితులు చెబుతున్నారు. కాబట్టి కార్తీక పౌర్ణమి రోజున సూర్యోదయానికి ముందే నిద్రలేచి తలస్నానం చేయాలి. ఈ తరుణంలో దేవాలయంలో కానీ, రావి లేదా తులసి చెట్టు వద్ద గానీ, నదీతీరంలో 365 వత్తులతో దీపారాధన చేస్తే మంచిదని పురణాలు చెబుతున్నాయి. అంతేకాదు పగలంతా ఉపవాసం ఉండి సూర్యా స్తమయంలో దీపారాధన చేసి పరమేశ్వరుడిని విష్ణుమూర్తిని పూజించాలి. ఈ రోజున పవిత్ర నదుల్లో స్నానం చేస్తారు. ఈ రోజున చేసే పూజలు, దీపారాధన గొప్ప ప్రాముఖ్యతను సంతరించుకుంటాయి.కార్తీక పౌర్ణమి తో పాటు గురు నానక్ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం రేపు అధికారికంగా సెలవు ప్రకటించింది.

## రైతులకు, మహిళలు, ఉద్యోగులకు వరాలు కురిపించిన తేజస్వియాదవ్



పాట్నా : బీహార్ ఎన్నికల తరుణంలో ఆర్‌జెడి నేత, మహాగట్బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థిగా బరిలో నిలిచిన తేజస్వియాదవ్ ప్రజలకు వరాల జల్లు కురిపించారు. ముఖ్యంగా రైతులు పండించిన వరి గోధుమలకు ఎంఎస్‌పి ధర కంటే అదనపంగా క్వింటాలకు రూ. 300, 400 చొప్పున చెల్లించనున్నట్లు హామీనిచ్చారు. మహిళల బ్యాంకు ఖాతాలో 30 వేల చొప్పున జమ చేస్తామని, ప్రభుత్వ ఉద్యోగులైన పోలీసులు, టీచర్లు, ఆరోగ్య కార్యక్తల బదిలీలు వారి సొంత ఇంటికి 70 కిలోమీటర్లలోపే బదిలీలు ఉంటాయని ప్రకటించారు. కాగా, మంగళవారం తేజస్వియాదవ్ పాట్నాలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. 'ఈ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి మహాగట్బంధన్ అధికారంలోకి వస్తే.. రైతుల్ని ఆదుకుంటాం. రైతులు పండించే పంటలకు ప్రస్తుత కనీస మద్దతు ధర కంటే అదనంగా వరికి క్వింటాకు రూ. 300, గోధుమలకు రూ. 400 చెల్లిస్తాం. రైతులకు నీటి పారుదల కోసం ఉచిత విద్యుత్ అందిస్తాము. మై బహీన్ మాన్ యోజన పథకం కింద మహిళల బ్యాంకు ఖాతాల్లో జనవరి 14వ తేదీకల్లా రూ. 30,000లు జమ చేస్తాం. ఇది సంవత్సరం మొత్తానికి వర్తిస్తుంది. నూతన సంవత్సరం, మకర సంక్రాంతి పండుగల సందర్భంగా ముందుగానే నగదును జమ చేస్తాం. నిత్యవసర ధరలు పెరిగిన ఈ సమయంలో.. ఈ డబ్బుతో వారికి కొంత ఆర్థిక ఉపశమనం లభిస్తుంది. రాష్ట్రంలోని మా తల్లులు, సోదరీమణుల డిమాండ్ల మేరకే మా ప్రభుత్వం ఏర్పడుతుంది' అని ఆయన అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి మహాగట్బంధన్ కట్టుబడి ఉందని తేజస్వి తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే.. పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తల బదిలీలు వారి ఇంటి నుండి 70 కిలోమీటర్ల లోపే వారి బదిలీలు చేస్తాము. బదిలీల పోస్టింగ్‌లో కచ్చితంగా ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటాము. దీన్నే మ్యానిఫెస్టోలో కూడా ప్రస్తావించాము అని తేజస్వి అన్నారు.

## విశాఖను వణికించిన భూకంపం



విశాఖ : ఎపిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం తెల్లవారుజామున భూప్రకంపనలు చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా విశాఖ వాసులను భూకంపం వణికించింది. తెల్లవారుజామున విశాఖలోని పలు ప్రాంతాల్లో భూమి కంపించింది. భారీ శబ్దాలతో భూమి కంపించడంతో ప్రజలు ఇండ్ల నుంచి బయటకు పరుగులు పెట్టారు. విశాఖపట్టణంలోని పలు ప్రాంతాల్లో భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. అరిలోవ, అడవివరం, మాధవధార, అక్కయ్యపాలెం, హెచ్‌బీ కాలనీ, అల్లిపురం, ఎండాడ, భీమిలి, పెందుర్తిలో ఈరోజు తెల్లవారు జామున 4.18 గంటల సమయంలో భూప్రకంపనలు వచ్చాయి. పెద్ద శబ్దంతో భీమిలి బీచ్ రోడ్డులో భూమి కంపించింది. సింహాచలంలోనూ స్వల్ప భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. దీంతో ఇళ్ల నుంచి ప్రజలు బయటకు పరుగులు తీశారు. భూ ప్రకంపనల వేళ పలు ప్రాంతాల్లో పెద్ద శబ్దాలు వచ్చినట్లు స్థానికులు వెల్లడించారు. భూకంప తీవ్రత తక్కువగా ఉన్నప్పటికీ.. చాలా ప్రాంతాల్లో ముందు జాగ్రత్త చర్యగా ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. అయితే, ఈ స్వల్ప భూప్రకంపనల కారణంగా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టాలు జరగలేదు. అయితే, రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 3.7గా నమోదైనట్లు తెలిసింది. అల్లూరి సీతారామరాజు జిల్లా జీ.మాడుగులలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. భూమి లోపల 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉంది.ు

## "అగ్ర కులాల చేతిలో దేశ సైన్యం".. రాహుల్ గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు..



**న్యూఢిల్లీ,:** బీహార్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అవుతున్నాయి. సైన్యం దేశ జనాభాలో 10 శాతం మంది (అగ్రకులాలను సూచిస్తూ) నియంత్రణలో ఉందని మంగళవారం అన్నారు. బీహార్ ఔరంగబాద్‌లో ప్రచారం చేస్తూ.. దేశ జనాభాలో 10 శాతం మందికి కార్పొరేట్ రంగాలు, బ్యూరోక్రసీ, న్యాయవ్యవస్థలో అవకాశాలు లభిస్తున్నాయి, సైన్యం కూడా వారి నియంత్రణలో ఉంది అని అన్నారు. మిగిలిన 90 శాతం, వెనుకబడిన తరగతులు, దళితులు, షెడ్యూల్డ్ తెగలు, ఇతర మైనారిటీలు ఎక్కడా కనిపించడం లేదని చెప్పారు. మరోసారి, రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యల ద్వారా కుల గణన డిమాండ్‌ను మరోసారి లేవనెత్తారు. భారతదేశంలో వెనకబడి ఉన్న 90 శాతం మందిని గుర్తించి, వారికి హక్కులు, రాజ్యాంగ హామీలను రక్షించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. 90 శాతం మందికి భాగస్వామ్య హక్కులు లేకపోతే, రాజ్యాంగాన్ని రక్షించలేమని అన్నారు. దీనికి ముందు, భారత్ జోడో యాత్రలో అరుణాచల్ ప్రదేశ్‌లో చైనా దళాలు భారత సైనికుల్ని కొడుతున్నాయి అని రాహుల్ గతంలో వ్యాఖ్యానించారు. ఆగస్టులో ఈ వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. డిసెంబర్ 2022లో అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ సెక్టార్‌లో జరిగిన భారత్-చైనా సైనిక ఘర్షణను ప్రస్తావిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 2000 చ.కి.మీ భారత భూభాగాన్ని స్వాధీనం చేసుకున్నాయి అని రాహుల్ ఆరోపించారు. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఎ.జి. మసీహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించింది. "2000 చ.కి.మీ భూమిని చైనా స్వాధీనం చేసుకుందని మీకు ఎలా తెలిసింది.? మీరు నిజమై భారతీయులైతే, ఇలాంటివి చెప్పరు" అని జస్టిస్ దత్తా రాహుల్ గాంధీని తీవ్రంగా మందలించారు.

## భయంకరమైన రైలు ప్రమాదం .. ఆరుగురు మృతి



**న్యూఢిల్లీ,:** ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్ జిల్లాలో ఘోర రైలు ప్రమాదం జరిగింది. జిల్లా పరిధిలోని లాల్‌ఖాదన్ సమీపంలోని హౌరా మార్గంలో ప్రయాణిస్తున్న ప్యాసింజర్ రైలు ఒక సరుకు రవాణా రైలును ఢీకొట్టింది. ఈ ప్రమాదం తర్వాత సంఘటనా స్థలంలో తీవ్ర గందరగోళం నెలకొంది. ప్రమాద తీవ్రతతో అనేక రైలు బోగీలు పట్టాలు తప్పడంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. ప్రాథమిక నివేదికల ప్రకారం.. ప్రమాదంలో సుమారుగా ఆరుగురు మరణించగా, అనేక మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడి ఉండవచ్చని సమాచారం. కానీ ఇంకా గాయపడిన వారిపై సంఖ్యపై ఎటువంటి అధికారిక ప్రకటన రాలేదు. రైల్వే యంత్రాంగం వెంటనే సహాయ బృందాలను, వైద్య విభాగాలను సంఘటనా స్థలానికి పంపినట్లు తెలిపింది. స్థానిక యంత్రాంగం కూడా సహాయం కోసం ప్రమాద స్థలానికి చేరుకున్నారు. ఈ ప్రమాదం కారణంగా మొత్తం ఈ మార్గంలో రైలు కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోయాయి. అనేక రైళ్లను రద్దు చేశారు అలాగే పలు రైళ్లను దారి మళ్లించినట్లు రైల్వే అధికారులు తెలిపారు. రద్దు అయిన రైళ్లలో టికెట్స్ బుక్ చేసుకున్న ప్రయాణీకుల కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు రైల్వే అధికారులు చెప్పారు. ప్రమాదం కారణంగా ఈ మార్గంలో ఓవర్ హెడ్ వైర్లు, సిగ్నల్ వ్యవస్థలు దెబ్బతిన్నాయని రైల్వే అధికారులు తెలిపారు. వీటిని పునరుద్ధరించడానికి సమయం పట్టవచ్చని సమాచారం. ఎక్కువగా రద్దీగా ఉండే బిలాస్‌పూర్-కట్నీ రైలు మార్గంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంపై రైల్వే అధికారులు దర్యాప్తు ప్రారంభించినట్లు చెప్పారు.

# కూసింత కళాపోషణ



కళలు మానవానుభూతుల అభివ్యక్తి సాధనాలు. కళలు మానవ నాగరిక ప్రస్థానానికి సాక్షీభూతాలు. కళలు మానవుల సౌందర్య పిపాసకు నిదర్శనాలు. కళలు మానవుల సృజన సామర్థ్యానికి తార్కాణాలు. కళలు సామాజిక సంస్కృతికి ప్రతిబింబాలు. కళలకు చోటు లేని సమాజం మరుభూమితో సమానం. ప్రపంచవ్యాప్తంగా నాగరికతలతో పాటే కళలు అభివృద్ధి చెందుతూ వచ్చాయి. రాజ్యాలు ఏర్పడ్డాక కళలకు ప్రోత్సాహం పెరిగింది. రాజాదరణ పొందిన కవులు, కళాకారులు లోటు లేని భద్రజీవితాలను గడుపుతూ, కళాసృజన చేసేవారు. కళల పట్ల అభిరుచి గల రాజులు కవులకు, కళాకారులకు కనకాభిషేకాలు సహా ఘన సత్కారాలు చేసేవారు. రాజులే కాక సమాజంలోని సంపన్న కులీనులు కూడా కళాకారులను ఆదరించేవారు. కళాపోషణ సమాజంలో ఒక హోదా చిహ్నంగా ఉండేది. తెలుగునాట కళాపోషణకు అనేక ఉదాహరణలు మన చరిత్రలో కనిపిస్తాయి. కవి సార్వభౌముడు శ్రీనాథుడు రాజాస్థానాలలో అనేక ఘనసత్కారాలను పొందాడు. 'దీనార టంకాల తీర్థమాడించితి/ దక్షినాధీశు ముత్యాల శాల' అని శ్రీనాథుడు స్వయంగా చెప్పు కున్నాడు. శ్రీనాథుడికి దీనార టంకాలతో కనకాభిషేకం చేసిన రాజు ప్రౌఢదేవరాయలు. శ్రీనాథుడి తర్వాత కనకాభిషేకం పొందిన మరో కవి అడిదం సూరకవి. శ్రీనాథుడికి శతాబ్దాల తర్వాతి వాడు అడిదం సూరకవి. విజయనగరం ఆస్థానానికి వెళ్లిన అడిదం సూరకవి ఆ రాజ్యానికి రాజైన పూసపాటి విజయరామరాజును పొగుడుతూ, 'రాజు కళంకమూర్తి రతిరాజు శరీరవిహీను డంబికా/ రాజు దిగంబరుడు మృగరాజు గుహాంతర సీమవర్తి వి/ భ్రాజిత పూసపాడ్విజయ రామ నృపాలుడు రాజు కాక ఈ/ రాజులు రాజులా పెను తరాజులు కాక ధరాతలంబునన్' అని పద్యం చెప్పాడు. విజయరామరాజు సూరకవి పొగడ్తకు మురిసి ముక్కలై, కనకా భిషేకం జరిపాడు. అయితే, ఈ కవిరాజుది మరీ విడ్డూరమైన కథ. 'స్నానము చేసిన ఉదకమును పానము చేయలేను' అని చెప్పి, కనకాభిషేకంలో వాడిన బంగారు నాణేలను తీసుకోవడానికి నిరాకరించాడు. అడిదం కవి ఆత్మాతిశయానికి మెచ్చిన విజయరామ రాజు తగురీతిలో ఘనసత్కారం జరిపి, ఆయనను సాగనంపాడట! తెలుగునాట కనకా భిషేకాల కాలం బహుశా అడిదం కవితోనే అంతరించింది. ఎందరో రాజులు రాజ్యాలను ఏలారు. వారిలో చాలామంది చరిత్రలో కలిసి పోయారు. ఆ రాజులలో కొద్దిమంది మాత్రమే ఇంకా జనాలకు గుర్తున్నారు. కారణం ఒక్కటే! వారి ఏలుబడిలో జరిగిన కళాపోషణ. కళాపోషణ బాగా ఉన్న రాజ్యాలలో ప్రశాంతత ఉండేది. నిత్యం అంతర్బహిర్ కలహాలతో అట్టుడికిపోయే రాజ్యాలలో కళలు ఉన్నాబీ వాటి ఆదరణకు, పోషణకు ఆస్కారం అతి తక్కువ. రాచరికాల కాలంలో కూడా రాజాదరణ పొందిన కళాకారులే సుభిక్షంగా జీవించగలిగేవారు. అయితే, రాజాశ్రయం పొందడం అంత తేలికగా ఉండేది కాదు. అప్పట్లోనూ అనేక రాజకీయాలు ఉండేవి. కృష్ణదేవరాయల ఆస్థానంలో చోటు పొందడానికి తెనాలి రామకృష్ణుడు అష్టకష్టాలు పడిన కథలు ఇంకా ప్రచారంలో ఉన్నాయి. యోగ్యులైన కవులు, కళాకారులకు ఇవ్వాలనే ఉద్దేశం రాజుకు ఉన్నా, అతడి ఈవిని సాగనివ్వని వారు చుట్టూ ఉండేవారు. వారు తమకు పోటీ రాగల ఇతరులను రానివ్వకుండా నిరోధించేవారు. ఇలాంటి వారి గురించే 'ఇయ్యగ నిప్పించగల/ యయ్యలకే గాని మీసమందఱకేలా?/ రొయ్యకు లేదా బారెడు...' అని చౌడప్ప నిరసించాడు. కళాపోషణ అంటే చాలామందికి 'ముత్యాలముగ్గు' సినిమాలోని రావు గోపాలరావు డైలాగు గుర్తుకొస్తుంది. ఆ మాదిరిగా కానీ ఖర్చులేని కళాపోషణ ఎవరైనా చేయగలరు గాని, ఖర్చుకు వెనుకాడకుండా కళాపోషణ చేయాలంటేనే కళాహృదయం ఉండాలి. వర్తమాన కాలంలో ఐర్లండ్ ప్రభుత్వానికి అలాంటి కళాహృదయమే ఉంది. అందుకే కవులు, రచయితలు, కళాకారుల ఆర్థిక సుస్థిరత కోసం నెలకు 1500 యూరోలు చెల్లించే పథకాన్ని ఇటీవల ప్రవేశపెట్టింది. ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థికశక్తి అయిన మన దేశంలో ఇలాంటి పథకాన్ని కనీసం కలలోనైనా ఊహించగలమా!

# రహదారుల మృత్యువేగం



మళ్లీ నడిరోడ్డు నెత్తుటి మడుగైంది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలో సోమవారం తెల తెలవారుతుండగా ఎదురుగా దూసుకొచ్చిన టిప్పర్ 19 మంది బస్సు ప్రయాణికుల నిండు జీవితాలను కబళించింది. చదువుల కోసం వస్తున్నవారూ, ఉద్యోగాల నిమిత్తం బస్సెక్కినవారూ, ఉపాధి ఆశించి బయల్దేరినవారూ, వైద్య చికిత్స కోసం ఎదురు చూస్తున్నవారూ... అందరికందరూ మృత్యుదాహంతో దూసుకొచ్చిన టిప్పర్ ధాటికి ప్రాణాలు కోల్పోయారు. బాధిత కుటుంబాలవారు గుండెలవిసేలా రోదిస్తున్న తీరు ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించింది. అది పేరుకు జాతీయ రహదారే కానీ, అడుగడుగునా గుంతలు. స్పీడ్ బ్రేకర్లు, ట్రాఫిక్ సిగ్నళ్లు మచ్చుకైనా లేక జిల్లా రోడ్డు కన్నా ఘోరంగా ఉంటుంది. పర్యవసానంగా తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అయినా జడత్వం వదుల్చుకోని అధికార యంత్రాంగం తీరువల్ల ప్రమాదాలు నిత్యకృత్య మయ్యాయి. తెలంగాణ ఆవిర్భవించిన ఈ పదకొండేళ్ల చరిత్ర చూసినా ఈ రహదారిపైనే 300 మంది జీవితాలు ముగిసిపోయాయంటే ఎవరిని నిందించాలి? వేగాన్ని అదుపు చేయలేని స్థితిలో టిప్పర్‌లోని కంకర లోడంతా బస్సు ప్రయాణికులను కమ్మేసింది. అందుకే మృతుల సంఖ్య భారీగా ఉంది. జాతీయ హరిత ట్రైబ్యునల్ కేసు వల్ల రహదారి విస్తరణ పనుల ప్రారంభంలో జాప్యం చోటుచేసుకున్నదని అధికారులు చెబుతున్న మాట పాక్షిక సత్యం. పదేళ్ల క్రితం రహదారిని విస్తరించాలనుకున్నప్పుడే అక్కడ వందలాది ఊడలు దిగిన మర్రి చెట్లున్నా యనీ, వాటి తొలగింపు వివాదమవుతుందనీ అంచనా ఉండాలి. ఆ వృక్షాలకు ఇబ్బంది కలగని రీతిలో రహదారి కోసం ప్రత్యామ్నాయ స్థలమైనా చూడాలి లేదా వాటిని వేరే చోటుకు తరలించి విశాలమైన రహదారి నిర్మాణానికి పూనుకోవాలి. అది వారి బాధ్యత. ఆ విషయంలో ముందస్తు కసరత్తేమీ జరగలేదని జరిగిన పరిణామాలు గమనిస్తే అర్థమవుతుంది. అనాలోచితంగా విస్తరణ పనులకు పూనుకోవటం, సమస్యాత్మకం అయ్యేసరికి నిస్సహాయత ప్రదర్శించటం దారుణం. పర్యావరణ ప్రేమికులు జాతీయ హరిత ట్రైబ్యునల్‌ను ఆశ్రయించేవరకూ చెట్ల తొలగింపును అధికారులు నిజంగానే సమస్యగా పరిగణించలేదా? ఈ విషయంలో జాతీయ రహదారి ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) పాలకవర్గం ఇప్పటికే ఎంతో అనుభవం గడించివుండాలి. రహదారి డిజైన్ సమయంలో అదంతా మంట గలిసిందా? పర్యావరణంపై చైతన్యం పెరిగిన వర్తమానంలో చెట్ల తొలగింపును ఎవరూ అడ్డుకోరన్న భరోసా ఎక్కడిది? ఈ విషయంలో సంజాయిషీ చెప్పాలి. ఇష్టానుసారం నిర్ణయాలు తీసుకోవటం, పనులకు ఆటంకం కలిగాక తీరిగ్గా హామీలిచ్చి ట్రైబ్యునల్‌లో స్టే తొలగింప జేసుకునే ప్రయత్నం చేయటం కారణంగా ఎంతమంది ప్రాణాలు కోల్పోయారో వారు గమనించుకున్నారా? ప్రమాదాలు జరిగినప్పుడల్లా పాలకులు విచారం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే పరి హారం కూడా ప్రకటిస్తున్నారు. మంచిదే. కానీ దేశవ్యాప్తంగా వందలాది మంది ఉసురు తీస్తున్న ఈ వాహనాల అదుపు కోసం ఏం యోచిస్తున్నారు? ఇప్పుడొస్తున్న వాహనాల డిజైన్లన్నీ పాశ్చాత్య దేశాల రోడ్లను దృష్టిలో పెట్టుకుని రూపొందించినవి. మన దేశంలో అసలే రోడ్లు అంతంత మాత్రం. జాతీయ రహదారులు కూడా ఇలా అక్కడక్కడ సమస్యా త్మకంగానే ఉంటున్నాయి. అటువంటి రోడ్లపై రాకెట్ వేగంతో దూసుకెళ్లే వాహనాలను అనుమతించటం సబబేనా? కనీసం పెద్ద పెద్ద బండరాళ్లు, కంకర వగైరా లోడ్ మోసుకెళ్లే టిప్పర్‌ల



వేగాన్నయినా పరిమితం చేయాల్సిన అవసరం లేదా? సరిగ్గా చేవెళ్ల వద్ద ప్రమాదం చోటుచేసుకున్న రోజే రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఒక టిప్పర్ పెనువేగంతో పోయి పలు వాహనాలను ఢీకొన్న ఉదంతంలో 14 మంది మరణించారు. మొన్న సెప్టెంబర్‌లో ఆంధ్రప్రదేశ్‌లో ఇసుక మాఫియా ట్రక్కు రాంగ్‌రూట్‌లో పోయి కారును ఢీకొన్న ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ఇసుక, గ్రానైట్, కంకర, నాపరాళ్లు వగైరా వ్యాపారాల్లో టిప్పర్లు అవసరాన్ని మించి లోడ్ మోసుకెళ్లటం, పెనువేగంతో పోవటం తరచూ కనబడుతోంది. వీటి నియంత్రణకు నిబంధనలు రూపొందించకపోతే, ఈ అరాచకాన్ని నిలువరించకపోతే జనం క్షమించరు.

# వనితల ఘనత




భారత క్రికెట్ చరిత్రలో ఇది చిరస్మరణీయ సందర్భం! ఏండ్లకేండ్లుగా ఊరిస్తూ వస్తున్న మహిళల వన్డే ప్రపంచకప్ ట్రోఫీ ఎట్టకేలకు భారత్‌ను వరించింది. సొంత ఇలాఖాలోనే తమ కలను తొలిసారి సాకారం చేసుకుంది. ఇంత పెద్ద విజయాన్ని దేశానికి అందించిన టీమిండియాకు జయహోలు. ఇదంతా నాణేనికి ఒకవైపు..మరోవైపు పురుషుల క్రికెట్‌తో పోల్చితే అంతగా స్పాన్సర్స్ ఉండరు ప్రభుత్వ ప్రోత్సాహమూ అంతంత మాత్రమే. వీటితో పాటు వీక్షణపరంగానూ ఆదరణ చాలా తక్కువ. అయినా, ఇప్పుడీ టైటిల్‌నూ గెలిస్తే మరికొంత మంది అమ్మాయిలు క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకుంటారని కౌర్ నాయకత్వంలోని మహిళల జట్టు బలంగా విశ్వసించింది. అందుకే ఆదివారం ముంబై వేదికగా ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన ఫైనల్లో పదకొండు మందీ ప్రాణం పెట్టి ఆడగా.. జట్టంతా చేయి చేయి కలిపి సమిష్టిగా కదలగా.. కలల కప్పును ఒడిసిపట్టింది తొలిసారి ప్రపంచ ఛాంపియన్‌గా అవతరించింది. పురుషులతో ఏ మాత్రం తీసిపోదని వన్డే ప్రపంచకప్ సాక్షిగా మన మహిళా జట్టు నిరూపించింది. సొంతగడ్డపై జరుగుతున్నా..వరల్డ్ కప్‌లో మన మహిళాజట్టును టైటిల్ ఫేవరెట్లలో ఒకరిగా క్రికెట్ పండితులు అంచనా వేయలేదు. అంతేకాదు మెగా టోర్నమెంట్‌లో భారత్ ప్రస్థానమూ అంత సాఫీగా ఏమీ సాగలేదు. శ్రీలంక, పాకిస్థాన్‌లాంటి జట్లపై గెలుపొందినా.. బలమైన దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ టీమ్‌లతో భారత్ ఎదురొడ్డలేకపోయింది. ఈనేపథ్యంలో అసలు సెమీఫైనల్‌కు చేరగలమా అనే అనుమానాలు రేకెత్తాయి. లీగ్ దశలో భారత్ మూడు మ్యాచ్‌లు వరుసగా ఓడిపోయిన తర్వాత ప్రతి ఒక్కరూ విమర్శించిన వారే. 'ఎక్స్'లో అయితే భారత మహిళల జట్టును ఓ ఆట ఆడుకున్నారు. 'మీకెందుకు క్రికెట్' అంటూ కామెంట్స్ చేశారు. చోకర్స్ అంటూ పేరు కూడా ఇచ్చేశారు. టీమిండియా పురుష క్రికెటర్లతో సమాన వేతనాలు కావాలంటారు.. వారిలా మాత్రం ఆడరు అంటూ తిట్టారు. 'ఇక మీరు గ్రౌండ్‌లో కాదు వంటింట్లో ఉండాలంట' తీవ్రమైన విమర్శలు చేశారు. అయితే టీమిండియా మాత్రం ఇవేం పట్టించుకోలేదు. వాటన్నింటికీ తమ ఆటతోనే సమాధానం చెప్పింది. కీలక పోరులో కివీస్‌పై విజయం సాధించి సెమీస్ బెర్త్‌ను సొంతం చేసుకుంది. ఇక సెమీస్‌లో 339 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి మహిళల వన్డే ప్రపంచకప్ చరిత్రలో అత్యధిక లక్ష్యాన్ని ఛేదించిన జట్టుగా నిలిచింది. మరోవైపు సెమీస్‌లో ఆసీస్‌పై శతకంతో జట్టును గెలిపించిన జెమీమా రోడ్రిగ్స్ 'నా గెలుపులో జీసస్ నాకు తోడు ఉన్నాడు' అని చెప్పినందుకు ఆమె ఆత్మస్థైర్యం దెబ్బతీసేలా సోషల్ మీడియాలో ట్రోలింగ్ చేశారు. అంతకు ముందు కూడా "ఎప్పుడు చూసినా మైదానంలో తిరుగుతూ ఉంటావు. రీల్స్ చేసుకుంటూ ఉంటావు. ఆడేదెప్పుడు? అనవసరంగా జట్టులో ఉంచారు".. అంటూ తమ అక్కసు వెళ్లగక్కారు. 2018లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన జెమీమా అత్యుత్తమ ఫీల్డింగ్ నైపుణ్యాలతో 'జాంటీ రోడ్స్'ను గుర్తుకుతెచ్చేలా తన ఆటతో మెరిసిన క్రీడాకారిణి. అలాంటి ఆమెను విచక్షణ మర్చి మరి ట్రోలింగ్ చేయడం సిగ్గుచేటు. టోర్నమెంట్‌లో సెమీస్ ముందుకు వరకు టీమిండియా ఆట ఒక ఎత్తయితే నాకౌట్ నుంచి సాగిన భారత ఆట నిస్సందేహంగా మరో ఎత్తు! మహిళల క్రికెట్ చరిత్రలో 'నభూతో..' అనే మ్యాచ్‌ను ఆవిష్కరించి చరిత్ర సృష్టించారు. ఆల్‌రౌండ్ షోతో ఏడుసార్లు చాంపియన్‌గా నిలిచిన ఆస్ట్రేలియాను పడగొట్టిన ఉత్సాహంతో ఫైనల్లోనూ 'ఉమెన్ ఇన్ బ్లూ' అదరగొట్టారు. అనూహ్యంగా జట్టులోకి వచ్చిన ఓపెనర్ షెఫాలి వర్మ విలువైన ఇన్నింగ్స్ ఒకవైపు బౌలింగ్, బ్యాటింగ్‌తో అదరగొట్టిన దీప్తిశర్మ మరోవైపు.. .కెప్టెన్ కౌర్, జెమీమా ఇంకోవైపు, ఆడిన తొలి ప్రపంచకప్‌లోనే పన్నెండ్లు వికెట్లు తీసి సత్తా చాటిన తెలుగమ్మాయి శ్రీచరణి ఇలా కౌర్ సేన స్ఫూర్తిదాయక పోరాటంతో కదంతొక్కింది. మొత్తంగా బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ విభాగాలలో తిరుగులేని ప్రదర్శన కనబరచి విశ్వ విజేతలుగా నిలిచింది. ఏదిఏమైనా సుదీర్ఘ భారత క్రికెట్ చరిత్రలో ఇదోక సువర్ణధ్యాయం. మన అమ్మాయిలు క్రికెట్ ప్రపంచాన్ని జయించి తమ సత్తాఏంటో చేతల్లో చూపెట్టారు. అబ్బాయిలకు ఏమాత్రం తీసిపోమని నిరూపిస్తూ ప్రపంచ విజేతలుగా నిలిచారు. ఇప్పుడు కాకపోతే మరెప్పుడు అన్న రీతిలో ప్రాణం పెట్టి పోరాడుతూ ఫైనల్లో దక్షిణాఫ్రికాను మట్టికరిపించారు. ఏడాది కిందట ఇదే సఫారీలను అబ్బాయిలు ఓడించి పొట్టి ప్రపంచకప్ టైటిల్ గెలిస్తే.. తాజాగా మహిళామణులు వన్డే ప్రపంచకప్ ట్రోఫీని అందుకున్నారు. వేలాది మంది అభిమానుల మద్దతు మధ్య అద్భుత ప్రదర్శన కనబరుస్తూ అంతర్జాతీయ వేదికపై కోట్లాది భారతీయుల ఆకాంక్షలను నిజం చేస్తూ మువ్వన్నెల పతాకాన్ని సగర్వంగా రెపరెపలాడించిన మన భారత మహిళామణులకు హాట్సాఫ్.

# డిజిటల్ యుగంలో.. ఏఐ హవా!

'నేటి డిజిటల్ యుగంలో.. మేనేజ్‌మెంట్ రంగంలో సైతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) ప్రాధాన్యం పెరుగుతోంది. తాజా క్యాంపస్ ఆఫర్లను పరిశీలిస్తే ఇది స్పష్టమవుతోంది. కాబట్టి మేనేజ్‌మెంట్ విద్యార్థులు టెక్ నైపుణ్యాలు సొంతం చేసుకోవాల్సిన ఆవశ్యకత నెలకొంది' అంటున్నారు ప్రతిష్టాత్మక ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్-బెంగళూరు డైరెక్టర్ (ఇన్‌ఛార్జ్) ప్రొఫెసర్ యు.దినేశ్ కుమార్. ఐఐటీ-ముంబైలో పీహెచ్‌డీ, యూనివర్సిటీ ఆఫ్ టొరంటోలో పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్ పూర్తి చేసి.. దాదాపు మూడు దశాబ్దాలుగా అధ్యాపక రంగంలో కొనసాగుతూ ఎన్నో అవార్డులు సొంతం చేసుకున్న దినేశ్ కుమార్‌తో ప్రత్యేక ఇంటర్వ్యూ.. మేనేజ్‌మెంట్ విద్యలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) ప్రాధాన్యం గురించి చెప్పండి? ఫైనాన్స్, హెచ్‌ఆర్, ప్రొడక్షన్ మేనేజ్‌మెంట్, బిగ్ డేటా, డేటా అనలిటిక్స్ వంటి విభాగాల్లో ఏఐ ప్రధాన్యం పెరుగుతోంది. పాశ్చాత్య దేశాల్లో ఇప్పటికే కీలకమైన రికార్డ్స్ నిర్వహణ, లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ విభాగాల్లో ఏఐ ఆధారిత కార్యకలాపాలు మొదలయ్యాయి. మన దేశంలోనూ బిగ్ డేటా, డేటా అనలిటిక్స్‌లో ఏఐ ప్రమేయం ఎక్కువగా ఉంది. మిగతా విభాగాల్లోనూ రానున్న రోజుల్లో ఇది కనిపిస్తుంది. దీంతో మేనేజ్‌మెంట్ పీజీ విద్యార్థులు అకడమిక్‌గా టెక్ నైపుణ్యాలు సొంతం చేసుకోవాల్సిన ఆవశ్యకత నెలకొంది.




### బిజినెస్ స్కూల్స్ ఏఐకు సంబంధించిన బోధన పరంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలి?

ఇండస్ట్రీ వర్గాలతో చర్చించి డిమాండ్ నెలకొన్న ఏఐ టూల్స్‌ను గుర్తించాలి. విద్యార్థులకు సదరు ఏఐ నైపుణ్యాలు అందించేలా పరిశ్రమ వర్గాలతో కలిసి పని చేయాలి. ఐఐఎం-బెంగళూరు మూడేళ్ల క్రితమే ఎస్‌ఏపీ ల్యాబ్స్‌తో ఒప్పందం చేసుకుంది. ఏఐ ఫర్ మేనేజర్స్ పేరుతో 16 నెలల లాంగ్‌టర్మ్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌ను అందుబాటులోకి తెచ్చాం. దీనిద్వారా విద్యార్థులకు ఏఐ, మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్ అల్గారిథమ్స్ నైపుణ్యాలతోపాటు, ఇండస్ట్రీ రెడీ స్కిల్స్ లభిస్తాయి.

### మేనేజ్‌మెంట్ విద్యార్థులకు సలహా?

అందుబాటులోని సీట్ల సంఖ్య, పోటీ కారణంగా కొద్దిమందికే ఐఐఎంలలో ప్రవేశం లభిస్తుంది. అంతమాత్రాన నిరాశ చెందక్కర్లేదు. దేశంలో మరెన్నో ప్రతిష్టాత్మక బి-స్కూల్స్ ఉన్నాయి. విద్యార్థులు తమ దృక్పథాన్ని విస్తృతం చేసుకోవాలి. ఐఐఎంలతోపాటు ఉన్న ఇతర అవకాశాలపై దృష్టి సారించాలి. ఇక కోర్సులో అడుగు పెట్టాక.. విస్తృతమైన ఆలోచన దృక్పథంతో అడుగులు వేయాలి. ఒత్తిడి వాతావరణంలోనూ నిర్ణయాలు తీసుకునే ఆత్మస్థైర్యం, కమ్యూనికేషన్ స్కిల్స్, అన్ని వర్గాల ప్రజలతో మమేకం కావడం వంటివి సహజ లక్షణాలుగా అలవర్చుకోవాలి. అప్పుడే క్లాస్‌రూంలో పొందిన నైపుణ్యాలకు సరైన వాస్తవ రూపం లభించి చక్కటి కెరీర్ సొంతమవుతుంది.

### నియామకాల్లో ఏఐ నైపుణ్యాలపై కంపెనీల దృక్పథం ఎలా ఉంది?

కంపెనీలు సహజంగానే లేటెస్ట్ స్కిల్స్‌పై అవగాహన ఉన్న వారి కోసం అన్వేషణ సాగిస్తాయి. కొన్ని కంపెనీలు.. ఏఐ కార్యకలాపాలు నిర్వహించగలిగే వారిని గుర్తించి వారికి శిక్షణనిచ్చి తమకు అనుకూలంగా మలుచుకుంటున్నాయి. తాజాగా ఐఐఎం- బెంగళూరు సమ్మర్ ప్లేస్‌మెంట్స్‌లో బీసీజీ, బెయిన్ అండ్ కో, టీసీఎస్ వంటి సంస్థలు ఏఐ సంబంధిత విభాగాల్లో ఇంటర్న్‌షిప్స్ ఆఫర్ చేశాయి.

### విద్యార్థుల్లో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌పై పెరుగుతున్న ఆసక్తికి అనుగుణంగా దేశంలో సదుపాయాలు ఉన్నాయా?

వాస్తవానికి దేశంలో స్టార్టప్స్ కోణంలో గత పదేళ్లలో గణనీయమైన అభివృద్ధి జరిగింది. ముఖ్యంగా గత అయిదారేళ్ల కాలంలో స్టార్టప్‌ల దిశగా శరవేగంగా అడుగులు పడుతున్నాయి. స్వయం ఉపాధి గురించి ఆలోచించే యువతకు ఎన్నో ప్రోత్సాహకాలు, అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయి. చక్కటి వ్యాపార ఐడియాలు ఉంటే ఆర్థికపరమైన అంశాల గురించి ఆందోళన చెందక్కర్లేదు.

### స్టార్టప్స్ ఏర్పాటు కోసం అకడమిక్ స్థాయి నుంచే అడుగు వేయాల్సిన అవసరం ఉందా?

అకడమిక్ స్థాయిలో స్టార్టప్స్‌కు సంబంధించిన నైపుణ్యాలను బోధించడం వల్ల విద్యార్థులకు థియరీ నాలెడ్జ్ ఏర్పడుతుంది. కాని క్షేత్ర స్థాయిలో అడుగు పెడితేనే వాస్తవాలు తెలుస్తాయి. ఇటీవల కాలంలో స్టార్టప్స్‌కు పెరుగుతున్న ఆదరణ, డిమాండ్ నేపథ్యంలో పలు ఇన్‌స్టిట్యూట్‌లు అకడమిక్ స్థాయిలో ప్రత్యేకంగా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కోర్సులను ప్రవేశ పెడుతున్నాయి. ఈ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కోర్సులతో తమ వ్యాపార ఆలోచనలను సరైన దిశలో కార్యాచరణలో పెట్టేందుకు అవసరమైన మార్గ నిర్దేశం విద్యార్థులకు లభిస్తుంది.

### ఇటీవల కాలంలో డేటా అనలిటిక్స్ జాబ్ ప్రొఫైల్స్‌కు డిమాండ్ పెరగడానికి కారణమేంటి?

విస్తృతంగా ఏర్పాటవుతున్న సంస్థలు, వాటి మధ్య నెలకొన్న పోటీ నేపథ్యంలో.. ప్రొడక్ట్ డిజైన్ నుంచి ఎండ్ యూజర్స్ వరకు అనేక అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. వినియోగదారులు ఏం కోరుకుంటున్నారు.. ప్రస్తుతం ఉన్న ఉత్పత్తుల పట్ల ఆదరణ ఎలా ఉంది.. సమస్యలు ఏమిటి.. ఇలా అన్ని కోణాల్లో సమాచారాన్ని విశ్లేషించాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. ఇందుకోసం బిగ్ డేటా అనలిటిక్స్ ఎంతో కీలకంగా మారుతోంది. అందుకే బిగ్‌డేలా నైపుణ్యాలు కలిగిన వారికి డిమాండ్ నెలకొంది. ఒకప్పుడు ఆపరేషన్స్ రీసెర్చ్‌లో భాగంగానే ఈ విభాగం ఉన్నప్పటికీ.. ఇప్పుడు ప్రత్యేక కోర్సుగా రూపొందడమే దీనికి పెరుగుతున్న డిమాండ్‌కు నిదర్శనం.

### మేనేజ్‌మెంట్ విద్యార్థులు అకడమిక్స్‌తోపాటు ఏఏ అంశాలపై దృష్టి సారించాలి?

మేనేజ్‌మెంట్ విద్యార్థులు అకడెమిక్ నైపుణ్యాల సాధనకే పరిమితమవడం సరికాదు. నైతిక విలువలు, సామాజిక స్పృహ కూడా కలిగుండాలి. కోర్సు, కెరీర్, ఇండస్ట్రీ.. ఏదైనా తుది లక్ష్యం సామాజిక అభివృద్ధికి దోహదపడటమే. కాబట్టి విద్యార్థులు కేవలం క్లాస్ రూం లెక్చర్స్‌కే పరిమితం కాకుండా.. సమాజంలో చోటు చేసుకుంటున్న పరిణామాలపైనా దృష్టి సారించాలి. నాయకత్వం, నిర్వహణ నైపుణ్యాలు అనేవి తరగతి బోధనతోనే లభించవు. వీటిని ప్రతి విద్యార్థి సొంతంగా క్షేత్రస్థాయి ప్రాక్టీస్ ద్వారా అందిపుచ్చుకోవాలి. మేనేజ్‌మెంట్ పీజీలో ఇప్పటికీ టెక్ విద్యార్థులే ఎక్కువగా ఉంటున్నారు. దీనికి ప్రవేశ పరీక్ష విధానమే కారణమంటున్నారు. దీనిపై మీ అభిప్రాయం? ఐఐఎంలలో ప్రవేశాలకు నిర్వహిస్తున్న క్యాట్ ఇంజనీరింగ్ విద్యార్థులకే అనుకూలం అనే అభిప్రాయం అపోహ మాత్రమే. ఐఐఎంలలోని విద్యార్థుల నేపథ్యాలే ఇందుకు నిదర్శనం. ఐఐఎం- బెంగళూరులో డాక్టర్స్, ఫ్యాషన్ టెక్నాలజీ ఉత్తీర్ణులు, హ్యుమానిటీస్ అభ్యర్థులు.. ఇలా విభిన్న నేపథ్యాలున్న విద్యార్థులు చదువుతున్నారు. క్యాట్ అనేది సామర్థ్యాన్ని పరిశీలించే పరీక్ష మాత్రమే. ఐఐఎంలలో ప్రవేశానికి క్యాట్ కంటే విద్యార్థుల ఆలోచన శైలి కీలకంగా నిలుస్తుంది.

# 'బాహుబలి' ప్రయోగం సక్సెస్.. 'ఎల్‌వీఎం-3' ద్వారా ఉపగ్రహం నింగిలోకి

**నిర్దేశిత కక్ష్యలోకి చేరిన కమ్యూనికేషన్ శాటిలైట్**
**భారత గడ్డపై నుంచి ఇప్పటివరకు ప్రయోగించిన భారీ ఉపగ్రహం ఇదే**
**నౌకా దళానికి తోడ్పాటు అందించనున్న శాటిలైట్**
**సాగర ప్రాంతంలో టెలి కమ్యూనికేషన్ సేవలు మెరుగుపరిచేందుకు దోహదం**

శ్రీహరికోట : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో అరుదైన ఘనతను సాధించింది. నవతరం, స్వదేశీ 'బాహుబలి' రాకెట్ ద్వారా భారత గడ్డపై నుంచి అత్యంత భారీ కమ్యూనికేషన్ శాటిలైట్‌ను ఆదివారం విజయవంతంగా ప్రయోగించింది. ఎల్‌వీఎం3-ఎం5 రాకెట్ ద్వారా 4,410 కేజీల బరువు గల కమ్యూనికేషన్ శాటిలైట్ సీఎంఎస్-03ని నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి ఆదివారం సాయంత్రం 5.26 నిమిషాలకు ఈ ప్రయోగాన్ని నిర్వహించింది. భారత భూభాగం నుంచి ప్రయోగించిన అత్యంత భారీ ఉపగ్రహం ఇదే కావడం విశేషం. ఈ మల్టీబ్యాండ్ కమ్యూనికేషన్ శాటిలైట్ భారత దేశ భూభాగంతోపాటు సముద్ర ప్రాంతాల్లో కూడా సేవలందిస్తుంది. ప్రత్యేకించి నేవీ కోసం దీన్ని రూపొందించారు. దేశం చుట్టూ విస్తరించిన సముద్ర ప్రాంతంలో టెలి కమ్యూనికేషన్ సేవలను మెరుగుపరచడం దీని ప్రధాన ఉద్దేశం. దీన్ని జీశాట్-7ఆర్ అని కూడా పిలుస్తారు. 2013 నుంచి సేవలు అందిస్తున్న జీశాట్-7 స్థానంలో దీన్ని ప్రయోగించారు.



### 15 ఏండ్ల పాటు సేవలు

ఇస్రో ఆదివారం తెలిపిన వివరాల ప్రకారం, ఈ ఉపగ్రహం నిర్దేశిత జియోసింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్ (జీటీఓ)లో ప్రవేశించింది. ఈ ప్రయోగం పూర్తయిన తర్వాత ఇస్రో చైర్మన్ వీ నారాయణన్ మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి మాట్లాడుతూ, 4,410 కేజీల బరువుగల శాటిలైట్‌ను నిర్దేశిత కక్ష్యలోకి కచ్చితంగా ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఎల్‌వీఎం3కి అత్యధిక బరువును ఎత్తగలిగే సామర్థ్యం ఉండటాన్ని గుర్తు చేస్తూ, దానిని బాహుబలిగా అభివర్ణించారు. ఈ రాకెట్ ఇంతకుముందు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన చంద్రయాన్-3ని ప్రయోగించిందని, భారత దేశానికి ఘనతను తెచ్చిపెట్టిందని చెప్పారు. ఆదివారం భారీ శాటిలైట్‌ను ప్రయోగించడంలో విజయం సాధించి భారత దేశానికి మరొక ఘనతను తెచ్చిపెట్టిందన్నారు. ఎల్‌వీఎం3 మొత్తం ఎనిమిదింటిని విజయవంతంగా ప్రయోగించిందని, వీటిలో ప్రయోగాత్మక మిషన్ కూడా ఉందని, దీని సక్సెస్ రేటు నూటికి నూరు శాతం అని వివరించారు. కనీసం 15 ఏళ్లపాటు కమ్యూనికేషన్ సేవలను అందించే విధంగా ఈ శాటిలైట్‌ను డిజైన్ చేసినట్లు తెలిపారు. ఇది స్వయం సమృద్ధ భారత్‌కు మరొక మంచి ఉదాహరణ అని పేర్కొన్నారు. వాతావరణం అనుకూలంగా లేకపోయినా, ఇస్రో శాస్త్రవేత్తలు పరీక్షా కాలాన్ని ఎదుర్కొని, కఠోర శ్రమతో ఈ మిషన్ విజయవంతమయ్యేలా చేశారన్నారు. గతంలో ఇస్రో భారీ శాటిలైట్ల ప్రయోగానికి ఫ్రెంచ్ గయానాలోని కౌరౌ లాంచ్ బేస్‌ను ఉపయోగించుకుంటూ ఉండేది. ఇక్కడి నుంచి 2018 డిసెంబర్ 5న భారీ కమ్యూనికేషన్ శాటిలైట్ జీశాట్-11ను ఏరియన్-5 బీఏ-246 రాకెట్ నుంచి ప్రయోగించింది. దీని బరువు 5,854 కేజీలు. ఇస్రో 1999 నుంచి శ్రీహరికోట నుంచి కస్టమర్ శాటిలైట్లకు లాంచ్ సర్వీసెస్‌ను అందిస్తున్నది. గగన్‌యాన్ మిషన్ కోసం లాంచ్ వెహికిల్‌గా హ్యూమన్ రేటెడ్ ఎల్‌వీఎం3ని ఇస్రో ప్లాన్ చేస్తున్నది. దీనికి హెచ్‌ఆర్‌ఎల్‌వీ అని పేరు పెట్టింది.

# రోజూ ఒక నారింజ పండును తప్పనిసరిగా తినాల్సిందే..



నారింజ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. చలికాలం సీజన్ లో ఇవి మనకు మార్కెట్‌లో ఎక్కువగా దర్శనమిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో అత్యధిక మొత్తంలో లభించే పండ్లలో నారింజ పండు కూడా ఒకటి. నారింజ పండ్లను అనేక రకాలుగా తీసుకోవచ్చు. వీటిని నేరుగా అలాగే తినవచ్చు. లేదా జ్యూస్ చేసి తాగవచ్చు. ఇతర పండ్లతో కలిపి సలాడ్ రూపంలోనూ తినవచ్చు. అనారోగ్య సమస్యలు ఉన్నవారికి నారింజ పండ్లను తినాలని వైద్యులు చెబుతుంటారు. ఈ పండ్లలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనకు అనేక లాభాలను అందిస్తాయి. రోజూ కచ్చితంగా ఒక నారింజ పండును తినాలని, దీంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు సైతం సూచిస్తున్నారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరు ఈ పండ్లను కచ్చితంగా రోజూ తినాలని వారు చెబుతున్నారు.

### విటమిన్ సి..

నారింజ పండ్లలో అధిక మొత్తంలో విటమిన్ సి ఉంటుంది. విటమిన్ సి అధికంగా లభించే పండ్లలో నారింజ పండు ముందు వరుసలో నిలుస్తుంది. ఒక మీడియం సైజు నారింజ పండును తింటే మనకు రోజుకు కావల్సిన విటమిన్ సిలో 100 శాతం లభిస్తుంది. విటమిన్ సి వల్ల రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. ముఖ్యంగా సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. దగ్గు, జలుబు తగ్గుతాయి. విటమిన్ సి వల్ల చర్మానికి సైతం ఎంతో మేలు జరుగుతుంది. ఇది శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీని వల్ల చర్మం సాగే గుణాన్ని పొందుతుంది. చర్మం కాంతివంతంగా మారి మెరుస్తుంది. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. విటమిన్ సి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా కూడా పనిచేస్తుంది. ఇది ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తుంది. క్యాన్సర్ కణాలను నాశనం చేస్తుంది. దీని వల్ల పెద్ద పేగు క్యాన్సర్ రాకుండా అడ్డుకోవచ్చు.

### గుండె ఆరోగ్యానికి..

నారింజ పండ్లను తినడం వల్ల విటమిన్ బి6 అధికంగా లభిస్తుంది. ఇది హిమోగ్లోబిన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో ఎర్ర రక్త కణాలు వృద్ధి చెందుతాయి. రక్తం తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. అలాగే శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి నారింజ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. రోజూ ఒక నారింజ పండును తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. ఈ పండ్లను తింటుంటే కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. రక్తనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. నారింజ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణశక్తి పెరిగేలా చేస్తుంది. దీని వల్ల ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి ఉండదు. మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది.

### డయాబెటిస్ ఉన్నవారు కూడా..

డయాబెటిస్ ఉన్నవారు సైతం నారింజ పండ్లను తినవచ్చు. ఇందులో భయం చెందాల్సిన పనిలేదు. నారింజ పండ్లను తింటే షుగర్ పెరుగుతుందని అనుకుంటారు. కానీ ఇది అపోహే. ఇందులో నిజం లేదు. ఎందుకంటే నారింజ పండు గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ 40గా ఉంటుంది. అందువల్ల ఈ పండును తింటే షుగర్ లెవల్స్ అమాంతం పెరగవు. పైగా ఈ పండ్లలో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు సహాయం చేస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు కూడా నిరభ్యంతరంగా ఈ పండ్లను రోజూ తినవచ్చు. ఇందులో సందేహించాల్సిన పనిలేదు. ఇక ఈ పండ్లలో సిట్రేట్స్ అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి కిడ్నీల్లో స్టోన్లు ఏర్పడకుండా చూస్తాయి. అందువల్ల కిడ్నీ స్టోన్లు ఉన్నవారికి మేలు జరుగుతుంది. అలాగే మూత్రం పీహెచ్ స్థాయిలు సరైన రీతిలో ఉంటాయి. దీని వల్ల మూత్రాశయం, కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. ఇలా నారింజ పండును రోజుకు ఒకటి చొప్పున తింటుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా..? అయితే మీ శరీరంలో పొటాషియం తగినంతగా లేనట్లే..



మన శరీరానికి అనేక పోషకాలు అవసరం అవుతాయన్న విషయం తెలిసిందే. పోషకాలను పొందాలంటే మనం పౌష్టికాహారం తీసుకోవాల్సి ఉంటుంది. పోషకాల్లో విటమిన్లు, మినరల్స్ కూడా ఒకటి. చాలా మంది విటమిన్లు ఉండే ఆహారాలను తింటారు. కానీ మినరల్స్ కూడా ముఖ్యమే. ఇవి మన శరీరంలో అనేక జీవక్రియలు సక్రమంగా నిర్వహించ బడేందుకు దోహదం చేస్తాయి. మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇక అలాంటి మినరల్స్‌లో పొటాషియం కూడా ఒకటి. ఇది మన శరీరంలో అనేక విధులను నిర్వర్తిస్తుంది. శరీరంలో రక్త సరఫరా మెరుగు పడి బీపీ నియంత్రణ లో ఉండేందుకు సహాయం చేస్తుంది. హార్ట్ స్ట్రోక్స్ రాకుండా రక్షిస్తుంది. కండరాల నొప్పులు, కండరాలు పట్టుకుపోవడం వంటి సమస్యలను తగ్గిస్తుంది. గుండె జబ్బులు రాకుండా గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. కనుక పొటాషియం ఉండే ఆహారాలను మనం రోజూ తీసుకోవాల్సి ఉంటుంది.

### పొటాషియం లోపిస్తే..

పొటాషియం వల్ల మన శరీరంలోని కణాలు ఉత్తేజం చెందుతాయి. యాక్టివ్‌గా మారుతాయి. దీంతో ఉత్సాహంగా పనిచేస్తారు. చురుగ్గా ఉంటారు. నీరసం, అలసట తగ్గుతాయి. బద్దకం పోతుంది. కండరాల పనితీరు మెరుగు పడుతుంది. నాడీ మండల వ్యవస్థ చురుగ్గా ఉంటుంది. గుండె అసాధారణ రీతిలో కొట్టుకోకుండా లయబద్ధంగా కొట్టుకుంటుంది. శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. ఇలా అనేక రకాల పనులకు పొటాషియం అవసరం అవుతుంది. అయితే మన శరీరంలో పొటాషియం తక్కువగా ఉన్నా, లోపించినా పలు లక్షణాలు కనిపిస్తాయి. కండరాలు బలహీనంగా మారి తరచూ నొప్పులకు గురవుతుంటాయి. రాత్రి పూట నిద్రలో తరచూ కాలి పిక్కలు పట్టుకుపోతాయి. తీవ్రమైన అలసట, నీరసం ఉంటాయి. గుండె అసాధారణ రీతిలో కొట్టుకుంటుంది. బీపీ పెరుగుతుంది. ఆకలి ఉండదు. మానసికంగా కుంగిపోయినట్లు అవుతారు. వికారంగా ఉండడం, వాంతికి వచ్చినట్లు అనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొందరికి మల విసర్జన చేసేటప్పుడు రక్తం కూడా వస్తుంది.

### ఎంత అవసరం..

పొటాషియం సూక్ష్మ పోషకాల జాబితాకు చెందుతుంది. కనుక ఇది రోజూ మనకు చాలా స్వల్ప మొత్తంలో అవసరం అవుతుంది. సాధారణంగా మనకు రోజుకు అవసరం అయ్యే పొటాషియం స్త్రీలు, పురుషులకు వేర్వేరుగా ఉంటుంది. పురుషులకు అయితే రోజుకు 3400 మిల్లీగ్రాముల మేర పొటాషియం కావాలి. అదే స్త్రీలకు అయితే 2600 మిల్లీగ్రాముల పొటాషియం అవసరం అవుతుంది. గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు రోజుకు 2900 మిల్లీగ్రాముల మేర పొటాషియం కావాల్సి ఉంటుంది. పొటాషియంను మన శరీరం నిల్వ చేసుకోదు. కనుక రక్తంలో అధికంగా పొటాషియం ఉన్నప్పటికీ శరీరం దీన్ని మూత్రం ద్వారా బయటకు పంపిస్తుంది. అయితే తీవ్రమైన కిడ్నీ సమస్యలు ఉన్నవారు పొటాషియం ఉండే ఆహారాలను మరీ అతిగా తీసుకోకూడదు. డాక్టర్ సూచన మేరకు తీసుకోవాల్సి ఉంటుంది.

### పొటాషియం ఉండే ఆహారాలు..

పొటాషియం మనకు అనేక ఆహారాల ద్వారా లభిస్తుంది. ఆలుగడ్డలు, చిలగడ దుంపలు, పాలకూర, బీట్ రూట్ ఆకులు, అరటి పండ్లు, అవకాడో, నారింజ, తర్బూజా, కివి, గ్రేప్ ఫ్రూట్, సోయా బీన్, బొబ్బర్లు, మినుములు, బ్లాక్ బీన్స్, రాజ్మా, పప్పు దినుసులు, యాప్రికాట్స్, కిస్మిస్‌లు, ఖర్జూరాలు, పెరుగు, టమాటా, చేపలు, గుమ్మడి విత్తనాలు, బాదంపప్పు, జీడిపప్పు, వాల్ నట్స్, పిస్తా పప్పు, పొద్దు తిరుగుడు విత్తనాలు, అవిసె గింజలు, చియా సీడ్స్ వంటి అనేక ఆహారాల్లో పొటాషియం మనకు లభిస్తుంది. అయితే ఇవన్నీ ఎందుకనుకుంటే సింపుల్‌గా రోజుకు ఒక అరటి పండు లేదా ఒక నారింజ పండును తినవచ్చు. వీటిల్లో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇలా ఆయా ఆహారాలను రోజూ తీసుకుంటే శరీరానికి పొటాషియం సమృద్ధిగా లభిస్తుంది. దీని వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\